l. III

ok No. 3

12th March, 1986

Wednesday

21 Phalgun, 1907 S.E.

# THE ANDHRA PRADESH

## Legislative Assembly Debates

### OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers To Questions | 301 & |
| Short Notice Questions and Answers | 334 |
| Matters Under Rule 304 | 342 |
| re : Arbitrary Conversion of Green Ration Cards into Yellow Cards | |
| re : Telugu Ganga Project | 348 |
| Calling Attention Matter | 391 |
| re : Misappropriation of Lakhs of Rupees by the Engineering wing of Sri Venkateswara University | |
| re : Illegal Fishing with Mechanised Boats along Coastal area in Srikakulam District | 398 |
| l. Papers Laid On the Table | 400 |
| 5. Paper Placed On the Table | 401 |
| 7. Annual Financial Statement (Budget) For 1986-87 Demands For Grants Community Development Housing Urban Development | 402 |

* * *

Printed by the Director of Printing, Government of A.P. at Jyothi Printers, Kandukur-523105.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri G. Narayana Rao |
| Deputy Speaker | : | Sri A.V. Suryanarayana Raju |
| Panel of Chairman | : | Sri H.B. Narse Gowd |
| | : | Sri C. Anand Rao |
| | : | Smt A. Bhanumati |
| | : | Sri K. Vivekananda |
| | : | Sri Shivrao Shetkar |
| | : | Sri CH. Vittal Reddy |
| Secretary | : | Sri E. Sadasiva Raddy |
| Deputy Secretaries | : | 1. Sri A.V.G. Krishna Murthy |
| | ; | 2. Sri C. Venkatesan |
| | : | 3. Sri N. Pattabhi Ramarao |
| Assistant Secretaries | : | 1, Sri P. Satyararayana Sastry |
| | : | 2, Sri P.V.K.L,N.V. Raghavasarma |
| | : | 3. Sri V.V. Subramanyam |
| | : | 4. Sri K.R. Gopal |
| | : | 5. Sri T. Muralidhara Rao |
| | : | 6. Sri V.V. Bhaskara Rao |
| | : | 7. Sri S. Suryanarayana Murthy |
| | : | 8. Sri B.K. Rama Rao |
| | : | 9. Smt G. Sumitra Bai |
| | : | 10. Sri A. Iswara Sastry |
| Chief Reporter | : | Smt M.V.S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Fourteenth Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednes Day The 12th March, 1986.

The House met at Half-past Eight of the clock

(Mr. SPEAKER IN THE CHAIR)

## ORAL ANSWERS TO QUESTIONS.

### ADVISORY BOARD FOR BEEDI LEAVES

141—

* 3845-M.- Sarvasri P. Ramaiah (Nidumolu) and J. Venkaiah, (Allur) :- Will the Minister for Forests be pleased to state:

(a) Whether the State Government have appointed an Advisory Board on "Beedi or Tuniki leaves for the period ending with 30-6-1986 under the Andhra Pradesh Minor Forest produce Act 1971 (Act No. 4 of 1971);

(b) whether any workers engaged in Tuniki leaves trade and members form Andhra Pradesh Agricultural Labour Societies are included in the Board ; and

(c) if not, the reasons therefor?

---

*An astarik before the name indicates conformation by the Member.

కార్మిక శాఖ మంత్రి (శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి)

ఎ. అవునండీ.

బి. 1986, బీడీ ఆకుల సేకరణ ప్రస్తుత మండలిలో, మునిసిపలు కౌన్సిలరు, నిజామాబాదు బీడి కార్మికుల యూనియను కార్యదర్శి అయిన శ్రీ. యు. కృష్ణను కార్మికుల ప్రతినిధిగా చేర్చుకోవడం జరిగింది.

సి. ఈ ప్రశ్న ఉదయించదు.

శ్రీ పి. రామయ్య :- ఏజన్సీ ఏరియాలలో లక్షలాది గిరిజన కార్మికులున్నారు. వారు బీడి ఆకుల కంట్రాక్టర్ల దోపిడికి గురిఅవుతున్నారు. ఈ బీడి ఆకుల వ్యాపారంలో పనిచేస్తున్న కార్మికులకు ఈ సలహా మండలిలో ప్రాతినిధ్యం లేకుండా కూలీ రేటు పెంచ కూడదు అనే కంట్రాక్టర్లకు ప్రాతినిధ్యం ఇస్తున్నారు. వాస్తవంగా అందులో పని చేసే కార్మికులకు ప్రాతినిధ్యం వుండాలి. వారికి ప్రాతినిధ్యం విషయం మంత్రిగారు ఆలోచిస్తారా?

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :- బీడి ఆకుల కలెక్షన్స్‌కు సంబంధించిన కార్మికులలో వివిధ యూనియన్స్‌కు చెందినవారు వున్నారు. కేవలం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నుండి ప్రతినిధిని తీసుకోవడం అనేది కాదు. అనేక కార్మిక సంఘాలు వున్న దృష్ట్యా, ప్రత్యేకించి బీడి ఆకుల కార్మికులకు సంబంధించి ప్రత్యేక సంఘం ఏమీ లేనందువల్ల కార్మిక నాయకులు కృష్ణగారిని తీసుకోవడం జరిగింది.

శ్రీ జె. వెంకయ్య :- బీడి ఆకులను ఏరే వారికి న్యాయమైన కూలీ గిట్టటంలేదు. ట్రైబల్ ఏరియాలో అనేక మంది కార్మికులు కంట్రాక్టర్ల దోపిడికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా వారికి సలహా మండలిలో ప్రాతినిధ్యం ఇవ్వటానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :- ఈ సీజన్‌లో అది సాధ్యం కాదు. ఒక నిర్ణయం తీసుకున్నాము. అదిస్టార్ట్ అవుతున్నది. వచ్చే సీజన్‌కు సభ్యుల సూచనను పరిశీలిస్తాము ఈ ప్రభుత్వం ఈ సీజన్‌లో గత సంవత్సరం వున్న రేటు మీద 40 రూపాయలు ఎక్కువ చేసిందని మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు 130 రూపాయలు వున్న దానిని ఈ సంవత్సరం 170 రూపాయలు సేకరణ రేటు చేశామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :- ఆకులు ఏరి అమ్ముకునే వారికి తక్కువ రేటు రాకుండా చూడటానికే ఈ సలహా మండలి ఏర్పాటు చేయబడింది. ఇదివరకే 250 రూపాయలు ఇస్తున్నారు. మంత్రిగారు 170 రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. అది

తక్కువ అని ప్రభుత్వం గుర్తిస్తుందా? ఆకులు ఏరి అమ్ముకునే వారిని ఈ మండలిలో సభ్యులుగా వేయటానికి పరిశీలిస్తారా?

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :- గౌరవసభ్యుల సూచన పరిశీలిస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- ఈ సలహా మండలుల ఉద్దేశ్యాలలో నిర్దేశించిన సూత్రాలు ఏమిటి? వాటిని మార్పు చేయవలసిన అవసరం వుంటే ఏవిధంగా సవరిస్తారా?

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి :- బీడి ఆకుల సీజన్‌లో సేకరణ రేటు నిర్ణయించటానికి ఈ సంఘం నియమించడం జరిగింది. 1971 లో ఏర్పడిన ఫారెస్ట్ ప్రొడక్ట్స్ ఉత్పత్తి చట్టం ప్రకారం దానిలో వున్న సూత్రాల మేరకు ఈ సలహా మండలి ఏర్పాటు చేయడం జరిగింది. ట్రైబల్ ఏరియాల నుండి బీడి ఆకులు ఏరే వారి నుండి సభ్యులను తీసు కోటానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :- 79 లో, 80 లో అప్పుడున్న ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించిన విషయం ప్రభుత్వానికి గుర్తు వున్నదా? తునికాకు బిజినెస్ నేషనలైజ్ కాలేదు. కంట్రాక్టర్ల చేతుల్లోనే 90 పర్సెంటు వుంది. కంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే దీనిని స్వాధీనం చేసుకుని కంట్రాక్టర్లు కేవలం కమీషన్ ఏజెంట్లుగా పని చేసేట్లుగా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :- గౌరవ సభ్యులు చెప్పింది సమగ్రంగా నేను విన్నాను మధ్య దళారీలను తీసివేయడం, బీడి ఆకులను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాకపోతే ఈ సంవత్సరం ఇదివరకే కొంతమందికి కంట్రాక్ట్ ఇవ్వడం వల్ల వారితో సరిపెట్టుకొని వచ్చే సంవత్సరం నుండి బీడి ఆకును ప్రభుత్వ పరంగా సేకరించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇక కమిటీ విషయానికి వస్తే ఎవరు బీడి ఆకు ఏరి తమకు ఇంత కూలి కావాలని అడుగుతారో వారి సూచనలు తీసుకోవడం అవసరం కాబట్టి కమిటీలో వారిని కూడా తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## A. P. GUEST HOUSE DUES.

142-

***3612-Q-Sarvasri M. Pedda Rattayya, (Prathipadu) N. Indrasena Reddy, (Malakpet) P. V. Krishna Rao, (Kovvur) Will the Chief Minister be pleased to state:**

[a] Whether it is a fact that a number of VIP's have stayed in A. P. Guest House from time to time with-out paying the bills;

[b] if so, the amount out standing against the VIP's (Ex-Ministers, MLA's and M. P.s etc.,) till now; and

[c] the action taken by the Government to recover the arrears?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు)

ఎ) అవునండి.

బి) 1 లక్ష 84 వేల ఏడు వందల తొమ్మిది రూపాయల 28 పైసలు. (అట్టి ప్రముఖుల పేర్లు, వారు బాకీపడి వున్న మొత్తం వివరాలు తెలిపే జాబితా సభా సమక్షంలో వుంచడమయింది.)

సి) బకాయిలు పూర్తిగా చెల్లించవలసిందిగా కోరుతూ కొత్త ఢిల్లీలోని ప్రత్యేక కమీషనరు ఆయా ప్రముఖులకు లేఖలు వ్రాశారు. అంతేకాకుండా, ఈ విషయంలో ఎప్పటికప్పుడు రిమైండర్లు కూడా పంపుతూ ఆ మొత్తాలు రాబట్టడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నారు. వారిలో కొంత మంది తమ బకాయీ మొత్తాలను చెల్లించారు.

## LIST OF DUES

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| | SARVASRI | | |
| 1. | Appa Rao, M.R. | Ex. Excise Minister | 961-87 |
| 2. | Akbar Ali Khan | Ex. Governor | 82-25 |
| 3. | Abu Yusuf | Ex-M.L.C | 292-72 |
| 4. | Smt. Ananda Bai | Ex-M.L.A | 325-42 |
| 5. | Arif Basha | Ex-Minister | 229-57 |
| 6. | Ayyappa. D. | Ex-M.L.A. | 466-95 |
| 7. | Amarnath Reddy | (Ex-Minister) M.L.A. | 1, 458-60 |
| 8. | Ayyapu Reddy | Ex-Minister | 82-00 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 9. | T. Amrutha Rao | Ex-M.L.A. | 1, 309-50 |
| 10. | Ananta Reddy, K. | Ex-M.L.A. | 203-90 |
| 11. | J. Alwar Das | Ex-Minister | 825-60 |
| 12. | G.V. Anjeneya Sharma, | Ex-Minister | 500-00 |
| 13. | Adayya. M. | Ex-ML. A | 553-00 |
| 14. | K. Butchi Reddy | Ex-M.L,A. | 19-00 |
| 15. | K. Brahmanda Reddy | Ex-Chief Minister | 242-28 |
| 16. | Basi Reddy, P. | Ex-Minister | 255-72 |
| 17. | K. Bhaskar Reddy | Ex-Minister | 59-95 |
| 18. | Bh-akta, R. D. | Ex-Governor | 21-00 |
| 19. | Balaramakrishnamurthy,K. | M.L.A. | 20-00 |
| 20. | Bala Goud | (Ex.Minister) M.P. | 505-20 |
| 21. | Ghenna Raddy, M. | Ex.Chief Minister | 571-3 |
| 22. | Chokha Rao, J. | M.P. | 1, 848-41 |
| 23. | Chennayya, Y. | Ex-M.L.A. | 58-10 |
| 24. | Chowdary, V.V.S.S. | Ex-M.L.A | 41-70 |
| 25. | Chakrapani, A. | Ex-M.L.C | 1, 168-95 |
| 26. | Chowdary, B.T.L.N. | Ex-Chief Whip | 152-60 |
| 27. | Chinna Potina | Ex-M.L.A | 20- 00 |
| 28. | Chandrasekhar | M.L.A | 30-00 |
| 29. | Devananda Rao | Ex-Minister | 185-00 |
| 30. | Das, C. | Ex-Minister | 8, 774-57 |
| 31. | Dharma Reddy | Ex-M.L.C | 130-72 |
| 32. | Smt. Eswari Bhai. J. | Ex-M.L.A. | 31-30 |
| 33. | Eswar Rao, | Ex-Chief Whip | 351-50 |
| 34. | Easwar Rao, L. | Ex-Chief Whip | 151-90 |
| 35. | Gopalakrishna | Ex-M.L.C | 34-51 |
| 36. | Gopalaiah, E. | Ex-M.L.A | 73-80 |
| 37. | Govardhanareddy, P. | Ex-M.L.A | 1, 441-20 |
| 38. | Ganga Reddy, P. | Ex-M.L.A | 120-50 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 39. | Ganpath Rao, B. | Ex-M.L.A | 103-50 |
| 40. | Haiyappadu, B. | Ex-M.L.A | 23-62 |
| 41. | Hashimi, M.M. | Ex-Minister | 1,766-29 |
| 42. | Hamimaiah, Ch. | Ex-Minister | 5-00 |
| 43. | Indrasena Reddy, P. | M.L.A | 6-00 |
| 44. | Jaggannadham, N.V. | Ex-M.L.A | 734-96 |
| 45. | Jiyyar Das, T. | Ex-M.L.C | 71-35 |
| 46. | Jupudi Yagnarayana | Ex-M.L.C | 46-00 |
| 47. | Jagapathi Rao, V. | Ex-M.L.C | 599-70 |
| 48. | Janardhana Reddy, P | (Ex-Minister) MLA | 249-90 |
| 49. | Jagannadha Rao, C | Ex-DyChief Minister | 314-50 |
| 50. | Jayaramulu | Ex-MLA | 21-90 |
| 51. | Kesavulu, K. V | Ex-Minister | 2, 454-01 |
| 52. | Krishnamurthy Naidu, V | Ex-Minister | 6-00 |
| 53. | Kondaiah Chowdary, D | Ex-Minister | 141-55 |
| 54. | Kesava Rao, K. | Ex-Dy. Chairman | 3, 290-59 |
| 55. | Krishna Rao, M.C. | Ex-M.L.A | 158-60 |
| 56. | Krishna Reddy, K. | Ex-M.L.A | 537-00 |
| 57. | Lakshminarasayya, MN | Ex-Minister | 40-00 |
| 58. | Lingaiaa, J | Ex-M.L.C | 19-27 |
| 59. | Lakshmu Naidu, T | Ex-M.L.A | 601-22 |
| 60. | Lakshman Rao,P. | Ex-M.L.A | 218-00 |
| 61. | Lakshmana Bapuji, K. | Ex-M.L.A | 125-95 |
| 62. | Latchanna, G. | Ex-M.L.A | 386-90 |
| 63. | Lakshmi Devi | Ex-Minister | 442-50 |
| 64. | Laxmaiah, Ch. | - | 334-30 |
| 65. | Latchanna, G. | Ex-M.L.A. | 4-00 |
| 66. | Madhava Rao,M. | Ex. M.L.C | 230-00 |
| 67. | Madanmohan | Ex-Minister | 459-64 |
| 68. | Manohar R.M. | Ex. M.L.A | 10, 338-05 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 69. | Mohan Rao K.V.Ch. | Ex-MLA | 320-00 |
| 70 | Murty Raju, Ch.V P | Ex-MLA | 2, 068-75 |
| 71. | Mutyal Rao, J. | Ex-M.L.C. | 32-00 |
| 72. | Narsappah, I. | Ex-M.L.A | 2-80 |
| 73. | Narasimha Rao, P. V. | M.P. (present Central Minister) | 9, 361-50 |
| 74. | Narayana Reddy, K.V. | Ex-M.L.A | 166-75 |
| 75. | Narasimhachari, V.V. | Ex. M.L.C | 641-81 |
| 76. | Nandas, M. | Ex-M.L.A | 366-26 |
| 77. | Nasar Baig, M. | Ex-M.L.A | 120-14 |
| 78. | Narasayya, K. | Ex-MLA | 74-15 |
| 79. | Nagi Reddy, M. | M.L.A | 11-35 |
| 80. | Narsappa, K.B. | Ex-Minister | 1, 483-79 |
| 81. | Nagi Reddy, J. | Ex-M.D.A | 4-50 |
| 82. | Nizam Vali | Ex-Minister | 1, 238-05 |
| 83. | Narapa Reddy, R. | Ex-Minister | 26-93 |
| 84. | Nagabhushanaam, R, | Ex-M.L.A | 33-30 |
| 85. | Narayana, C. | Ex-M.L.A. | 5, 085-10 |
| 86. | Narasayya, K. | Ex-M L.A | 313-20 |
| 87. | Narasappa, N. | Ex. M.L.A | 152-00 |
| 88. | Nageswara Rao, G. | Ex-Minister | 57-00 |
| 89. | Neelam Charles | Ex-M.L.A. | 458-80 |
| 90. | Panchajayanam, T. | Ex-M.L.C | 1, 589-33 |
| 91. | Purushotham Reddy, V. | Ex-M.L.C | 32-50 |
| 92. | Purushotham Rao, T | Ex-M.L.A. | 15-00 |
| 93. | Puna Reddy, A. | Ex-M.L.A | 20-00 |
| 94. | Pratap Reddy, G. | M.L.A | 142-20 |
| 95. | Pachayya | Ex-M.L.A | 54-00 |
| 96. | Papayya | Ex-M.L.A | 1, 157-30 |
| 97. | Parasuram Naidu | Ex-M.L.A | 24-60 |
| 98. | Prakasam, B.G. | Ex-M.L.A. | 1, 098-50 |
| 99. | Prasada Rao, B. | Ex-M.L.A | 493-20 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 100. | Padmanabham, P. | Ex-ML. A | 78-00 |
| 101. | Purushotham Reddy, V, | Ex-M L.C | 201-00 |
| 102. | Pochayya | Ex-M.L,A. | 16-00 |
| 103. | Pratap Lingaiah | Ex-M.L.A. | 8-00 |
| 104. | Rami Rəddy | Ex-Minister | 13-51 |
| 105. | Ramaswamy, T. | | 18-50 |
| 106. | Rajamallu. K. | Ex-Minister | 4, 493-31 |
| 107. | Ramamurthy | Ex-M.L.A | 20-00 |
| 108. | Rajanarasimha | Ex-M.L.A | 463-85 |
| 109. | Ram Reddy, K. | Ex-M.L.A | 24-80 |
| 110. | Ramalinga Raju | Ex-Minister | 283-95 |
| 111. | Raju, L.S. | Ex-M.L.C | 45-05 |
| 112. | Rattaiah, G.V. | Ex-M.L.A | 71-45 |
| 113. | Rammohan Rao, P. | Ex-M.L.C | 83-30 |
| 114. | Smt. Rajamani Devi | Ex-M.L.C | 4, 835-75 |
| 115. | Ramulu, N. | Ex-M.L.A | 595-70 |
| 116. | Rajaram G. | Ex-Minister (late) | 487-06 |
| 117. | Rukmini Devi, B. | Ex-M.L.A | 18-70 |
| 118. | Ravindaranaik, D. | Ex-Minister | 6, 484-31 |
| 119. | Sreeramamurthy, B. | M.P. | 416-13 |
| 120. | Satyanarayana, T. | Ex-M.L.A | 30-40 |
| 121. | Salauddin Ouisi | M.P. | 38-34 |
| 122. | ShafairR ahman | Ex-M.L.A | 829-45 |
| 123. | Savitri Devi, Y. | Ex-M.L.A | 30-75 |
| 124. | Seshavatharam, P. | Ex-Ex-Minister (late) | 213-30 |
| 125. | Satyanarayana, K. | Ex-M.L.A | 73-75 |
| 126. | Srinivasa Rao, Ch. | Ex-M.L.A | 384-59 |
| 127. | Subba Raj, M.V.S. | Ex-M.L.C | 7-12 |
| 128. | Sharma, B.R. | Ex-M.L.A | 40-00 |
| 129. | Siddaiah, B. | Ex-M.L.C | 58-80 |
| 130. | Sitaramaiah, B. | Ex-M.L.A | 37-00 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 131. | Suryanarayana, N. | Ex-ML. A | 115-00 |
| 132. | Subbaiah, P. | M.L.A | 14-20 |
| 133. | Subhakar, G. V. | Ex-M.L.A. | 406-40 |
| 134. | Sugunadevi | | 64-05 |
| 135. | Sarojini Devi | Ex-M.L,A. | 265-00 |
| 136. | Satyanarayana Raju, | Ex-M.L.A | 61-50 |
| 137. | Siddiah, G. | Ex-M.L.A | 40-00 |
| 138. | Somasundaram, Y. B. | Ex-M.L.A | 100-00 |
| 139. | Smt. Sadalakshmi. T. N. | Ex-M L.C | 93-80 |
| 140. | Sobhanadreeswara Rao, V. | Ex-M.L.A | 62-80 |
| 141 | Sreeramulu, A. | Ex-M.L.A | 84-00 |
| 142. | Shyamala Rao, Ch. | Ex-M.L.A | 30-25 |
| 143. | Samaiah | Ex-M.L.A | 111-80 |
| 144. | Tirumalliah | Ex-M.L.A | 19-30 |
| 145. | Timma Reddy | Ex-Minister | 103-00 |
| 146. | Venkataswamy, G. | Ex-M.L.A | 4,593-27 |
| 147. | Vasudeva Rao | Ex-Minister | 524-27 |
| 148. | VenkataramReddy, S. | Ex-Minister | 827-79 |
| 149. | Vithal Reddy, S. | Ex-M.L.A | 444-95 |
| 150. | Vedantha Rao | Ex-Chairman (Coastal A. P.) | 880-55 |
| 151. | Venkataramaiah, K. | Ex-M.L.A | 1,077-35 |
| 152. | Veerappa, A | Ex-Minister | 956-01 |
| 153. | Venkateswara Rao | M.L.A | 101-00 |
| 154. | Venkata Rao, Y. | M.L.A | 42-60 |
| 155. | Venkata Reddy, B. | M.L.A | 23-60 |
| 156. | Venkateswara Rao, M. | M.L.A | 533-80 |

| Sl.No. | Name | Designation | Amount |
|---|---|---|---|
| 157. | Yadagiri, S. | Ex-MLA | 242-82 |
| 158. | Abdul Latif | Ex-M.P. | 124-75 |
| 159. | Ammanna Raju | Ex-M.P. | 23-63 |
| 160. | Anantaramulu, M. | Ex-M.P. | 3,805-91 |
| 161. | A. S. Bola | Ex-M.P. | 418-44 |
| 162. | Boss, A. S. | Ex-M.P. | 397-50 |
| 163. | Boss, A. S. | Ex-M.P. | 454-70 |
| 164. | Damodar Reddy, T. | Ex-M.P. | 796-70 |
| 165. | Kamaluddin | Ex-M.P. | 5'057-08 |
| 166. | Kondal Rao, J. | Ex-M.P. | 394-65 |
| 167. | Krishnamurthy, K. | Ex-M.P. | 316-00 |
| 168. | Murthy, B. S. | Ex-M.P. | 80-00 |
| 169. | Mallikarjun | Ex-M.P. | 41-14 |
| 170. | Mallikarjun | Ex-M.P. | 10-50 |
| 171. | Narasimha Reddy, R. | Ex-M.P. | 321-25 |
| 172. | Narasimha Reddy, G. | Ex-M.P. | 179-15 |
| 173. | Pullaiah, D. | Ex-M.P. | 324-70 |
| 174. | Penchalaiah, P. | M.P. | 356-00 |
| 175. | Ranga N. G. (Professor) | M.P. | 25-63 |
| 176. | Reddy, G. M. | Ex. M.P. | 108-36 |
| 177. | Reddy, G. S. | Ex-M.P. | 377-50 |
| 178. | Rahmatulla | Ex-M.P. | 123-55 |
| 179. | Smt. Roda Misry | M. P. | 7,883-93 |
| 180. | Ramgopal Reddy | Ex-M.P. | 1,780-67 |
| 181. | Ramesh Babu, S. B. | M. P. | 2,628-74 |
| 182. | Samuel | Ex-M.P. | 7-12 |
| 183. | Sanjeeva Rao, M. S. | Ex-M.P. | 33-50 |
| 184. | Shiv Shankar, P. | M.P. | 220-22 |
| 185. | Venkata Rao, Ch. | Ex-M.P. | 2,151-19 |

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— 10, 15 వేల రూపాయల బాకీ వున్నవారు వున్నారు. వారికి ఎప్పుడు నోటీసు సర్వ్ చేశారు? ఎప్పటి నుండి ఈ బిల్స్ పెండింగ్‌లో వున్నాయి? అందరకూ నోటీస్ సర్వ్ చేసినట్లు మీ దృష్టికి వచ్చిందా? ఆ బకాయిలను ఎప్పుడు వసూలు చేస్తారు? వాడు పే చేయకపోతే వారి ప్రాపర్టీని సీజ్ చేసారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— వారు గౌరవ సభ్యులు, ప్రభుత్వ పరమైన హోదాలో వున్నవారు తప్ప బయటవారు ఎవరూలేరు. ఎప్పటికప్పుడు దీనీ విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నాము. షుమారు 4 లక్షల పై చిలుకు బకాయి వుంటే ఇప్పుడు లక్ష వరకూ తగ్గిపోయింది. దీని విషయంలో వెంటనే చర్య తేసుకోవడం జరుగుతుంది. కొంత మంది వేయి రూపాయలు బకాయి వున్నవారు. కొంత మంది పది వేలు, కొంత మంది 9 వేలు బకాయి వున్నవారు కూడా వున్నారు. జప్తు చేయాలంటే వారి గౌరవం విషయం కూడా ఆలోచించవలసి వుంటుంది. ఓపికతో రిమైండర్స్ ఇస్తూ అయ్యా, అమ్మా తొందరగా కట్టండి అని చెప్పడం జరుగుతుంది. అలవి కానప్పుడు, ఛేయిదాటి నప్పుడు, తప్పనిసరి అయినప్పుడు, ధనం ఈ విధంగా పోకుండా చూడటానికి ఆ విధమైన చర్య తీసుకోవడం జరుగుతుంది,

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— అదే సామాన్యుడు బకాయి వుంటే ముక్కు పిండి వసూలు చేస్తారు...

శ్రీ ఎన్, ఇంద్రసేనారెడ్డి :— అదే వేరే గవర్నమెంటు ఉద్యోగులు కాని ఇతరులు కాని బకాయి వుంటే జప్తులు చెస్తారు. పెద్ద మనుషులుగా బురఖాలు వేసుకున్న వారిని వదిలి వేయడం న్యాయ సమ్మతం కాదు. ప్రజలలో పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ పట్ల విలువ పెరగాలంటే అటువంటి చర్యలు వెంటనే తీసుకోవాలి. కనుక ఆ విధమైన చర్యలు కూడా తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవనీయులైన పి. వి. నరశింహారావు గారి బాకీయే 9861 రూపాయల ఏభయిపైసలు వుంది. మనోహర్ ఎక్స్ ఎమ్.ఎల్.ఎ., గారి బకాయి పదివేల పై చిల్లర వుంది. సి. నారాయణ ఎక్స్ ఎమ్.ఎల్.ఎ., గారి బకాయి అయిదువేల చిల్లర వుంది. కొంచెం ఓపికపడదాం, వారు ఇవ్వకపోతే ఏ విధంగా వసూలు చేయాలో, ఏ చర్యలు తీసుకోవాలో తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. హెచ్, రాజేశ్వరరావు :— చాలా గౌరవ సభ్యులని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఎంత గౌరవ సభ్యులైతే అంత నైతిక బాధ్యత వుంటుంది కదా. అది

దృష్టిలో పెట్టుకొని ప్రజల పట్ల గల సత్ప్రవర్తను వారు ఋజువు చేసుకోటానికి, అనతి కాలంలో వారు డబ్బు చెల్లించాలని ముఖ్యమంత్రి గారు వారికి తిరిగి ఉత్తరాలు వ్రాస్తారా?

శ్రీ ఎన్. టి. రామారావు :- తప్పకుండా వ్రాస్తాము. ఈ మొత్తాలు తొందరగా పంపిస్తే బాగుంటుందని వ్రాయడం జరుగుతుంది.

MURLIDHARA RAO COMMISSION REPORT

143-

* 2225-Q- Sarvasri Ch. Rajeswara Rao, Md. Rajab Ali' (Shujathanagar) G. Maliesh, (Asifabad) M. B. Chowhan, (Devarakonda) and C. Vittal Reddy (Narasapur) :- Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that Murlidhara Rao Commission has been appointed for the welfare of the Backward Classes;

(b) Whether the report has been received by the Government; and

(c) if so, the action taken thereon?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి)

ఎ. బి అవునండీ.

సి. ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ఇది వచ్చి చాలా సంవత్సరాలు అయింది. ఈ సమావేశాలు ముగిసేలోపు అయినా టేబుల్ మీద పెడతారా? ఇంకా పరిశీలనలోనే వుందంటే కనీసం ముఖ్యాంశాలు అయినా టేబుల్ మీద పెడతారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- రికమెండేషన్స్ ఎక్కువగా వుండటంవల్ల ఇంకా పరిశీలనలో వుంది. సాధ్యమయినంత త్వరలో పెడతాము:

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- కనీసం సంక్షిప్తంగా అయినా టేబుల్ మీద పెడతారా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- ఖచ్చితంగా చెప్పలేను. పరిశీలిస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఎందుకు చెప్పలేరు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— రికమెండేషన్స్ అధికంగా వున్నాయి. సంపూర్ణంగా పరిశీలించవలసివుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— సభ ముందు పెట్టటానికి పరిశీలించవలసిన అవసరం ఏమి వుంది? ఇంతవరకూ రికమెండేషన్స్‌లో అంగీకరించినవి ఏవైనా వున్నాయా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఇంకా పరిశీలనలో వున్నాయి.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :— గత సమావేశంలో కూడా ఇదే సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రతి సమావేశంలో ఇదే సమాధానం ఇస్తే ఎట్లా అధ్యక్షా, కనీసం కంటెంట్స్ అయినా తెలియచేస్తే చర్చకు అవకాశం వుంటుంది కదా. ఈ సమావేశం ముగిసేలోపు అయినా టేబుల్ మీద పెట్టవలసిందని తాము ఆజ్ఞాపిస్తే బాగుంటుంది అధ్యక్షా.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— రికమెండేషన్స్ అధికంగా వుండటంవల్ల ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— రికమెండేషన్స్ శాసన సభ్యులకు కూడా తెలియడం మంచిది కనుక కనీసం ఈ సమావేశాలు ముగిసేలోపు టేబుల్ మీద పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నేను మనవిచేశాను. రికమెండేషన్సు అధికంగా వున్నాయి కనుక క్షుణ్ణంగా పరిశీలించవలసివుంది. సాధ్యమయినంత త్వరలో టేబుల్ మీద పెట్టటం జరుగుతుందని మనవిచేస్తున్నాను,

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి :— ఎన్ని రికమెండేషన్స్ వున్నాయో చెప్పగలరా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— టేబుల్ మీద పెట్టే ముందు రికమెండేషన్స్ ఎన్ని అనేది చెప్పకూడదు.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ : రికమెండేషన్స్ ఎక్కువగా వున్నాయి కనుకటైమ్ తీసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు. 1990 నాటికి ఎస్.సి., బి.సి. లకు రిజర్వేషన్స్ పోతాయి., అప్పటివరకూ ఆలోచిస్తూ వుంటే, అప్పటి వరకూ పరిశీలిస్తూవుంటే రికమెండేషన్స్ బుట్టదాఖలు చేయటానికి పనికి వస్తాయి....

శ్రీమతి కె ప్రతిభా భారతి :- బుట్టదాఖలు చేసే పరిస్థితి లేదండి. రికమెండేషన్స్ అధికంగా వున్నాయి, క్షుణ్ణంగా పరిశీలించాల్సివుంది. త్వరలోనే టేబుల్ మీద పెడతాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- ప్రభుత్వం ఆలస్యం చేసినకొద్దీ ప్రభుత్వానికి ఇష్టంలేదని ప్రజలు అనుకోటానికి ఆస్కారం కల్పించినట్లు అవుతుంది. కనుక సంక్షిప్తంగా నైనా ఈ సమావేశం ముగిసేలోపు టేబుల్ పై పెడతారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి : అధ్యక్షా, ఆ ఉద్దేశము లేదు గౌరవ సభ్యులు ఆ విధంగా ప్రభుత్వంపైన అభాండం వేయవద్దు, అపార్థం చేసుకోవద్దు. రికమండేషన్స్ అధికంగా వుండడముచేత ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఈ సెషనులో జరుగుతుందా అటువంటిది ?

శ్రీమతి కె ప్రతిభా భారతి : ఇంతకుముందే గౌరవ సభ్యులకు తెలియజేశాను.

## Super Thermal Station At Manuguru

144—

*3024—Q.—Sri K. Nageswara Rao, (Kothagudem) : Will the Minister for Finance and power be pleased to state :

(a) Whether there is any proposal to set up a super Thermal Station at Manuguru, Khammam District ;

(b) Whether the Central Government have cleared the Project ; anb

(c) If so, the details thereof ?

ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి : (శ్రీ పి. మహేంద్రనాధ్)

ఎ. అవునండీ.

బి. లేదండీ.

సి. ఏడవ ప్రణాళికలో చేర్చడం జరుగుతుందని తెలియపర్చడం అయింది.

శ్రీ కె నాగేశ్వరరావు : ఎ, కు సమాధానం అవును అని చెబుతూ: సి, కి సమాధానం ఏడవ ప్రణాళికలో అన్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ : సి.కి సమాధానం ఎనిమిదవ ప్రణాళిక అని చెబుతున్నాను.

శ్రీ కె నాగేశ్వరరావు : ఇందాక ఏడవ ప్రణాళిక అన్నారు. ఇప్పుడు ఎనిమిదవ ప్రణాళిక అని చెబుతున్నారు. కరక్టు సమాధానం చెప్పాలి. అయిదు సంవత్సరాల క్రితం యీ ప్రాజక్టు మణుగూరులో వస్తుందని చెప్పారు. ఆరవ ప్రణాళికలో అని చెప్పారు, ఇందాక ఏడవ ప్రణాళిక అన్నారు, యిప్పుడు ఎనిమిద ప్రణాళిక అంటున్నారు. ఏ ప్రణాళికలో వస్తుందో నిర్దుష్టంగా చెప్పాలి. లేకపోతే ఖాజీపేటలోని కోచ్ ఫ్యాక్టరీ, నాగార్జున సాగర్‌లోని అణువిద్యుత్ కేంద్రములాగా కేంద్ర ప్రభుత్వం ఎగ్గొడుతుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1983 నుండి 85 వరకు పలుసార్లు ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారికి మరియు దానికి సంబంధించిన యిరిగేషను అండ్ పవరు మంత్రిగారిని కలుసుకొని ఏడవ ప్రణాళికలో చేర్చుమని కోరడం జరిగింది. వారు అనేక కారణాలవల్ల ఏడవ ప్రణాళికలో చేర్చడం సాధ్యం కాదని ఎనిమిదవ ప్రణాళికలో చేర్చడానికి కృషి చేయడం జరుగుతుందని వారు చెప్పారు. వారు యింకొక అడుగు ముందుకు వేసి చెప్పిందేమంటే, యీ విషయములో ఎన్ టి సి. వారిని ఫీజిబిలిటీ పరిశీలించుమని అడిగామని. వారి పరిశీలన పూర్తి అయి రావలసి వుంది. అవి అన్ని వచ్చిన తరువాత ఎనిమిదవ ప్రణాళికలో చేర్చడానికి వీలు వుందని చెప్పారు.

శ్రీ కె నాగేశ్వరరావు : ఇదివరకటి ప్లేస్ గాకుండా వేరే ప్లేస్‌కు మారుస్తున్నామని చెప్పినట్లు తెలుస్తున్నది. అది ఎంతవరకు వాస్తవం ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ప్రాజక్టురు యీ సైట్ చాలా సముచితంగా వుందని దానిని సెలక్ట్ చేయాలని నిర్ణయము తీసుకున్నారు.

శ్రీ యం. ఓంకార్ : ఏడవ ప్రణాళికా కాలములో మన రాష్ట్రములో థర్మల్ కేంద్రాలు పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం మాట యిచ్చిన విషయం వాస్తవమా, ఎన్ని పెడుతామన్నారు ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : ఇదే పెడుతామన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) : సూపర్ థర్మల్‌స్టేషను విషయమై అక్కడ స్థల సేకరణ ప్రభుత్వం జరిపిందా ? స్థల సేకరణ జరపి చాలాకాలం అయిందని తెలుస్తున్నది. ఆలస్యం అయితే ప్రతి ప్రాజక్టు ఖర్చులు పెరిగిపోయే పరిస్థితి వుంది. అందుకని కేంద్రప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తెచ్చి ఆ ప్రాజక్టు నిర్మాణం త్వరగా అయ్యేట్లు చూస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : కేంద్రప్రభుత్వమువారు దానిని ఎస్ టి సి, కి అప్పగించాలని చెప్పారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఆ తరువాత సింగరేణి కాలరీస్‌వారి కోల్ లింకేజ్ యివ్వడానికి సమ్మతి తెలుపుమంటే తెలపడం జరిగింది. ఆ స్థాయిలో వుంది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు : స్థల సేకరణ యింతవరకు జరిగిందా లేదా ?

శ్రీ పి. మహేంద్రనాథ్ : జాతీయ థర్మల్ పవరు కార్పొరేషనుకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దానికి మన సమ్మతిని తెలియజేసాము.

డాక్టరు ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) : ఈ థర్మల్ ప్రాజక్టు ఎనిమిదవ ప్రణాళికలో వుంటుందని అంటున్నారు. ఎనిమిదవ ప్రణాళిక వరకు మంత్రిగారు వుంటారా, యీ ప్రభుత్వం వుంటుందా ?

మిస్టరు స్పీకరు : ప్రభుత్వాలు వున్నా లేకపోయినా పనులు మాత్రము అగుతాయా ప్రాజక్టులు మాత్రము ఆగుతాయా ?

## Flouride Contents in Drinking Water

145—

*2688-Q.- Sarvasri B. V. Mohan Reddy (Yemmiganur) and V. Rambhupal Chowdary (Kurnool) :- Will the minister for panchayat Raj be pleased to state :

(a) the names of places where there is flouride content in water in the state ;

(b) whether the Netherlands Government rendered financial assistance to places where flouride content in water is existing ; and

(c) if so, the amount spent together with the pleasc wheer it was spent ?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు)

(ఎ) ఇది ప్రివెంటివ్ మెడిసిన్ సంస్థకు సంబంధించిన విషయం. ఏవైనా ఫిర్యాదులు అందినప్పుడు, ఆ సంస్థ డైరెక్టరు నియంత్రణ క్రింద ఉన్న వాటరు ఎనలిస్టుల చేత అన్ టెస్టు పరీక్ష చేయించడం జరుగుతున్నది.

(బి) అవునండి. ప్రకాశం, గుంటూరు, కృష్ణా, నల్గొండ, కరీంనగరు, కర్నూలు జిల్లాలలో. నీటిలో ఫ్లోరైడ్ వున్న 171 గ్రామాలకు మాత్రం నెదర్లాండ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం సమకూర్చింది.

(సి) ఆయా ప్రదేశాలు, ఖర్చుపెట్టిన మొత్తాలు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :-

| జిల్లా పేరు | 31-12-1985 వరకు ఖర్చుపెట్టిన మొత్తం |
|---|---|
| 1. (I) ప్రకాశం జిల్లా :<br>ఎ) దర్శివద్ద 81 గ్రామాలకు సమగ్ర రక్షిత నీటిసరఫరా పథకాలు<br>(బి) చౌడవరం వద్ద 26 గ్రామాలకు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు<br>సి) కురిచేడు వద్ద 6 గ్రామాలకు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు<br>డి) 12 విడి పథకాలు<br>2. (II) గుంటూరు జిల్లా :-<br>21 విడి పథకాలు | (సిబ్బంది చార్జీలు కలుపుకొని)<br>12 కోట్ల 33 లక్షల 5 వేల 8 వందల 73 రూపాయలు. |
| 3. కృష్ణా జిల్లా :-<br>ఆడవిరావులపాడువద్ద 6 గ్రామాలకు సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకం | 40 లక్షల 25 వేల 8 వందల 84 రూపాయలు |
| 4. నల్లగొండ జిల్లా :-<br>11 విడి పథకాలు .... | 46 లక్షల 7 వేల 8 వందల 86 రూపాయలు |

3 విడి పథకాలు ... 7 లక్షల 20 వేల 6 వందల 49 రూపాయలు

5. కరీంనగరు జిల్లా :-

3 విడి పథకాలు ... 20 లక్షల 11 వేల 6 వందల 27 రూపాయలు

6. కర్నూలు జిల్లా :-

2 విడిపథకాలు ... 6 లక్షల 31 వేల 9 వందల 23 రూపాయలు

మొత్తం : 13 కోట్ల 53 లక్షల 8 వేల 7 వందల 92 రూపాయలు

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి : దానికి ప్రత్యేకమైనటువంటి ఆఫీసులాంటిది ఏర్పాటు చేస్తే త్వరగా అవుతుంది. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. గత మూడు సంవత్సరాలుగా ఆలస్యం అయింది. మా జిల్లాలో ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గాలలో ఫ్లోరైడ్ కంటెంట్ వున్నందున ప్రజలు యిబ్బంది పడుతున్నారు. అందుకని త్వరగా పరిష్కారమార్గం చూస్తారా ?

శ్రీ కరణం రామచంద్రరావు : ఇప్పుడు చదివిన పథకాలే గాకుండా ఇంకా రాష్ట్ర వ్యాపితంగా నాలుగు పథకాలు - ఒకటి కర్నూలు జిల్లాలో, ఒకటి ప్రకాశం జిల్లాలో ఒకటి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒకటి మెదక్‌జిల్లాలో-24.18 కోట్లతో, ఎక్కడైతే ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువ వుందో, యిబ్బందికరంగా వుందో, వాటిని గుర్తించి ఎస్టిమేట్ చేసి పంపించడం జరిగింది. నెదరులాండ్స్‌టీం వచ్చిచూచిపోయింది. ప్రకాశంజిల్లాకు సంబంధించి నంతవరకు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్సు యివ్వడం జరిగింది. మిగతా మూడు స్కీములకు క్లియరెన్సు యివ్వడం కొరకు అధికారులను ఢిల్లీకి పంపించడం జరిగింది. చర్చలు జరుగుతున్నాయి, త్వరలో అవుతాయనే ఆశాభావం ప్రభుత్వానికి వుంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువ వున్న ప్రాంతాలలో ఎక్కడెక్కడ ఎంత పర్సెంటేజ్ వుందనేది మంత్రిగారు చెప్పలేదు. కృష్ణా జిల్లాలోని నందిగామ తాలూకాలో హయ్యేస్టు పర్సెంటేజ్ వున్నట్లు తెలుస్తున్నది. తరువాత నల్లగొండలో వున్నట్లుంది. ఫ్లోరైడ్ కంటెంటు వున్న గ్రామాల్లో త్రాగునీటి సమస్యను తీర్చడానికి ప్రభుత్వం స్పెషల్ యింటరెస్టు తీసుకొని చర్య తీసుకుంటుందా ? రెండవది, ఫ్లోరైడ్ కంటెంట్‌ను ఎవాయిడ్ చేయడానికి డిఫ్లోరడైజేషను చేయడానికి ప్రభుత్వం ఏమైనా కార్యక్రమం చేపడుతుందా ?

శ్రీ కరణం రామచంద్రరావు : ఏడవ ప్రణాళికలో ఫ్లోరైడ్ కంటెంటు వున్న గ్రామాలకు గినియావార్మ్స్ వున్న ప్రాంతాలకు ప్రాధాన్యత యిచ్చి స్కీమ్సు అన్ని సాంక్షను చేయడం జరుగుతున్నది. 1986-87 వ సంవత్సరమునకు ఎ ఆర్ డి స్కీము క్రింద ఫ్లోరైడ్ కంటెంటు వున్న ప్రాంతాలకు, గినియావార్మ్స్ వున్న ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం గ్రాంటు సాంక్షను చేసింది. ఆ స్కీమ్సు కూడా చాలావరకు సాంక్షను అయి ఒక లిస్టు కూడ వచ్చింది. మిగతా ఎక్కడైనా ఫ్లోరైడ్ కంటెంటు వున్నట్లు తెలిపితే వెంటనే పరిశీలన చేయించి ప్రాధాన్యత యిచ్చి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : ఫ్లోరైడ్ కంటెంటు వున్న గ్రామాలను, రక్షిత నీటి పథకాలు లేని చిన్న గ్రామాలను ఆదుకోవడానికి కలక్టర్సుకు ప్రత్యేక ఆదేశాలు యిచ్చి కాపాడుతారా ?

శ్రీ కరణం రామచంద్రరావు : థర్డ్ లిస్టు ప్రిపేర్ చేసినప్పుడే ఫ్లోరైడ్ కంటెంటు వున్న గ్రామాలను గినియావార్మ్స్ వున్న ప్రాంతాలను ప్రత్యేకంగా గుర్తించి ఆ లిస్టును సెపరేట్‌గా తయారుచేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు పంపించడం జరిగింది. రెండు మూడు రోజుల క్రితం ఒక లిస్టు సాంక్షను అయి వచ్చింది. వాటిలో వెంటనే పి. డబ్ల్యు. ఎస్. స్కీమ్సు తీసుకోడానికి చర్య తీసుకుంటాము.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి (తుంగతుర్తి) : నల్లగొండలో 11,8 పి డబ్ల్యు ఎస్. స్కీమ్సు తీసుకున్నామని చెప్పారు. నల్లగొండ చుట్టుప్రక్కల ఫ్లోరైడ్ కంటెంటు వాటరు వున్న గ్రామాలు చాలా వున్నవి. నల్లగొండకు నాగార్జునసాగరు కెనాల్‌నుండి ముప్పారం రిజర్వాయరుకు నీటిని తెచ్చి తద్వారా ఆ గ్రామాలకు ఆ నీటిని అందచేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు ; నల్గొండలో తీసుకున్నటువంటి 14 స్కీమ్సు ఇదివరకు శాంక్షను అయి, పూర్తి అయి వాటి ఫలితాన్ని ప్రజలు పొందుతున్నారు. ఫ్లోరైడ్ కంటెంటు ఉన్న కొత్త గ్రామాలను ఐడెంటిఫై చేసి వాటిని థర్డు లిస్టులో ఇన్‌క్లూడ్‌చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపించడం జరిగింది. ఒక లిస్టు వచ్చింది. ఆ గ్రామాలను వెరిఫై చేసి ఇంకా గ్రామాలు మిగిలి ఉంటే వెంటనే అక్కడ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. 9-00 a.m.

శ్రీ ఆర్. దామోదర రెడ్డి : ముప్పారం రిజర్వాయరును చి వాటరు తీసుకొని వచ్చి ఈ గ్రామాలకు తరలిస్తారా ?

శ్రీ కరణం రామచంద్రరావు : పరిశీలించే అవకాశం ఉందని చెప్పాను

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : గడ్డిఅన్నారం గ్రామ పంచాయతీలోని చైతన్యపురిలో ఫ్లోరైడ్ కంటెంటు ఉందనే విషయం గుర్తించుకొని ఇంతకుముందు కొంత డబ్బు శాంక్షను చేసారు. ఆగ్మెంటేషన్ స్కీముప వచ్చేటప్పటికి దానిని గురించి ఎటువంటి యాక్షను తీసుకోలేదు. అక్కడ ఫ్లోరైడ్ ఉన్నట్లు మీకు గుర్తు ఉందా? గుర్తు ఉంటే దానిని గురించి ఫర్దర్ ఆగ్మెంటేషన్ స్కీముకు ఏమైనా డబ్బు శాంక్షను చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు : ఆ వివరాలు అన్నీ తెలుసుకొని గౌరవసభ్యునికి తెలియజేస్తాను.

డా. ఎస్. చంద్రమౌళి (పిరాల) : ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి స్కీముకు నెదర్లాండు వారు సహాయం చేస్తున్నారు. బాగానే ఉంది. ఇది పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఫ్లోరిన్ ఎక్కువగా ఉన్న బావిలోంచి ఎవరైతే నీరు తెచ్చుకొని వాడుతున్నారో వారికి డిఫ్లోరినేషనుకు పౌడరు ఇచ్చి సహాయం చేసే కార్యక్రమం ఏమైనా ఉందా? ఆ పౌడరు హౌసుహోల్డుకు సప్లయి చేస్తే వారు దానిని ఉపయోగిస్తే అది ఫ్లోరిన్ కంటెంటును తీసివేయడానికి అవకాశం ఉంటుంది. అటువంటి ప్రోగ్రాం ఏమైనా ఉందా?

శ్రీ కరణం రామచంద్రరావు : గౌరవసభ్యుల సూచన చాలా బాగున్నది. దానిని పరిశీలించి వెంటనే అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : నల్గొండ జిల్లాలో కొంత ఖర్చు చేశాము. అవి పూర్తి అయినాయని మంత్రిగారు అంటున్నారు. పూర్తి అయినా, ఎండిపోయినాయి. కూడా వారు అదే ఫ్లోరిన్ కంటెంటు ఉన్న నీరు త్రాగవలసిన పరిస్థితిలో ఉన్నారు. మీరు వేసిన బోరులు ఎండిపోయాయి. పెళ్ళి అయిన తరవాత బ్రాహ్మణుడు వధూవరులకు అరుంధతి చుక్క చూపిస్తాడు, ఆ అరుంధతి చుక్క ఎలాగున్నా రివేలు అప్పుకనిపిస్తున్నది, ఆ విధంగా నెదర్లాండు అప్పు కనిపిస్తున్నది కాని అసలు మంచినీరు కనిపించడం లేదు. అందుచేత నాగార్జునసాగరు నుంచి ఈ కార్యక్రమాలకు మంచినీరు సప్లయి చేయడానికి ప్రభుత్వం పూనుకొంటుందా? ఆ గ్రామాలలో ఓవర్ హెడ్ టాంక్సు అట్లాగే ఉన్నాయి. పైపు లైన్సు ఉన్నాయి, అన్నీ ఉన్నాయి.

మిస్టరు స్పీకరు : అది వేరే క్వశ్చను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది వేరే క్వశ్చను ఎట్లాగ అవుతుంది. నాగార్జునసాగరు కాలువనుంచి ఏదైతే నీరు తీసుకొంటున్నారో అది నల్గొండలోని గ్రామాలకు సప్లయి చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు : కొన్ని ప్రాంతాలను సర్వే చేయించడం జరిగింది. గౌరవసభ్యుల సూచనను దృష్టిలో ఉంచుకొని నాగార్జునసాగరు నుంచి నీరు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎమ్. బాగారెడ్డి : వేలాదిమందికి ఈ నీరు త్రాగడంవల్ల కాళ్ళు, చేతులు వంకర కావడం, ఎన్నో వ్యాధులు రావడం సంభవిస్తున్నది. ఈ మధ్య హైడ్రో జియలాజికల్ వారు సర్వే చేసారు. వారి సర్వే రిపోర్టులో ఎక్కడ ఎంత ఫ్లోరిన్ కంటెంటు ఉందో సూచించారు. ఆ సర్వే రిపోర్టు తెప్పించుకోండి. నెదర్లాండు స్కీమ్ను గురించి మంత్రి గారి దృష్టికి కూడా వచ్చింది. నిన్ననే శాసనసభ్యుడు శ్రీ శివరావు షట్కార్‌గారికి కేంద్ర ప్రభుత్వంనుంచి ఒక లెటరు వచ్చింది ఈ విషయంలో. ఏదో 1, 2 సంవత్స రాలలో పూర్తి అవుతాయని అంటే నీరాశ చెందవలసి వస్తుంది. ఇప్పుడే గౌరవసభ్యులు చంద్రమౌళిగారు సలహా ఇచ్చారు. డిఫ్లోరినేషను చేసే విధానాన్ని పరిశీలిస్తామని మంత్రి గారు అన్నారు. దానిని పరిశీలించవలసిన అవసరం లేదు. ఇది మొదటినుంచి ఇంప్లి మెంటు చేస్తున్నటువంటి స్కీము. ఈ పద్ధతి నల్గొండలో కొన్ని గ్రామాలలో అవలం భించారు. ఆ మందులు సప్లయి చేయడం జరిగింది. మీరు ఏ తీరుగా చేయాలనే పద్ధతి కూడా ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వం కొన్ని గ్రామాలకు ప్రొటెక్టెడ్ వాటరు సప్లయి స్కీమ్ను ఏర్పాటు చేసింది. వాటిద్వారా పర్మనెంటు సప్లయి వచ్చేవరకు టెంపరరీగా ఈ పద్ధతి అవలంభిస్తారా ?

శ్రీ కరణం రామచంద్రరావు ; తప్పకుండా పర్మనెంటు స్కీమ్ను రావడానికి ప్రయత్నంచేసి అవి వచ్చేలోపల ఈ డిఫ్లోరినేషను కార్యక్రమాలు చేబట్టడానికి ప్రభుత్వా నికి ఎట్టి ఆక్షేపణ లేదు. వెంటనే చేబట్టడానికి సంబంధించి అధికారులతో మాట్లాడడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్) : ఫ్లోరైడ్ పదార్థాలు ఉన్నటువంటి గ్రామాల లిస్టులో రంగారెడ్డి డిస్ట్రిక్టు ఉందా లేదా ? ఇంతకుముందు ఈ విషయం పేపర్లలో రావ డం జరిగింది. అక్కడున్నటువంటి ప్రజలు ఎంతోమంది వ్యాధులకు గురిఅవుతున్నారని మంత్రిగారికి తెలుసా ?

శ్రీ కరణం రామచంద్రరావు : ఆ గ్రామాలకు ప్రివెంటివ్ మెడిసిన్‌వారు వెళ్ళి పరిశీలిస్తారు. వారు పరిశీలించి ఫ్లోరిన్ కంటెంటు ఉందని అంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

## INCREASE IN MILK PRICE

* 3659-Q-Sarvasri M. V. Mysoora Reddy, (Kamalapurm) C. Narsi Reddy, (Makhal) and B. Bal Reddy, (Karwan) :— Will the Minister for Agriculture and Animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that the Dairy Development Corporation has increased the sale price of milk by 0-20 paise per litre with effect from 1-12-1985:

(b) whether it is also a fact that an expert Committee apponited by the Government over a year ago came to the conclusion that the purchase price in A.P. was highest: and

(c) if so, the reasons for enhancement of the price ?

వ్యవసాయ, పశు సంవర్ధన శాఖ మంత్రి శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :-

ఎ. అవునండి.

బి. అవునండి. పరిస్థితి 1983 సంవత్సరానికి సంబంధించినది.

సి. ఆంధ్ర ప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్‌కు ఉత్పత్తిదార్లు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు.. ఆ ప్రకారంగా 28-5-1985 నుంచి అంటే పాలు తక్కువగా దొరికే సమయంలో గేదపాలు, ఆవుపాలు సేకరణ ధరను ఈ క్రింది విధంగా హెచ్చించారు. ఒక కిలోగ్రాము వెన్న కలిగిన గేదెపాలు ధర రూ. 50/-లు గాను, మొత్తం సాలిడ్లువున్న ఆవుపాలు ధరను రూ. 22/-లు గాను నిర్ణయించారు. సమాఖ్య ఖర్చులను వివరంగా లెక్కపెట్టిన తర్వాత పాలు సమృద్ధిగా లభ్యమయ్యే సమయంలో ఈ క్రింది సేకరణ ధరలను చెల్లించాలని నిర్ణయం తీసుకొంది, ఒక కిలో గ్రాము వెన్నకలిగిన గేదెపాలు ధర రూ. 48/-లుగాను, ఆవుపాలు అయిన సంవర్భములో మొత్తం సాలిడ్లతో రూ. 21/-లు గాను నిర్ణయించారు.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :- అమ్మకంలో పెంచిన ధరను ఇప్పుడేమైనా తగ్గిస్తారా ? కొనుగోలు ధరలో ఆవుపాలకు, గేదెపాలకు వ్యత్యాసం ఉంది. చిత్తూరు రాయలసీమలలో వెనుకబడిన ప్రాంతం. చిత్తూరు జిల్లాలో ఆవుపాలు దొరకుతాయి. కనుక వారికి కూడా గేదెపాలతో సమానంగా ధర పెంచే ఏర్పాటు ఏమైనా చేస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :- అటువంటిదేమీ లేదు. అన్ని విషయాలు సమగ్రంగా పరిశీలించిన తరువాత, జమా ఖర్చులు అన్నీ చూసిన తరువాత లాభనష్టాలు అన్నీ లెక్క వేసుకొని వారు సమర్ధవంతంగా చేసుకోవడానికి పాల సేకరణ ధర, సేల్ ధర

నిర్ణయించారు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీఅంతా విత్ డ్రా చేశారు. అందువల్ల అవిన్నీ లెక్కవేసుకొని ధరలు నిర్ణయించారు. అందువల్ల తేడాలు ఏమీలేవు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో సేల్ ధరలు తక్కువగా ఉన్నాయి, ఆవు పాలకు, గేదెపాలకు అక్కడ ఉన్న తేడానుబట్టి ధర నిర్ణయించడం జరిగింది. వెన్న శాతం తక్కువగా ఉంటుంది. దానినిబట్టి ధరలు నిర్ణయించారు. ఉన్నటువంటి సాలిడ్లనుబట్టి ఈ ధరలు నిర్ణయించారు. పెద్ద తేడాలు లేవు. అంతా సవ్యంగా ఉన్నాయని మనవి చేస్తున్నాను.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :- ధరలలో తేడా ఎంత ఉంది? అది సరిసమాన స్థాయికి ఎందుకు తీసుకురాకూడదు?—ముఖ్యముగా వెనుకబడిన, కరువు ప్రాంతం కాబట్టి లేదంటే కష్టం కదా? వేస్టేజ్ తగ్గించి రేట్సు తగ్గిస్తారా? ఆవు పాలకు, గేదెపాలకు సమాన ధర పెడతారా?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ఉత్పత్తిదారులతో సంప్రదించిన తరువాతనే అందరికి సరైన ధరలు నిర్ణయించడం జరిగింది. ఎక్కించిన రేట్సు తగ్గించే ప్రసక్తి లేదు.

శ్రీ వి. శ్రీరాములు (పర్వతన్నపేట) :- గత రెండు సంవత్సరాలలో పాల ధర ఎన్నిసార్లు పెంచారు? ఉత్పత్తిదారులకు మేలు చేయడానికి పెంచాం అన్నారు. మీరు పెంచడానికి ముందు వారి ధర ఎంత ఉంది? ఉత్పత్తిదారులకు పెంచిన ధర ఎంత? ఇది అంతా అబద్ధం. మీరు చెప్పిన - బి, సి ప్రశ్నల జవాబులలో ఉత్పత్తి దారులకు ధర పెంచాలని అభ్యర్థన వచ్చినందున పెంచామని అనడం సరైంది కాదు. కొనుగోలు దారులకు ధర తగ్గించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :- అన్నీ సత్యాలే - సత్యదూరం ఏమీ చెప్పే అవకాశం లేదు. 1984 మేలో రు. 37-50 కె.జి. ఫేట్ వున్నటువంటిది ఈనాడు రు. 47 కు పెంచాము. ఉత్పత్తిదారులలో ముఖ్యంగా సన్నకారు రైతులు ఎక్కువగా ఉన్నారు. వారికి గిట్టుబాటు లేదని ధరలు పెంచడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రాసేనారెడ్డి : లీటర్లలో చెప్పమనండి-కిలోలలో కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : లీటర్ ఎట్లా కొంటున్నారు - ఎట్లా అమ్ముతున్నారు చెప్పండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ప్రొక్యూర్‌మెంట్ ధర గేదెపాలకు రు. 3-46 ఇస్తున్నాము. 7 శాతం ఫేట్ 9 శాతం ఎస్. ఎన్. ఎఫ్ కొనుగోలు చేస్తున్నాము. ఆవు పాలు రు. 2-75 కు కొనుగోలుచేస్తున్నాము. 4శాతం ఫేట్ 8.5 శాతం ఎస్. ఎన్. ఎఫ్

కొనుగోలు చేస్తున్నాం. టోన్డ్ మిల్క్ రు. 3-80 లకు అమ్ముతున్నాం- అదే క్యాప్స రు. 3-90 లకు అమ్ముతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మీరు చెప్పుతున్న రేట్లు అన్ని లీటర్లలోనేనా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :- లీటర్లలో వివరాలు కొంత లేవు-మీకు కావాలంటే సమర్పిస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర : మంత్రికి వివరాలు తెలియకపోతే ఎలా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :- మూడు నాలుగు సార్లు పెంచాము - ఎన్ని సార్లు పెంచింది వివరాలు ఉన్నాయి. జి.ఒ.లలో పెంచారు - లీటర్లలో కూడా ఉన్నాయి.

శ్రీ బి. బాల్‌రెడ్డి :- మంత్రి చెప్పుతున్నారు ఇది సత్యదూరం కాదని - నిత్యావసర వస్తువులు చౌకధరలకు అందిస్తామని తెలుగుదేశం ప్రభుత్వం చెప్పింది — కానీ వారు వచ్చాక నాలుగు సార్లు ఈ ధరలు పెంచారు. ఇది ఎంతవరకు న్యాయం? రు. 3-50 నుంచి రు. 4-50 వరకు లీటర్‌కు పెంచారు. ఉత్పత్తిదారులకు రు 40 నుంచి రు. 42 మాత్రమే ఇస్తున్నారు. రు. 3-50 నుంచి రు. 4-50కి ఎందుకు పెంచారు ? ఇతర రాష్ట్రాలలో రు. 4కు మాత్రమే ఇస్తున్నారు - ఉత్పత్తి దారులకు రు. 60 ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాలలో - కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడులలో ఇప్పటికి రు. 4కు లీటరు ఇస్తున్నారు. మన రాష్ట్రం కూడా రు. 4కు ఇస్తుందా ? ఉత్పత్తి దారులకు ధర ఎక్కువ ఇస్తే అభ్యంతరం లేదు - వినియోగ దారులకు చౌకగా ఇచ్చే ఏర్పాటు చేయాలి. బియ్యానికి సబ్సిడి ఇచ్చి రు. 2కు ఇస్తున్నట్లుగా పాలకు కూడా సబ్సిడి ఇస్తారా ?

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి :- ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు టోన్డ్ మిల్క్ రు. 3-80కి, స్టాండర్ట్ మిల్క్ రు. 4-80 కి ఇస్తున్నాము మనం - మధ్యప్రదేశ్‌లో రు. 5కు, గుజరాత్‌లో రు. 4-30 కి, ఇస్తున్నారు. ప్రొక్యూర్‌మెంట్ ధర కూడా ఎక్కువగానే ఉంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి : మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక విషయం చెప్పాను - వారేమో గుజరాతు, మధ్యప్రదేశ్ విషయం చెప్పుతున్నారు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : అన్ని రాష్ట్రాలతో పోల్చుకున్నప్పుడు ఎక్కువ లేదు - కొన్ని రాష్ట్రాలలో ఎక్కువ ఉండవచ్చు - తమిళనాడు, కర్నాటకలలో తక్కువ ఉండవచ్చు-కొన్నిరాష్ట్రాలలో ఎక్కువఉంది. ఆ రాష్ట్రాల విషయం ఎందుకు చెప్పరు?

శ్రీ బి. బాల్ రెడ్డి : సబ్సిడి ఇవ్వాలని అంటున్నాము — ప్రక్క రాష్ట్రాలలో మాదిరిగా తక్కువ ధరను ఇవ్వాలని అంటున్నాము.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : పాల విషయంలో మేము ఏమీ వాగ్దానాలు చేయ లేదు - సబ్సిడీ ఇస్తామని. సేల్ ప్రయిస్ పైన 30 పైసలు సబ్సిడీ ఇస్తున్నాము - కాబట్టి దీంట్లో ఇబ్బంది ఏమీ లేదు - సక్రమంగా జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి : రైతులకు పాల సేకరణ చాలా తక్కువగా ఇస్తున్నారు. మార్కెటులో - హైదరాబాదులో గేదెపాలు ఉన్నవారు బయట రు. 6కు, రు. 7కు అమ్ముకొంటున్నారు. రైతులకు రు. 6, రు. 7 రేటు దొరకవలసి ఉంది. కానీ సమాఖ్య వారు రు. 3-46 ఇస్తున్నారు. అందే సగం రేటు కూడా ఇవ్వడం లేదు. రైతు నష్ట పోతున్నాడు - గిట్టుబాటు లేదు. ఈ విషయం ప్రభుత్వం ఎప్పుడైనా ఆలోచించిందా ? రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వడానికి ప్రభుత్వము చర్య తీసుకుంటుందా ? పాలు అమ్మేటప్పుడు వినియోగదారు రేటు పెరగకూడదని ప్రభుత్వం దృష్టిలో ఉండవచ్చు కానీ దానికి తగిన మోతాదులో సబ్సిడీ ఇస్తే తప్ప రైతుకు గిట్టుబాటు ధర అందే వీలు లేదు. ఆ విషయం పరిశీలించాలి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి ; ఈ రైతులను ఉత్పత్తిదారులను దృష్టిలో పెట్టు కొని 1983 నుంచి 2, 3 దఫాలుగా యీ సేకరణ ధర పెంచినాము. దానికి తగినట్లుగా రెండు దఫాలు వినియోగదారులకు ధర పెంచలేదు. దానికి సబ్సిడీ కూడా యిచ్చి నాము. తర్వాత 1985లో లీజ్ సీజన్ వచ్చినప్పుడు మరొకసారి రూ. 50 వరకు పోయినాము. ఆ సందర్భంలో అనేకసార్లు రైతులను, ఉత్పత్తిదార్లను దృష్టిలో పెట్టు కొని అనేక దఫాలుగా ధరలను పెంచినాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : మీరిచ్చిన ధర గిట్టుబాటు ధరనా అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : గిట్టుబాటు ధర అంటే గిట్టుబాటు ధర అని అనుకొని అందరిని సంతృప్తిపరచే యీ ధరకు నిర్ణయం చేసినాము. ఉత్పత్తిదారుల ప్రతినిధులతో

చర్చించిన తర్వాతనే ఈ ధర నిర్ణయించడం జరిగింది. మరి యిప్పట్లో యింతకంటె యెక్కువ చేయడానికి వీలులేదు. నిజంగా చెప్పాలంటే ఉత్పత్తి ఖర్చులుకూడా యెక్కువగా పెరిగి పోతున్నాయనే విషయం నిజమే. అయినా యింతకన్నా యెక్కువ చేయడానికి వీలులేదు. మీకు తెలుసునో లేదో ఓవర్ హెడ్ చార్జెస్ 150 పైసలు నుంచి 170 పైసలకు పెంచినాము చాలా సమర్థవంతంగా నడుస్తున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి : అధ్యక్షా, ఈ విషయంలో తమకు పర్సనల్‌గా కావలసినంత అనుభవం ఉంది. తమరు పర్సనల్ పోయి అక్కడ అనుభవం కూడా సంపాదించారు. ఈ విషయంలో తమకు చెప్పవలసిన అవసరం లేదు. మంత్రిగారు అమ్మడానికి, కొనడానికి సంతృప్తికరమైన ధరలుఉన్నాయని సెలవిచ్చినారు. ఈనాడు బొంబాయి మహారాష్ట్ర లోపల 4.55 పర్సెంటు ఫేట్ ఉన్న మిల్క్ రూ. 3ల 80 పైసలకు సప్లయి చేయబడుతున్నవి. ఇది తమకు తెలియనిది కాదు. రెండవది బొంబాయి లోపల 7 పర్సెంటు ఫాట్ ఉన్న పాలు రూ. 3 ల 90 పైసలకు కొంటున్నారు. ఇది గాక 28 పైసలు సొసైటీ దగ్గర మహారాష్ట్రలో యిస్తున్నారు. దానివల్ల ఫలితం యేమిటంటే గత మూడు సంవత్సరములలో మహారాష్ట్రలో 7 లక్షల లీటర్ల పాలు 22 లక్షల లీటర్లపాల వరకు పెరిగింది. మేము రెండుసార్లు పాలధర పెంచినాము. పాలధర వేరేధరలతో పోల్చిచూస్తేఈనాడుమనదగ్గర డెయిరీయేదయినాపెట్టుకుంటేఅది పూర్తి అన్‌రెమ్యూనరేటివ్ అయింది. వారుసర్వైవ్‌కాలేదు. ప్రభుత్వం కొంతసబ్సిడీయివ్వవలసిఉంది. సబ్సిడీ యిస్తున్నామని చెప్పినారు. సంతోషమే. మన డెయిరీ డెవలప్‌మెంట్ యొక్క సామర్థ్యాన్ని కూడా పెంచవలసిన అవసరం యెంతో ఉంది. ట్రాన్స్‌పోర్ట్ కాని యింకొకటి కాని యిది సోషల్ సర్వీసు అన్నప్పటికీ గవర్నమెంటు సబ్సిడీ యివ్వాలి. లేక పోతే వారి ధరలు యెట్లా పెరిగినాయో ఆ తీరుగా పెంచి యిక్కడ హైదరాబాదులో ఉన్నటువంటి వారికి లీటరు 60 పైసలు చొప్పున బొంబాయిలో కంటె యెక్కువ ధరరు యిస్తున్నాము. ఇక్కడ కొనేప్పుడు మహారాష్ట్ర కంటే తక్కువ ధరకు కొని నష్టపడుతున్నామంటే విచారించవలసిన విషయమే. మీరు కావాలంటే ఒక కమిటీని వేసి దానిని రెక్టిఫై చేయాలి. రైతులకు రెమ్యూనరేటివ్ ప్రైస్ యివ్వాలి. ఈ తీరుగా నడిపించుకుంటూ పోతే ప్రభుత్వానికి నష్టం అని మనవి చేస్తున్నాను. ఆంధ్రలో బహుశ : మిల్క్ లీటరు రూ. 3-46 పైసలకు యిస్తున్నాము. మహారాష్ట్రలో రూ. 3-68 పైసలకు యిస్తున్నారు. అంతకంటే యెక్కువ తేడాలేదు. ప్రొక్యూర్‌మెంట్‌లో ఆవుపాలు మనము రూ. 2-75 పైసలకు యిస్తూ ఉంటే వారు రూ. 2-78 పైసలకు యిస్తున్నారు. పెద్ద తేడా లేదు. మనము స్టాండర్డ్ మిల్క్ రూ. 4-80 పైసలకు యిస్తూ ఉంటే వారు రూ. 4-40 పైసలకు యిస్తున్నారు. అయితే వారు ప్రతి దినం 25 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. మనము 9 లక్షల, 10 లక్షలు లీటర్లలోనే ఉన్నాము. అందువల్ల మన ఓవర్ హెడ్ చార్జెస్ కొంత యెక్కువగా ఉంది పాల సేకరణ సేకరణ 12 లక్షలు లీటర్లు ఉన్నప్పుడు ఆ ధర

వినియోగదారులకు తగ్గించడానికి ఉత్పత్తిదారులకు కొంత పెంచేదానికి వీలు ఉంటుంది. అయితే దీనిని యితర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మనము ఉత్పత్తిదారులకు యిచ్చేది తక్కువ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి): పాల ధర పెంచిన తర్వాత ఎంత ఉంది ? పాల ధర పెంచక ముందే యెంత ఉంది చెప్పమనండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి: 28-5-1985న పెంచినాము. అంతకు ముందు బఫెలో మిల్క్ రూ. 3లు 2 పైసలు ఉండింది. దీనిని రూ. 3 ల 30 పైసలకు పెంచినాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: ఇంతకు ముందు 40 పైసలు అన్నారు.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి: తర్వాత మరం పెంచినాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: మరం పెంచితే యెంత ? రెండుసార్లు పెంచితే స్పష్టంగా చెప్పండి. మొదటిసారి యెంత పెంచినారు, రెండవసారి యెంత పెంచినారు చెప్పండి. మీరు పెంచిన ధర స్పష్టంగా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ; రాజగోపాలరెడ్డిగారూ- ఆ ఫిగర్స్ టేబుల్ మీద పెట్టించండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి: ఆ ఫిగర్స్ టేబిల్ మీద పెడతాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: వారి దగ్గర ఫిగర్స్ లేవు కనుక దీనిని రేపటికి వాయిదా వేసి ఆ ఫిగర్స్ చెప్పమనండి. కనుక దీనిని వాయిదా వేయండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి: వాయిదా అవసరంలేదు. ఫిగర్స్ టేబుల్‌మీద పెడతాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: బేసిక్ ప్రశ్న అడిగినాము. పాల సేకరణధర స్పష్టంగా చెప్పాలి. ఏదో చెబితే యెట్లా ? కనుక దీనిని వాయిదా వేయండి.

**SRI R. RAJAGOPAL REDDY : There is no ground to postpone. The detailed figures regarding the rise in price according to the rise in the procurement can be placed on the Table of the House tomorrow.**

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు: ఈ ప్రశ్న వాయిదా వేయాలి. నా ప్రశ్నకు సమాధానం రాకపోతే యెట్లా ? సేకరణ ధర పెంచినాము అంటే ఫిగర్స్ తెలిస్తే చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ఫిగర్స్ తెప్పించుకోండి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : ఫిగర్స్ తెప్పించుకొని చెబుతాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : దీనిని వాయిదా వేసినారా ?

మిస్టర్ స్పీకర్ : ఎస్.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు : ఈ పాల సేకరణ ధర యితర రాష్ట్రాలతో పోల్చిన మన రాష్ట్రంలో పాల ఉత్పత్తి దారులకు గిట్టుబాటు ధర యిస్తున్నామా? లేదా? అనేది మా ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ : దీనిని వాయిదా వేసినాము.

147వ ప్రశ్న వాయిదా వేస్తున్నాను.

REMUNERATIVE PRICES FOR COCOONS

148-

* 4053 - Q - Sarvasri K. Harishwar Reddy; (Pargi) and N. Indrasena Reddy :- Will the Minister for Small Scale Industries, Textiles, Commerce and Printing be pleased to state :

(a) Whether it is a fact that farmers are not getting remunerative prices for Sericuiture (cocoons);

(b) Whether it is a fact that the neighbouring States farmers are

(c) Whether it is a fact that the Govt., is not allowing the farmers to sell the Co-coons out side the state; and

(b) if so, the reasons therefor?

చిన్నతరహా పరిశ్రమలు, జౌళి పరిశ్రమ, వాణిజ్యం, మార్కెటింగ్ శాఖా మాత్యులు (శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి)

ఎ. రాష్ట్రంలోనే పట్టుపురుగుల పెంపకందార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పట్టు పురుగుల మార్కెటు కేంద్రాలలో రీలింగు పట్టుపురుగులకు కిలో గ్రాము ఒక్కింటికి రూ. 27/- నుండి రూ. 60/-ల ధర పొందుచున్నారు. ఒక్కొక్క కిలోకు సగటున

48 రూపాయల 50 పైసల రేటు లభిస్తున్నట్లు లెక్క కట్టడం జరిగింది. ఈ ధర గిట్టుబాటుగా ఉంటున్నది.

బి. కర్నాటక రాష్ట్రంలో పట్టుపరిశ్రమ రీలింగు పరిశ్రమ కూడా సంప్రదాయ సిద్ధంగాను, సుస్థిరంగాను ఉంటున్నాయి. అందువల్ల ఆ రాష్ట్రంలోనే పట్టు పురుగుల పెంపకందార్లు అధిక ధరలను పొందుతున్నారు.

కర్నాటకలో రీలింగు పట్టు పురుగులకు కిలో ఒక్కింటికి 30 రూపాయల 70 పైసల నుండి 63 రూపాయల 50 పైసల రేటు ఉంటున్నది. ఒక్కొక్క కిలోకు సగటున 47 రూపాయల 10 పైసల రేటు లభిస్తున్నట్లు లెక్క కట్టడం జరిగింది. ఆ విధంగా కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలో వీటి సగటు రేటులో 8 రూపాయల 60 పైసల తేడా ఉంటున్నది.

సి. లేదండి.

డి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి :— మొత్తం దేశంలో మన ఆంధ్రప్రదేశ్ పట్టుపురుగుల ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. కాని ప్రక్క రాష్ట్రంలో ఉన్న కర్నాటకలో రేటు యెక్కువ ఉంది. కాని మన దగ్గర లేదు. మన దగ్గర రీలింగ్ యూనిట్స్ లేవు, కాని ఎగుమతి చేయాడానికి మన ప్రభుత్వం పర్మిషన్ యివ్వడం లేదు. కనుక రైతులకు నష్టం వస్తున్నది. కనుక రీలింగ్ యూనిట్ యెపుడు పెడతారు? లేక అక్కడ ఉండే చెక్ పోస్టులు తీస్తారా?

శ్రీ యన్, రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, యింతవరకు 2, 200 రీలింగు సెంటర్సు ఉన్నాయి. 900 ప్రవేటు వారి క్రింద, 1300 గవర్నమెంటు పరంగాను ఉన్నాయి. రాయలసీమ సిల్కు ఇండస్ట్రీస్ 240 రీలింగులతోను. ప్రయివేటు ఇండస్ట్రీ శ్యామలా ఇండస్ట్రీ 150 దారపు రీలింగులతోను ఇండస్ట్రీస్ రాబోతున్నాయి. 750 టన్నులు కన్స్యూమ్ అవుతున్నది, 40 పర్సెంటు ప్రొడక్షనులో రీలింగు యుటిలైజు చేస్తున్నారు, నెంబరు అఫ్ యూనిట్స్ ఎక్కువ చేసి పక్టివ్ రీలింగు కోసము కిలోకు 10 రూపాయలు బోనసు యిస్తున్నాము. చర్కా, పీరియేచరు, ఫుల్ ఆటోమాటిక్, సెమి ఆటోమాటిక్ సెంటర్సుకు 50 పర్సెంటు సబ్సిడీ యిస్తూ వారికి మాగ్జిమమ్ రిలీఫ్ యిస్తున్నాము. మన రాష్ట్రములోని పట్టు పరిశ్రమ అభివృద్ధి చేయడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నాము. 9-30 a.m.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రక్క రాష్ట్రము అయిన కర్నాటక రాష్ట్రానికి అచ్చట గిట్టుబాటు ధర వస్తున్నదనే ఉద్దేశ్యముతో రైతులు కకూన్స్ పట్టుపని వెళ్ళు

తున్నారు. వీరు పట్టుకుని వెళ్ళేటప్పుడు చెక్‌పోస్టుల దగ్గర వీటిని ఆపుతున్నారు. రైతులు ఆందోళన చెందుతున్నారు. బోర్డరు ఏరియాస్ పట్టుకుని వెళ్ళి వాటిని అమ్ముకోవడానికి రైతులకు అవకాశం కల్పిస్తారా? ఆ విధముగా ఆ కాశం కల్పిస్తూ ఆర్డర్సు ఇష్యూ చేస్తారా? పట్టు పరిశ్రమకు ఇన్‌స్యూర్ చేయడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :- గిట్టుబాటు ధర పొందేందుకు రైతులు ప్రక్క రాష్ట్రాలకు పట్టుకుని వెళ్ళడములో ఏటువంటి ఆక్షేపణ లేదు. సెరికల్చర్ తక్కువ జీవనోపాధి ఉన్నటువంటి ప్రాంతాలైన రాయలసీమలోను, తెలంగాణా ప్రాంతములోను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అక్కడ ప్రకృతి వైపరీత్యాల వలన బాధపడుతున్నవంటి ప్రాంతము కనుక — అక్కడ సర్వ వ్యాప్తంగా ఉన్నటువంటి ఆర్థిక అసమానతలను నిర్మూలించే ఉద్దేశ్యముతో రీలింగు సెంటర్సుకు కావలసినటువంటి ఫెసిలిటీస్ ఎక్కువగా రూపొందిస్తున్నాము. ప్రభుత్వ పరంగా అదనంగా వసతులు చేకూర్చడానికి ప్రభుత్వం లక్ష్యముగా పెట్టుకుంది. పొరుగు రాష్ట్రాలకు తీసుకుని వెళ్ళడంలో ఎటువంటి ఆక్షేపణ లేదు. అక్కడ అమ్మిన దాని మీద 1 పర్సెంటు వసూలు చేసి పట్టు పరిశ్రమకే ఖర్చు పెడుతున్నారు. రీలింగు, Grainage నిమిత్తం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము. Identified సీడ్ గోయింగ్ ఇండస్ట్రీస్‌కు ఇన్‌స్యూరెన్సు పెట్టాము. దీనికి సంబంధించినటువంటి అన్ని ఇండస్ట్రీస్‌కు ఇన్‌స్యూరెన్సు పెట్టాలనే ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :- ఆంక్షలు లేవని స్పెసిఫిక్‌గా ఆర్డర్సు ఇవ్వండి We will give instructions not to stop at Check-posts అని చెప్పడం కాదు.

మిస్టర్ స్పీకరు :- రెస్ట్రిక్షన్సు లేవని మంత్రి గారు చెబుతూ ఉంటే వాటికి ఆర్డర్సు ఎమిటి? Without instructions how can any body stop. If any body stopts it is illegal.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :- మన రాష్ట్రము నుంచి పొరుగు రాష్ట్రాలకు పట్టుకుని వెళ్ళి రైతులు అక్కడ అమ్ముకోవడములో ఎటువంటి ఆక్షేపణ లేదు. దాని మీద వసూలు చేస్తున్నటువంటి పన్ను వీటి అభివృద్ధికి ఫెసిలిటీస్‌కు ఖర్చు పెడుతున్నాము. అక్కడికి యిక్కడికి తేడా మూడు రూపాయల చిల్లర మాత్రమే.

శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి (పుంగనూరు) :- ప్రక్క రాష్ట్రమైన కర్ణాటకలోను మన రాష్ట్రములోను మార్కెటింగు, గ్రేడింగు ఒక రకంగానే ఉంటుంది, పట్టుపురుగు అనేది బంగారంతో సమానమైనటువంటిది, అక్కడ ఇక్కడ 6, 7 రూపాయలు

డిఫరెన్సు ఉంది, కాబట్టి ఆ రాష్ట్రములో మాదిరిగానే యిక్కడ కూడా రేట్సు ఫిక్సు చేస్తే బాగుంటుంది? ఆ రాష్ట్రములో మాదిరిగా ఈ రాష్ట్రములో కూడా చర్యలు తీసుకుంటారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :- ఆంధ్రప్రదేశ్‌లో రు. 43-50 కర్నాటకలో రు. 47-10 తమిళనాడులో రు. 38-90 సగటు ధర ఉంది. ఈ విధంగా చూస్తే ప్రక్క రాష్ట్రమైన కర్నాటకకు మన రాష్ట్రానికి మూడు రూపాయల చిల్లర తేడా ఉన్న మాట వాస్తవమే. ప్రక్క రాష్ట్రానికి తీసుకుని వెళ్ళేటప్పుడు దీనీ ఆరుదల, ట్రాన్సు పోర్టు చార్జీలు లెక్కలోకి తీసుకున్నట్లయితే ఆ తేడా కూడా ఉండడము లేదు. వీటి మీద వచ్చినటువంటి సెస్సును రీలింగు ఏక్టివిటీస్‌పు ఖర్చు పెడుతున్నాము. రాయలసీమ సిల్కు ఇండస్ట్రీ, శ్యామలా సిల్కుస్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయబోతున్నాము. రీలింగు చర్కాపై తీసిన దానికి సబ్సిడీ యిస్తున్నాము.

శ్రీ ఎస్. రామకృష్ణారెడ్డి :- ప్రక్క రాష్ట్రానికి తీసుకుని వెళ్ళేటప్పుడు ఆరుదల ఉండడములేదు. మంత్రిగారు ఆ విధముగా ఎట్లాగు నిర్ణయము చేశారో తెలియకుండా ఉంది.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :- అరుదల 10 కిలోల నుంచి 8 కిలోల వరకు వస్తుంది, అంటే రెండు కిలోలు తేడా ఉంటుంది.

శ్రీ హెచ్. బి. నర్సిగౌడు (మడకశిర) :- మంత్రిగారు సమాధానం చెబుతూ వేరే రాష్ట్రానికి తీసుకుని పోవడములో ఎటువంటి ఆక్షేపణ లేదని చెబుతున్నారు. అనంతపురం జిల్లా నుంచి కర్నాటక రాష్ట్రానికి తీసుకుని పోతూ ఉండే రైతులను చెక్‌పోస్టు దగ్గర వేధింపు చర్యలకు గురి చేస్తున్నారు. వారిని వేధింపు చర్యలకు గురి చేయవలదని కలెక్టరు దగ్గర నుంచి వారికి ఆదేశాలు పంపుతారా? వారి మీద కేసులు పెడుతున్నారు. మన రాష్ట్రములో సిల్కు ఫ్యాక్టరీ పెడితే కకూన్స్ రీలింగు, వీవింగు వలన మన రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. తక్షణమే మంత్రిగారు ఒక సిల్కు ఫ్యాక్టరీ పెట్టే ఆలోచన చేస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి - పొరుగు రాష్ట్రానికి తీసుకుని వెళ్ళడంలో ఎటువంటి ఆక్షేపణ లేదు. 2 పర్సెంటు వసూలు చేస్తున్నాము.

శ్రీ హెచ్. బి. నర్సిగౌడు (మడకశిర) :- రైతులు మీద కేసులు పెడుతున్నారు. వాస్తవానికి మంత్రిగారు కూడా రైతే.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :- నేను సెరికల్చరు రైతునే, నేను అక్కడకు తీసుకుని పోయి ఆ మార్కెట్‌లో బిడ్ చేసిన సందర్భాలు ఉన్నాయి, పెద్ద తేడా

ఏమీ ఉండదు. ఒరుదం క్రింద పోతుంది, పొడగు రాష్ట్రము తీసుకుని పోయి అమ్మిన దాని మీద 2 పర్సెంటు వసూలు చేస్తున్న మాట నిజమే,

శ్రీ కె, బుచ్చి (భద్రాచలం) :- వరంగల్లు జిల్లాలో గూడూరులో పట్టుపరిశ్రమ ఉంది, అందులో 40 మంది కార్మికులు పని చేస్తున్నారు, 20 మంది కార్మికులను తీసి వేసారు. 20 మందితోనే పని చేయిస్తున్నారు. మర మగ్గాల మీద పని చేసే కార్మికులకు రోజు కూలి 8 నుంచి 6 రూపాయల వరకే యిస్తున్నారు. తీసేసినటువంటి 20 మంది కార్మికులను మరల చేర్చుకుంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- దానినీ కార్మిక శాఖా మంత్రి గారిని అడిగితే బాగుంటుంది.

శ్రీ కె బుచ్చి :- పద్ధ కాలంలో వారిని తీసివేశారు. వారిని చేర్చుకొనే అవకాశము మంత్రిగారి ద్వారా కల్పిస్తారా? ఆ కార్మికులు చాలా కాలం నుండి పని చేస్తున్నారు.

శ్రీ ఎస్, రామచంద్రారెడ్డి :- దానికి కార్మిక శాఖా మంత్రి గారు జవాబు చెప్పాలి,

MR. SPEAKER : We shall now take up the postpond question.

SRI N. INDRASENA REDDY : Sir, under rule 47, it should be posted only after the question-hour. Postponed question has to be posted only after regular ten questions.

MR. SPEAKER : This is as per the decisions of the Business Advisory Committee. We have decided that bacause it is a postponed question, it is within the scope of ten questions only he is asking. Do you mean to say that here-after we should refuse to postpone a question ? This is the decision taken at the BAC and accordingly we are following. That is all.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : రూల్సును చేంజి చేయటానికి వీలు లేదు కదా మీరు మమ్ములను కన్విన్స్ చేయండి. ఆర్గ్యూ చేయడానికి మేము నిలబడలేదు.

MR. SPEAKER ; I am amenable to reasoning.

ఎప్పుడయినా నేను అన్నదే రీజనబుల్ అని, మీరు అన్నది రీజనబుల్ కాదని......

I am always amenable to reason.

SRI CH. VIDYASAGAR RAO : This was not decided at the BAC. This may kindly be looked into.

MR. SPEAKER : I will look in to it.

MISAPPROPRITIAON OF FUNDS IN SRINIVASA CHENETA SAHAKARA SANGAM

149—

*3188-Sri Ch. Vidyasagar Rao :- Will the Minister for Small scale Industries, textiles and commeree be pleased to state ;

(a) whether it is a fact that five lakhrupees have been misappropriated in Srinivasa Cheneta Sahakara sangham of Gharshakurthy village of Gangadhara Mandal of Karimnagar District towards package scheme and share capital; and

(b) if so, the action taken in the matter ?

(Postponed from 20-2-86 to 12-3-1986)

లఘు పరిశ్రమలు, చేనేత, జౌళి పరిశ్రమ, వాణిజ్యం, మార్కెటింగు శాఖ శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :

ఎ, బి) ఆ విషయం విచారణలో వుంది. విచారణ నివేధిక ఆధారంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, ఈ ప్రశ్నను గురించి కాదు నేను అడిగేది. కరీంనగర్ కోపరేటివ్స్ మీద సి. బి. సి. ఐ. డి. కి ఏదయితే ఎంక్వయిరీకి ఆర్డర్సు వేశారో ఇది కూడా అందులో భాగము క్రిందకు వస్తుంది. దానిలో సి. బి. సి. ఐ. డి. కి ఎంక్వయిరీకి ఇచ్చిన తరువాత పర్టికులర్ ఆఫీసరు మీద రెయిడ్ చేయడం కొన్ని లక్షల రూపాయలు పట్టుకోవడం జరిగింది. దీన్ని కూడా అదే ఎంక్వయిరీలోకి చేర్చితే బాగుంటుంది.

(స్పీకరుగారు నెక్స్ క్వశ్చన్‌కు వెళ్ళుటకు ప్రయత్నించినపుడు)

అధ్యక్షా, నేను అడిగింది ఏమైంది. దాన్ని స్వీకరిస్తున్నారా లేదా ? దయచేసి మినిష్టరు గారిని డైరెక్ట్ చేయండి.

MR. SPEAKER : That I will see.

As regards the next question, Sri Indrasena Reddy has raised a legal point. I will look into it if really what he says is right, I will postpone it.

Question No. 150 was postponed.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### SELECTION OF BACKWARD CLASS STUDENTS BY DISTRICT SELECTION COMMITTEE, CUADDAPAH

SNQ. No. 4494-S : Sarvasri N. V. Mysoora Reddy and Y. S. Rajasekhar Reddy (Pulivendula) :
Will the Minister for Social Welfare be pleased to state :

a) Whether it is a fact that the District Selection Committee of Cuddapah District have not yet Finalised the list of B. C. Residential Scholar ships of Degree and Junior College students for admission in to Hostals.

b) if so, the reasons for the delay and the action taken thereon?

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి)

ఎ కడప జిల్లా ఎంపిక సంఘం డిగ్రీ కళాశాలలు, జూనియరు కళాశాలల విద్యార్థులకు రెసిడెన్షియలు స్కాలరు షిప్పులు మంజూరు చేసేందుకు అభ్యర్థుల జాబితాను 2-3-1986 న ఖరారు చేసింది.

బి. 8-12-1985, 27-12-1985 తేదీలలో జరిగిన సమావేశాలలో కోరం లేనందువల్ల జిల్లా ఎంపిక సంఘం జాబితాలను ఖరారు చేయలేక పోయింది.

డా. ఎన్. వి. మైసూరారెడ్డి :— సాధారణంగా జూనియర్, డిగ్రీ కళాశాలల్లో బి.సి. విద్యార్థులకు స్కాలర్ షిప్పులను వార్షిక సంవత్సరంలోనే పే చేయవలసివుంటుంది. అటువంటిది ఇంత జాప్యము ఎందుకు జరిగింది? ఈ జాప్యమువల్ల విద్యార్థులు నష్ట పోయారా లేదా? నష్టపోతే ఎందరు నష్టపోయారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— డిసెంబరు నెలలోనే ఫ్రెషర్స్ అయితే డబ్బు మంజూరు చేస్తారు. రిన్యూవల్ కు వచ్చినట్లయితే జూన్, జూలైలో మంజూరు చేయడం జరుగుతుంది. ఫ్రెషర్స్ కు మంజూరు చేయడంలో డిలే జరిగింది. జిల్లా సెలెక్షన్ కమిటీలో జిల్లా కలెక్టరు చైర్మన్ గా వుంటారు. డిసెంబరులో కోరం లేనందువల్ల

మంజూరు కాకపోవడం జాప్యము జరగడానికి కారణమైంది. డబ్బు మంజూరు అయిన వెంటనే సెలెక్షన్ కమిటీని ఏర్పాటు చేసి జెన్యూన్ కేసులకు స్కాలర్ షిప్పులు పే చేసే టట్లు చూడవలసిందిగా కలెక్టరుకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- కమిటీలో సకాలంలో కూర్చోనందున సకాలంలో రావలసిన స్కాలర్ షిప్పులు బి. సి. విద్యార్థులకు రాకుండా పోయింది. దానివల్ల హాస్టల్లో భోజనము పెట్టకుండా విద్యార్థులకు నష్టము కలిగించడం జరిగింది. సెలెక్షన్ కమిటీలో ఎవరెవరు సభ్యులుగా వున్నారు? నాన్ అఫిషియల్స్ ఎవరు? కోరం ఎం దుకు లేదు? మీటింగునకు హాజరు కాని నాన్ అఫిషియల్స్‌ని ఎందుకు వుంచారు కమిటీ లో విద్యార్థులు నష్టపోయినందున అక్కడ విద్యార్థులలో అలజడిగా వుంది. ఎవరు? సభ్యులను నామినేట్ చేస్తారు

శ్రీమతి కె ప్రతిభా భారతి :- కలెక్టరు సభ్యులను నామినేట్ చేస్తారు. నాన్ అఫిషియల్స్‌ని కూడా కలెక్టరే నామినేట్ చేస్తారు. రెండవ సారి మంజూరుకు వచ్చిన దరఖాస్తులను జూన్ - జూలై లో మంజూరు చేయడం జరుగుతుంటుంది. ఫ్రెషర్స్‌కు డిసెంబరులో ఇవ్వడం జరుగుతుంది.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :- కడప జిల్లాలో జూనియర్, డిగ్రీ కాలేజీ లల్లోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఇంత లేట్‌గా మంజూరు చేసి నందుకు బాధ్యులైన కలెక్టరు పై చర్య తీసుకొంటున్నారా

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- లిస్టు ఖరారు చేయడం జరిగింది. ఇకముందు డిలే జరగకుండా చూస్తాను.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- డిలే అయినందున కలెక్టరు మీద, కమిటి మెంబర్సు మీద చర్య తీసుకొంటున్నారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- గౌరవ సభ్యులకు మనవి చేశాను. కోరం లేనందువల్ల ఆలస్యం అయిందని అన్నాను. ఇక ముందు డిలే జరగకుండా చూస్తాను.

డా॥ ఎం. వి. మైసూరారెడ్డి :- నష్టపోయిన విద్యార్థులెందరు అందుకు మీరు తీసుకున్న చర్య ఏమి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- డబ్బు పేమెంట్ మాత్రం సక్రమంగా జరుగు చున్నది. ఇక్కడ డిలే జరిగిన విషయం వాస్తవమే. ఇక మీదట డిలే జరుగకుండా ఎపుడయితే మంజూరు అవుతుందో అప్పటి నుండే యివ్వడని మాత్రం లేదు. కమిటి కూర్చొని లిస్టు తయారు చేసి జూన్, జూలైలో...

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- ఈ ప్రశ్న వేసిన తరువాతనే కమిటి 2-3-1986 న సమావేశమై లిస్టును ఖరారు చేశారు. అంటే ప్రభుత్వము ఇంత నిద్రా వస్థలో వుంటే మంత్రిగారు ఏమి చేస్తున్నట్లు?

MR. SPEAKER : That shows the efficacy of the question. They have taken action on it and you must be very glad about it.

శ్రీమతి కె ప్రతిభా భారతి :- మా దృష్టికి రాలేదు. ఇపుడు డిలే జరుగ కుండా చూస్తాను.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) :- సభ్యులు కడప గురించి చెప్పారు. ఒక జిల్లాలోనే కాదు. రాష్ట్రములో ప్రతి జిల్లాలో ఇదే జరుగుచున్నది. జూన్, జూలై లో కాలేజీలు ఓపెన్ కావడంతోటే అప్లయి చేస్తే, మార్చి లేక ఏప్రిల్‌లో గాని స్కాలర్ షిప్పులు మంజూరు కావడం లేదు. అప్లయి చేసిన మాసం లోపల మంజూరు అయేటట్లు నిర్దిష్టమైన ఆదేశాలిస్తారా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- జూన్, జూలై లో ఇస్తాము. ప్రిషర్స్ రావడంవల్ల కొంత డిలే జరిగింది. ఇక మీదట డిలే జరగకుండా చూస్తాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- హాస్టల్ లిస్టు సెలెక్షన్ చేయడంలో డిలే జరుగుచున్నది. అదే విధంగా కొన్ని కొన్ని జిల్లాలో మంజూరయిన స్కాలర్ షిప్స్‌లో తేడా వుంది. అంటే ఎక్కువ తక్కువలున్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఎక్కువ స్కాలర్ షిప్పులు మంజూరు చేయడం జరిగింది. డిలే కూడా జరుగుచున్నది. హాస్టల్సులో సీట్సు యివ్వడంలో కొన్ని నారమ్స్ ప్రకారం యిచ్చినచో, అంటే బ్యాక్ వర్డ్‌నెస్, లిటరసిని దృష్టిలో పెట్టుకొని ఇస్తే లేదా అందరికి ఈక్వల్‌గా ఇస్తే బాగుంటుంది. ఒక జిల్లాకు మరొక జిల్లాకు తేడాలు లేకుండా మంజూరు చేసే ఆలోచన వుందా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- బ్యాక్‌వర్డ్ క్లాసను సంబంధించినంతవరకు బడ్జెటు ప్రకారం మంజూరు చేయడం జరుగుతుంది. అప్లికేషన్స్ ఒక జిల్లాలో ఎక్కువ రావడం వల్ల, మరొక జిల్లాలో తక్కువ రావడం వల్ల స్కాలర్ షిప్పులు మంజూరు చేయడంలో ఎక్కువ తక్కువలుంటాయి. ప్రెషర్స్‌కు మంజూరు చేయడంలో డిలే జరగవచ్చు, రిన్యూవల్స్ విషయంలో డిలే జరుగదు.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి : మహబూబ్‌నగరు జిల్లాలో 8 వేల అప్లికేషన్స్

పెండింగులో వున్నాయి. వాటి విషయంలో పరిశీలన చేసి, స్కాలర్ షిప్పులు తొందరలో ఇచ్చేటట్లు చూస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఈ విషయం చూస్తాను.

డా॥ వై.ఎస్ రాజశేఖరరెడ్డి :- 'కోరం లేనందున జూలైలో అప్లికేషన్సు చూడలేకపోయినామని అన్నారు. ఇచట లెజిస్లేటర్సు ఎవరయినా సభ్యులుగా వున్నారా? వుంటే వారి పేర్లు చెబుతారా?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- జూలై నెలలో అప్లికేషన్స్ రిసీవ్ చేసుకొంటాము అప్పుడు ప్రెషర్స్ వల్ల డిసెంబరులో మంజూరు చేయడం జరిగింది. డిసెంబరులో కోరం లేనందువల్ల జిల్లా కలెక్టరు లిస్టును ఖరారు చేయలేకపోయాడు. కలక్టరే ఇద్దరు నాన్ అఫిషియల్స్‌ని నామినేట్ చేస్తారు. 50 శాతం అటెండ్ కాకపోతే కోరం వుండదు. వెంటనే ఇమ్మీడియట్లీ పోస్ట్‌ఫోన్ అవుతుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి — ఇద్దరు నాన్‌అఫిషియల్స్ అని అన్నారు. 50 శాతం అటెండ్ కాకపోతే కోరం లేదన్ని చెప్పారు. నాన్ అఫిషియల్స్ రాకపోయినప్పటికీ, అఫిషియల్స్ అటెండ్ అవుతున్నారు కదా. అలాంటప్పుడు ఎందుకు కోరం లేకుండా పోయిందీ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి—ఇద్దరు ఆఫిషియల్స్, ఇద్దరు నాన్ అఫిషియల్స్‌ని కలెక్టరు...

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి—50 శాతం అఫిషియల్స్ రావాలి కదా. వారు వస్తే కోరం ఎందుకు లేదు? నాన్ ఆఫిషియల్స్ వున్నారు కదా. వుంటే వారి పేర్లు చెప్పండి.

శ్రీమతి కె ప్రతిభా భారతి :- గౌరవ సభ్యులు అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. నోద అంటే ఎట్లా? నాన్ అఫిషియల్సును కలెక్టరు వేసుకుంటారు. ప్రతి జిల్లాలోను ఎం. ఎల్. ఏ లను వేసుకోమని చెప్పడం జరిగింది. ఆ ఎం ఎల్. ఏ లు ఎవరు అనేది నా దగ్గర పేర్లు లేవు.

(ఇంటరప్షన్స్.)

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- నా ప్రశ్నకు జవాబు రాలేదు

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఇప్పటికే సెలక్షన్స్ అయిపోయాయి. 2-3-1986 తేదీన సెలక్టు చేయడం జరిగింది. డబ్బు మంజూరు చేయడం జరిగింది.

శ్రీ పి. రామయ్య:- ఇది రాష్ట్రం మొత్తం మీద ఉండే ప్రోబ్లెమ్. ఏయే జిల్లాలలో నాన్ అఫిషియల్సు ఏపరె రు ఉన్నారో సభకు తెలియజేయాలి. కోరం లేకుండా పోవడం బాగాలేదు. ఆఫీసర్సు కూడా మెంబర్సుగా ఉంటారు. కోరం లేకపోవడానికి వారు కూడా బాధ్యులు. దీనిని సరి దిద్దాలి. దీనికి ప్రభుత్వం తీసుకునే చర్య ఏమిటి ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఆలస్యం కాకుండా చూడమని కలెక్టరుకి ఆదేశాలు ఇస్తాము.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- మెంబర్ల పేర్లు మాకు తెలియదు. గాని అ గౌరవ సభ్యులకు తెలిసి ఉంటుంది మంత్రిగారికి తెలిసి ఉంటుంది. మాకు కూడా చెబితే బాగుంటుంది.

శ్రీమతి కె ప్రతిభా భారతి :- నాన్ అఫిషియల్సుని శాసన సభ్యులను వేయమని చెప్పడం జరిగింది. కాని పేర్లు నా దగ్గర లేవు. గౌరవ సభ్యులకు తెలియజేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- జూన్‌లో కాలేజీలు ప్రారంభం అవుతున్నాయి. మార్చిలో బడ్జెట్ అవుతుంది. ఆగస్టు నాటికల్లా కొత్త వారిని సెలక్టు చేసి ఇవ్వడానికి ఇబ్బంది ఏమిటి ? ఎందుకు డిసెంబరుదాకా జరుపుతున్నారు ? ఆ కమిటీ సమావేశము అయి ఆగస్టులోనే నిర్ణయించాలి అని ఆదేశాలు ఇస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- తప్పకుండా ఆదేశాలు ఇస్తాము. డబ్బు మంజూరు చేసిన తరువాత పే చేయకుండా ఉంచడం మంచిది కాదు, తొందరగా నిర్ణయం చేయాలి అని చెబుతాము.

శ్రీ యన్. విజయరామరాజు (నాగూరు) :- ప్రభుత్వం ఆదేశించినా కలెక్టరు ఎం. ఎల్. ఏ లను వేయడం లేదు. విజయనగరం జిల్లాలో సమితి మెంబర్సుని వేశారు. ఆ విషయం మంత్రిగారికి తెలుసా ?

శ్రీమతి కె ప్రతిభా భారతి :- నాకు తెలియదు. ఆ విషయం పరిశీలన చేస్తాను.

శ్రీ ఎన్. విజయరామరాజు :- పరిశీలన పరిశీలన అంటే ఎట్లా ? 50 ప్రశ్నలలో 49 ప్రశ్నలకు మంత్రులు పరిశీలన చేస్తామనే చెబుతున్నారు. అన్నిటికి పరిశీలిస్తామనే చెబుతారు. దయచేసి అధ్యక్షులవారు మంత్రులను కొంచెం మందలిస్తే బాగుంటుంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- నేను పరిశీలిస్తామని 50 ప్రశ్నలకు చెప్పడంలేదు. అక్కడ సమితి సభ్యులను వేశారు అంటే అది మాకు తెలియదు పరిశీలిస్తాను అన్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- ఏప్రిల్ నెలలో బడ్జెట్ మంజూరు చేస్తున్నాము. కాని -సెంబరు, జనవరి నెలల దాకా డబ్బు రిలీజు కావడం లేదు. ఈ విషయం వాస్తవమేనా?

అలా జరగకుండా ఉండడానికి ఏమి చర్యలు తీసుకుంటారు ? డబ్బు రిలీజు అయితేనే గాని క్రిందివారు ఏమి పని చేయడం లేదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఎకడమిక్ ఇయర్ జూన్, జూలైలలో స్టార్టు అవుతుంది. రిన్యూవల్సుకి ప్రోబ్లెమ్ లేదు. ఫ్రెషెర్సు విషయంలో కొంత డిలే అవుతున్నది. ఆలస్యము కాకుండా తొందరగా మంజూరు చేసే విధంగా ఆదేశాలు కలక్టర్లకు ఇస్తామని చెప్పాను.

శ్రీ యు సాంబయ్య (నేరెళ్ళ) :- కమిటీ మీటింగుకి కోరము లేదు అని పిల్లల భవిష్యత్తు నాశనం చేసే పద్ధతి బాగాలేదు. పిల్లల మెరిట్ మీద మార్కులను ఆధారము చేసుకుని సెలెక్టు చేయాలని ఉన్నది. కమిటీ తరువాత ఎప్రూవ్ చేసే పద్ధతిలో కలెక్టరు గారు చేయవచ్చు అనే విధానం ఉన్నది. అన్ని జిల్లాలలోనూ అది ఉన్నది. అది ఎందుకు అమలు చేయడంలేదు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- తప్పకుండా చర్యలు తీసుకుని వెంటనే అట్లా అమలు పరిచే విధంగా ఆదేశాలు ఇస్తాము.

శ్రీ ఆర్. శ్రీనివాస రెడ్డి (రామాయంపేట్) :- ఈ కమిటీలు పని చేయడంలేదు.

విద్యార్థులకు ఇస్తున్న సబ్సిడీలు రాయితీలు సరిగా వారికి అందాలంటే అక్కడ ఉండే శాసన సభ్యులను ఇన్‌వాల్వుమెంటు చేయాలి. కాబట్టి ఇది అందరి మెంబర్సు దృష్టిలోనికి వచ్చేట్లు చేస్తారా ? శాసన సభ్యులను వేస్తున్నారని మాకెవరికి తెలియదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- శాసన సభ్యులను నాన్ ఆఫీషియల్ మెంబర్సుగా వేయాలని కోరిన వెంటనే అట్లా ఆదేశించడం జరిగింది. ఎం. ఎల్. ఏ లను వేయమని చెప్పడం జరిగింది. వారికి తెలియకపోవడం ఏమిటి ? ఇక్కడ డిలే అయింది. కాని వేరే చోట ఎక్కడా డిలే అయినట్లు నాకు ఇన్‌ఫర్మేషన్ అందలేదు.

(ఇంటరప్షన్సు.)

ఎ. నరేంద్ర :- సభ్యులకు తెలియదు అంటే తెలియకపోవడం ఏమిటని ఇప్పుడే మంత్రిణిగారు అన్నారు. ఇప్పుడే నాకు తెలియదు అని వారు జవాబు చెప్పారు. మంత్రుల దగ్గరనుంచి సరి అయిన సమాధానాలు రాబట్టడానికి మీరు మా రెస్క్యూకి రావాలి అధ్యక్షా ?

మిస్టర్ స్పీకర్ :- డైరెక్షన్సు ఇస్తామని ఆమె చెప్పారు. ఇంకా ఏమి కావాలి ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఎం. ఎల్. ఏ లను నాన్ అఫీషియల్ మెంబర్సు గా కమిటీలో వేయమని చెప్పాము.

(ఇంటరప్షన్సు)

10-00 a.m. శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- మంత్రిగారినద్దనుంచి తమరు కూడా సరైన సమాధానం రాబట్టలేక పోతున్నారు.

మిస్టర్ స్పీకర్ :- నేను యిదే ప్రశ్నకు 25 నిముషములు యిచ్చాను.

శ్రీ సి. హెచ్ విద్యాసాగరావు :- మంత్రిగారు సరైన సమాధానం యివ్వలేక పోతున్నారు. అందువల్లనే హవుస్ టైము యీ విధంగా వృధా అవుతున్నది.

MR. SPEAKER :- The Minister has stated clearly that specific directions will be issued soon.

మంత్రిగారు పరిశీలన చేస్తాము. ఆలోచన చేస్తాము అని చెప్పడంలేదు. స్పెసిఫిక్‌గా సమాధానం యివ్వడం జరిగింది. కాబట్టి నేను తరువాత ప్రశ్నను తీసుకుంటున్నాను.

## 150—B. INSUFFICIENT STAFF TO MAINTAIN QUEUL COMPLEX AND OTHER FACIETIES AT T. T. D.

SNQ. No. 4494-T : Smt E. Seetharamamma [Kuchinapudi] Smt N. Iadira [Shadnagar] and Smt A. Bhanumathi [Visakhapatnam I] :

Will the Minister for Endowments be pleased to state :

a] Whether it was brought to the notice of the Government that sufficient staff was not provided in the Tirumala-Tirupathi Devasthanam to maintain the 'Queue Complex' constructed for the convenience [providing of free food] in a proper way :

b] if so, will the Government propose to appoint adequate staff

c] if so, the time still required in this regard?

దేవాదాయ శాఖామంత్రి శ్రీ ఎన్. యతిరాజారావు :

ఎ) లేదండి.

బి. సి) ఈ ప్రశ్నలకు తావు లేదు

శ్రీమతి ఇ. సీతారామమ్మ : తిరుమల తిరుపతి దేవస్థానంవారు ప్రజల సౌకర్యార్థం నిర్మించిన క్యూ కాంప్లెక్స్ విశాలాంగుల క్షేత్రము, ఆయుర్వేద కాలేజీలు మొదలైనవి కొత్తగా పెట్టడం జరిగింది. అంతేకాకుండా అన్నదాన పథకాన్ని సక్రమంగా నిర్వహించడానికి యితర కార్యక్రమాల నిర్వహణకు సిబ్బంది చాలా తక్కువగా ఉంది. మన ముఖ్యమంత్రిగారు కొత్తగా కొన్ని స్కీములకు శంకుస్థాపన చేసారు. వాటన్నింటికి కూడా సిబ్బంది చాలా తక్కువగా ఉంది. మంత్రిగారికి నేను స్వయంగా ఈ విషయం మనవి చేయడం జరిగింది. ఈ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణకు నియమించవలసినపుడు అక్కడ బాన్ తొలగించి అవసరమైన సిబ్బందిని నియమించాలి. దీనికి గాను అవసరమైతే ఒక కమిటీని వేసి అయినా పరిశీలించాలి. సిబ్బందిని నియమించని పక్షంలో దేవస్థానంలో పనులు సక్రమంగా ఉన్న సిబ్బందితో నిర్వహించలేక పోతున్నారు మంత్రిగారు వెంటనే కొంత సిబ్బందిని వేసుకోడానికి అనుమతి యిస్తారా ?

శ్రీ ఎస్. యతిరాజారావు : సిబ్బంది నియామకం విషయంలో ప్రతిపాదనలు టి. టి. డి. దేవస్థానంవారు ప్రభుత్వమునకు సమర్పించిన పక్షంలో వాటిని ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీమతి ఎమ్. ఇందిర : మొదటి ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రిగారు తగినంత సిబ్బందిని ఏర్పాటుచేయని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? అని అడిగితే - లేదని సమాధానం చెప్పారు అక్కడ అన్నదానములకు సరైన సిబ్బందిలేక క్యూలు పేరుకు పోయి యాత్రికులకు చాలా యిబ్బంది కలుగుతున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం దర్శనానికి వేలాదిమంది యాత్రికులు వస్తారు. కాబట్టి అక్కడ నిత్య అన్నదానము, క్యూకాంప్లెక్సు, క్యూలనిర్వహణకు వంటివారిని, 4వ తరగతి ఎంప్లాయిస్‌ను ఎక్కువ మందిని వేసుకోవడానికి ఆలోచన ఏమయినా ఉందా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎస్. యతిరాజారావు : ఈ ప్రతిపాదనలు ఏమీ టి.టి.డి. నుంచి రాలేదు. నిత్య అన్నదానము స్కీమును మన ముఖ్యమంత్రిగారు 6-4-1885న ప్రారంభించడం జరిగింది. అవసరమైన స్టాఫ్ విషయంలో ప్రతిపాదన ఏదయినా టి.టి.డి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ప్రభుత్వానికి పంపితే తప్పనిసరిగా దానిని పరిశీలన చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి : క్యూకాంప్లెక్స్ దగ్గర క్యూ లైనులో [illegible] తొక్కిసలాటలో యాత్రికులు కొందరు చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. ప్రభుత్వము

నకు అది తెలుసునా ? ఈ పనులన్నీ సక్రమంగా దేవస్థానంలో జరగాలంటే ఎక్కువ సిబ్బంది కావాలి కాబట్టి చెప్పినే సిబ్బందిని శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం పరిశీలన చేస్తుందా ?

శ్రీ ఎస్. యతిరాజారావు : ఈ క్యూ కాంప్లెక్స్ ఎంట్రెన్సులో 31వ తేదీరాత్రి 12 గంటల తర్వాత 1వ తేదీ ఆరంభం అయ్యే సమయంలో దేవుని దర్శనం చేసుకోవడానికి చాలామంది యాత్రికులు రావడం జరిగినపుడు ముఖ్య ద్వారంవద్ద త్రొక్కిసలాట జరిగింది కాని క్యూ కాంప్లెక్స్ నిర్వహణలో అది లోపంకాదు. అందువల్ల న్యూ క్యూ కాంప్లెక్సును తెరిచి యాత్రికులను డైవర్టుచేయడం జరుగుతోంది. కాబట్టి అవసరమైన స్టాఫ్ కొరకు దేవస్థానంవారు ఏమైనా ప్రతిపాదనపంపితే మేము పరిశీలనచేస్తాము. టి.టి.డి అవసరములు ఏమిటో తెలియజేస్తే కదా మేము ఏమయినా చేసేది.

## MATTERS UNDER RULES - 304

### re: Arbitrary Conversion of Green Ration Cards into Yellow Cards.

శ్రీ పి. వెంకటపతి (పత్తిపల్లి) : ఆకుపచ్చ కార్డులను పసుపురంగు కార్డులుగా మార్చి కె జి. బియ్యము రెండు రూపాయల స్కీము క్రింద పంచడానికి యీ ప్రభుత్వం అనేకమందికి యివ్వడం జరిగింది. అనకాపల్లి మొదలైన ప్రదేశాలలో యింతకుముందు 1500 కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడం అనేది కూడా జరిగింది. దానిమీద యిక్కడ ప్రస్తావనకు తెచ్చినపుడు పరిశీలన చేస్తామని క్రిందటి సమావేశములో ముఖ్యమంత్రిగారు యీ సభకు హామీ యిచ్చారు. అయినప్పటికీ రాష్ట్రంలో అనేకలక్షల మందికి అర్హత కలవారికి కూడా కార్డులు లేవు. కొంతమంది కార్డులను తీసివేయడం కూడా జరిగింది. ప్రభుత్వ లెక్కలలో మాత్రము + అరహత ఉన్నవారికి అందరికి కూడా కార్డులు ఉన్నట్లు తెలియవస్తున్నాయి. గుంటూరు జిల్లానే ఉదహరణగా తీసుకుంటే 8,24,808 కుటుంబాలు అక్కడ ఉంటే మొత్తం కార్డులు 9,86,127 యిచ్చినట్లు లెక్కలు చూపించారు. అందులో 8 లక్షల 14 వేల 815 మందికి ఆకుపచ్చ కార్డులు ఉన్నాయి. అంటే యీ లక్ష 50 వేల మందికి కొత్త కార్డులు మార్చారు. ఈ మార్చే సందర్భంలో అనేక పోట్లు లంచాలు అధికారులకు సరిగా యివ్వనందువల్ల అకుపచ్చకార్డులు సరిగా మార్చబడలేదు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే అర్హత గల కుటుంబాలవారికి యీ కార్డులు లేవు. ఇపుడు యీ బినామీ కార్డులు రేషన్ షాపు డీలర్ల వద్ద ఎన్ని ఎక్కువ సంఖ్యలో ఉన్నాయో వారి బిడ్డలకు దాని సంఖ్యను బట్టి కట్నాలు ఎక్కువ ఇచ్చే పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ఈ బినామీ కార్డుల ,సంఖ్య ఎక్కువై

పోయినందువల్ల ప్రతి జిల్లాలోనూ ఆ జిల్లా జనసంఖ్యకు సరిపడాలేక అంతకంటే ఎక్కువ కార్డులు వున్నట్టు కనపడుతున్నాయి. కాని వాస్తవంగా అవసరమైన వారికి మాత్రం కార్డులులేవు, కాబట్టి ఈకార్డ్సు ఎక్కడ ఉన్నాయో వెతికి దొంగకార్డులను రద్దు చేయవలసిన అవసరం ఉంది. పాతకార్డ్స స్థానంలో కొత్తకార్డ్సు ఇచ్చేటప్పుడు కార్డ్సు లేని వారికి కార్డ్సుఇచ్చి అంతకుముందు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేబదులు ప్రజానీకానికి మరింత అన్యాయం జరిగింది. మరింత ఎక్కువ డబ్బు సంపాదించే అవకాశం డీలర్లకు వచ్చింది. ముఖ్యంగా పెద్దపెద్ద పట్టణాలలో ఒక్కొక్క డీలరువద్ద 1వెయి, 2వేలు, 3వేలు బోగస్ కార్డ్సుకు తక్కువ లేవు. ఒక్కొక్క డీలరు ఇంటిలో కేవలం 4,5 లేదా 6 మంది కుటుంబ సభ్యులు వుంటే లంపగొండి యంత్రాంగాన్ని ఉపయోగించుకొని పెద్ద ఎత్తున దొంగ కార్డులు సంపాదించుకొని పెద్ద ఎత్తున స్టాక్ సంపాదించుకొన్నారు. దీనివల్ల వారికి ఎలాంటి శ్రమలేకుండా నెలకు 10 వేల రూపాయలనుంచి లక్ష రూపాయలదాకా ఆదాయం వస్తోంది. పేదలకు న్యాయం జరుగుతుందని పెట్టిన ఈ స్కీము నాశనమవుతోంది. అందువల్ల మొత్తం కార్డుల గురించి పునర్విచారణ జరపవలసిన అవసరం ఉంది. మొత్తం తిరిగి విచారణ జరిపే సమస్యలేదు, ఇండివిడ్యువల్ కేసులు ఏమైనా ఉంటే, ఇవి మా దృష్టికి తెస్తే పరిశీలిస్తామని చెప్పారు. పరిశీలించేది ఏమిటి? అర్హతగల వారు తమకు కార్డులు లేవని పెట్టుకొన్న అనేక పిటిషన్లు అట్లాగే పడిఉన్నాయి, వాటిగురించి విచారణ జరగడంలేదు. అందువల్ల రాష్ట్ర వ్యాపితంగా రె ఎన్యూమరేషన్ జరిపి దొంగ కార్డులను వెలికి తీసి నిజంగా అవసరం వున్నవారికి కార్డులు ఇవ్వకపోతే ఇప్పటికే అక్రమ విధానాల ద్వారా డబ్బు సంపాదిస్తున్నవారికి మరింత అదనపు లాభం వస్తుంది. ఇది రాష్ట్ర వ్యాపితంగా వున్న ప్రమాదకరమైన సమస్య కాబట్టి ఈ సమస్యకు తగినంత ప్రాముఖ్యత ఇచ్చి రి ఎన్యూమరేషన్ జరిపించడానికి తప్పనిసరిగా ప్రభుత్వం అంగీకరించాలని మీద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, రెండు రూపాయలకు కిలో బియ్యం స్కీములో కొందరు దుర్వ్యాపారం చేసే వారు ఉన్నారు. అందువల్ల కన్స్యూమర్ల లిస్టు బయటపెట్టమని చౌక ధరల దుకాణాల డీలర్లను కోరడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లయితే వారికి కూడా కన్స్యూమర్ల లిస్టులు అందజేయమని చెప్పడం జరిగింది. కాబట్టి కొంత శ్రద్ధ తీసుకొంటే బోగస్ పేర్లు బయటపడతాయి, కాబట్టి గౌరవ సభ్యులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను వారివారి నియోజకవర్గాలలో అర్హులైనవారికి కార్డులు లేకపోయినా, లేక ఎవరైనా దొంగకార్డులు సృష్టించుకొని దుర్వ్యాపారంచేస్తున్నా ఆ విషయం ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా నా దృష్టికి తీసుకురావలసి దని కూడా చెప్పడం జరిగింది. నిన్నగాక మొన్న ఫుడ్ కమిటీలను ఏర్పాటుచేయడం

జరిగింది. వారు ఈ విషయాలను పరిశీలిస్తారు. గౌరవ సభ్యులు ఈ విషయంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు గుంటూరు జిల్లా విషయం చెప్పారు అక్కడ 29,411 అప్లికేషన్స్ వచ్చాయి. అందులో 11,574 కార్డులు ఇవ్వడం జరిగింది. 1,110 మందికి అర్హత లేకపోవడంవల్ల నిరాకరించడం జరిగింది. ఇప్పుడు పెండింగులో 16,722 కార్డ్సు ఉన్నాయి. ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించమని చెప్పడం జరిగిందని మనవిచేస్తున్నాను. అందరం కలిసి కట్టుగా కృషిచేస్తే దొంగ కార్డులను వెదికి తీయడానికి అవకాశం కలుగుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి : సభ్యుల సహకారం కొల్లగా ఉంది. కావలసిందల్లా ప్రభుత్వ సహకారం. ప్రభుత్వ సహకారం లేకుండే డీలర్ల ఛాయలకు కూడా పోవడానికి వీలులేదు. వారు బోర్డ్సు పెట్టారు. కాని శాసన సభ్యులుగానీ, మరొకరుగాని వెళ్ళి అవి నిజమా, కాదా అని చూడడానికి అవకాశంలేదు అధికారుల సహాయం తీసుకోండి. ఇది ఒక ఊరి సమస్యో, ఒక జిల్లా సమస్యో కాదు రాష్ట్ర వ్యాపితంగా ఉన్న తీవ్ర సమస్య ఇది. ఒక వారం రోజులపాటు దీనిపై ప్రభుత్వ యంత్రాంగాన్ని కేంద్రీకరించక పోతే తేలేది కాదు. ఇందులో అధికారులు వెడితే స్థానిక తగాదాలు ఓట్ల తగాదాలుగా మారే ప్రమాదం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ముఖ్యమంత్రిగారు గమనించవలసిన అంశం ఒకటి ఉంది. వారు చెప్పిన లెక్క ప్రకారం గుంటూరు జిల్లాలో 8 లక్షల కుటుంబాలకు పైగా ఉన్నాయి, 8 లక్షలకు పైగా కార్డులను ఇచ్చారు. కాని కొందరి దగ్గర బోగస్ కార్డులు ఉండి, కావలసిన వారి వద్ద కార్డులు లేవు. అర్హులైన రెండు లక్షల మందికి కార్డులు లేవని సభ్యుల ఆరోపణ. నల్లగొండ జిల్లాలోనూ, ఇతర జిల్లాలలోనూ ఇదే పరిస్థితి ఉంది. అదనంగా ఉన్న కార్డులు పోవాలి. అర్హులైనవారికి కార్డులు రావాలి. ఏదే పదేమీరు ఆర్డర్స్ ఇచ్చినా అమలుజరగడంలేదు. దానికి కారణం ఒకటే కనపడుతున్నది. యం. ఆర్. ఓ, లను అడిగితే మా దగ్గర తగినంత స్టాఫ్ లేదని అంటారు. విలేజ్ ఆఫీసర్లు కార్డులు వ్రాశారు. వారు ఇష్టానుసారం వ్రాసుకొన్నవి కొన్ని అయితే డీలర్లు వ్రాయించుకొన్నవి కొన్ని. ఒక్కొక్క యం. ఆర్. ఓ, క్రింద 10 నుంచి 16 గ్రామాలకు మించి లేవు. ఒక్కొక్క యం. ఆర్. ఓ. క్రింద 1, 2 విలేజ్ అసిస్టెంట్స్ ఉన్నారు. వారు ఒక్కొక్క గ్రామంలో రెండు రోజుల చొప్పున ఉండి ఒక నెల రోజు పాటో, 20 రోజులపాటో ఎన్యుమరేట్ చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. కాబట్టి ఆ రకంగా క్రాష్‌ప్రోగ్రాంచేయ వలసిన అవసరంఉంది. రెవిన్యూ అధికారులు ఈపనిఎందుకు [illegible]ంటే ఈపని స్వతంత్రంగాకొనసాగితే వారిఅవినీతి విధానంకొనసాగదు అందుకని [illegible] వేగంతో వారు ప్రతిఘటిస్తున్నారు. వారు డీలర్స్‌తో కొల్యూడ్ అయిఉన్నారు.

తమకు స్టాఫ్ లేదు. కాబట్టి రీ ఎన్యూమరేషన్ చేయడం సాధ్యపడదని ప్రభుత్వానికి కబుర్లు చెప్పి మానివేయడానికి ప్రయత్నిస్తున్నారు. రీ ఎన్యూమరేషన్ చేయకపోతే మీరు ఏ సదుద్దేశంలో పేదలకు కార్డ్సు ఇవ్వాలను కొన్నారో ఆ సదుద్దేశం నెరవేరదు. బియ్యం కావాలన్నా, బట్టలు కావాలన్నా, ఆఖరికి ఆసుపత్రికి పోవాలన్నా కార్డు కావలసివస్తోంది. కార్డులులేక పేదవారు చాలా బాధపడుతున్నారు. అందువల్ల అవసరమైతే సమితి స్టాఫ్‌ను కూడా ఈ పనికి డిప్యూట్‌చేసి ఒక నెల రోజులో, 20 రోజులో టైమ్ పెట్టి రీ ఎన్యూమరేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు చెప్పారు. దానితో నేను తప్పకుండా ఏకీభవిస్తున్నాను. కాని, ప్రస్తుతం ఇప్పుడు ఎక్కడికక్కడ ఫుడ్ కమిటీస్ ఏర్పాటు అయినాయి. ఫోటో సిస్టమ్‌ను ఇంట్రడ్యూస్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఎందుకంటే ఎన్నికల దగ్గర నుంచీ ప్రతి విషయానికి కూడా కార్డులు ఆధారం అవుతున్నాయి. ప్రతి వారిని గుర్తుపట్టడానికి, ఇలాంటి రికగ్నిషన్ కార్డు వల్ల దుర్వ్యాపారం జరగకుండా ఉండడానికి ఫోటో సిస్టం ఇంట్రడ్యూస్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ఫోటో సిస్టం పట్టణాల్లో అవసరం అవుతుంది. పల్లెల్లో ప్రజలను గుర్తిస్తారు. పట్టణ ప్రజలకు ఇది కంపల్‌సరీ అని ముఖ్యమంత్రిగారి దృష్టికి తేదలచాను. ఇంకో విషయం ఏమిటంటే, 5 ఎకరాలు అని చెప్పారు. ఆంధ్ర ప్రాంతంలోని 5 ఎకరాలకు, తెలంగాణా ప్రాంతంలో 5 ఎకరాలకు, రాయలసీమలోని 5 ఎకరాలకు తేడా ఉంది. మెట్ట భూమి ఉన్నవాడు కొన్నిచోట్ల ఎండి చస్తున్నాడు. కొన్నిచోట్ల కాస్త కలిగి ఉన్నాడు. 5 ఎకరాలు అనేది కొలబద్దగా తీసుకోరాదు. ఆర్థిక పరిస్థితి ప్రధానంగా తీసుకోవాలని, ఈవిషయం ఎన్యూమరేషన్‌చేసే సమయంలో దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, ఈ విషయం పరిశీలించడం జరుగుతుంది ప్రస్తుతం ఉన్న వారి విషయంలో మాత్రం గౌరవ సభ్యులందరూ దయచేసి సహకరించి లిస్టు మాత్రం తెప్పించే విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారికి తమ ద్వారా మనవి చేస్తున్నాను. అసలు లిస్టులో మనుష్యులు ఉన్నారో లేదో దయచేసి వారు -కనుక ఫుడ్ కమిటీస్ కొంచెం శ్రద్ధ తీసుకుంటే, కేవలం అధికారుల మీద బాధ్యత పెట్టకుండా వారు కూడా దీని విషయంలో శ్రద్ధ తీసుకున్నట్లు అవుతుంది. ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఫోటో సిస్టంలో కూడా త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పుతూ, 11 వేలు, 16 వేలు కొత్త కార్డులు ఇచ్చారన్నారు. 1, 59, 569 కార్డులను ఇప్పుడు తగ్గించారు. పాత కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇచ్చేటప్పుడు లక్షా 59 వేల మంది అర్హత గల వారు, అనర్హతగల వారుగా ఎవరు నిర్ణయించారు? అక్కడ వాస్తవంగా డీలర్లు తిరిగారు. డీలర్ల చేతిలో పెట్టి అధికారులు వెళ్ళిపోయారు. వాటి పంపిణీ, వాటి మార్పులు, వాటి వ్యవహారం అంతా కూడా డీలర్లు చేశారు. లక్షా 60 వేల మంది కొత్తగా కార్డులు పోగొట్టుకున్నారు. 16 వేల మందికి కొత్తగా ఇచ్చామన్నారు.

మిస్టర్ స్పీకర్ : వెంకటపతిగారు ఫుడ్ కమిటీలో...

శ్రీ పి. వెంకటపతి : అధ్యక్షా, నేనూ ఫుడ్ కమిటీలో మెంబరునే. ఆ ఫుడ్ కమిటీలో వచ్చిన సమస్యలు చర్చకు రావు. ఆ సమస్యలను, లేవనెత్తితే, వాటి చర్చకు సమాధానం చెప్పడానికి అవకాశాలు లేవు. ఆ కలెక్టర్లు మాట్లాడరు. ఆ ఫుడ్ కమిటీలో ఉన్న విషయాలు తేలవు. మా కలెక్టర్లకు ఎన్ని పనులు వున్నాయండి? ఆపనులన్నీ ఎక్కడ చేయమంటారండి అని క్రిందటి సమావేశంలో ఫుడ్ అడ్వయిజరీ కమిటీలో అధికారులు చెప్పారు. ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున క్రాష్ ప్రోగ్రామ్ ద్వారా చేస్తేతప్ప ముఖ్యమంత్రిగారి సమాధానం ద్వారా ఫోటో సిస్టం తెచ్చినా ఏమితెచ్చినా లాభంలేదు ఎన్యుమరేషన్‌చేసి అన్ని కరెక్టుగా ఉన్నాయో లేదో చూడండి? కొన్ని చోట్ల డీలర్లు వార్డు ఒక చోటఉంటే రేషన్‌షాపు మరొకచోట పెడుతున్నారు. వారి అడ్రసులుకూడా లేవు.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, డిస్ట్రిక్టు సోషల్ వెల్ ఫేర్ ఆఫీసరుగారు ఉన్నారు. ఆర్.డి.ఓ గారు ఉన్నారు. పైగా సభ్యులందరూ ఉన్నారు. ఆ విధమైన నిర్లక్ష్య భావన అధికారులు ప్రకటిస్తే రిజల్యూషన్ నాకు పంపమనండి. వారిని ఎక్స్‌ప్లానేషన్ అడగడం జరుగుతుంది ఇది చాలా ముఖ్యమైన విషయం కాబట్టి దీనికి ప్రాధాన్యత నివ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, మీరు లిస్టులు పెడతామన్నారు. లిస్టులు శాసనసభ్యులకు ఇస్తాం అంటున్నారు. ఈ లిస్టులు రాసేంతలో ఎన్యుమరేషన్ చేయవచ్చు. నెల రోజుల్లో మీద క్రాస్ ప్రోగ్రామ్ పెట్టితే ఎవరికి సరి అయిన కార్డు ఉంది ఎవరికి లేదని తెలుస్తుంది. ఎం. ఆర్. ఓ, ఆర్. ఐ ఒక నెల రోజుల్లో ఎంక్వయిరీ చేయమనీ, మీరు చేసిన తరువాత కూడా తప్పు తేలితే మీ పైన ఏక్షన్ తీసుకుంటామని ఆదేశాలు ఇస్తే పని జరుగుతుంది. అందువల్ల అర్హతగల వారికి దొరుకుతాయి. దాని వల్ల డీలర్లకు నష్టం జరుగుతుంది. అధికారులకు డబ్బులు వచ్చేది రాకుండా పోతాయి. ప్రభుత్వానికి నష్టం జరగదు. ప్రభుత్వం ఈ పని చేస్తే మంచిది. లిస్టులు వ్రాయించడం

కూడా చిన్న పని ఏమీ కాదు. అవసరమైతే వారికి సమితి స్టాఫ్ సహాయంగా ఇచ్చి అయినా యీ పని చేయించాలని కోరుతున్నాను. నెలరోజుల్లో ప్రభుత్వం క్రాష్‌ప్రోగ్రామ్ క్రింద చేయవచ్చు అధికారులు నిరాకరించడానికి ప్రధానకారణమేమిటంటే, కింది లెవెల్‌లో కరప్షన్ పోతుందని వారి బాధ. అందువల్ల ఇది లేదని, అది లేదని ఆఫీసర్లు చెప్పుతున్నారు తప్ప ఇది పెద్ద సమస్య కాదు. ఒక ఎం. ఆర్. ఓ కు హార్డిలీ 10 వేల కార్డుల కంటే ఎక్కువగా ఉండవు. 15 రోజులు తీసుకుని చేయడానికి పెద్ద ఇబ్బంది ఉండదు. దయచేసి ఎన్యూమరేషన్ చేయించండి.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, ఎట్లాగూ, మన అసెంబ్లీ అయిన తరువాత ఒక వారం రోజులు గనుక మన గౌరవసభ్యులు కూర్చుంటే, వారు పూనుకుంటే వారే చేస్తే బాగుంటుంది. మళ్ళీ అధికారుల వల్ల దుర్వినియోగం జరుగుతుందని ఆదేశాలు అక్కరలేదు. కాబట్టి వారిని పర్యవేక్షణ చేయమనండి. ఫుడ్ కమిటీలు ఉన్నాయి.

(ఇంటరప్షన్)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, అధికారం శాసన సభ్యులకు లేదు. పాత కార్డులు రద్దనిగాని, కొత్త కార్డులు ఇవ్వమనిగాని చెప్పే అధికారం శాసనసభ్యులకు లేదు. మండల కమిటీలు వెయ్యబోతున్నారు. వీటికి కూడా అధికారం లేదు. వాటికి మీరు కేవలం అడ్వయిజరీ కమిటీలో స్థానం కలిగిస్తున్నారు. వారు ఏమైనా ఇన్ని బియ్యం వస్తున్నాయి ఇన్ని పంపామని లెక్క చెప్పేకాగితాలు చేతికి ఇచ్చి పంపిస్తున్నారు. కాని ఏ ఊరిలో ఎన్ని కార్డులు ఉన్నాయి ? ఎవరికి కరెక్టు కాదని పరిశీలించే అధికారం లేదు. పోనీ కమిటీలకు ఇస్తామంటే నాకు అభ్యంతరంలేదు. కమిటీలు వెయ్యడం అవసరమనుకుంటే, మార్పులు చేయాలనుకుంటే కమిటీలకు అధికారాలు ఇస్తే నాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. వెంకటపతి :- అధ్యక్షా, ప్రభుత్వానికి నష్టం ఏమిటి? ఇబ్బంది ఏమిటి? సూటిగా అడుగు తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, నష్టం విషయంకాదు. ఎన్యూమరేషన్‌లో తప్పు జరిగితే తప్పకుండా చేయవలసిందే. ఆ బాధ్యతను ఫుడ్‌కమిటీలు ఎందుకు స్వీకరించరో అని అడుగుతున్నాను. మీరు రెకమండేషన్స్ ఇవ్వండి ? గివ్ యువర్ రెకమండేషన్స్ టు ది గవర్నమెంటు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : ఫుడ్ అడ్వయిజరీ కమిటీలకు ఆ అధికారాలు లేవు.

శ్రీ ఎన్. టి. రామారావు: అధ్యక్షా, ఈనాడు ప్రజాస్వామ్యంపట్ల మాకు గౌరవం

ఉంది. ప్రజాప్రతినిధులంటే కూడా అర్హులైన వారు ఎవరు లేరు. కావాలంటే అధికారాలు ఇప్పిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, మండల్ లెవెల్ లో కమిటీలకు ఆ అధికారాలు ఇచ్చి ఆర్డర్స్ ఇవ్వండి ? నాకు ఏమీ అభ్యంతరం లేదు.

## re : Telugu Ganga Project.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— తెలుగు గంగ విషయంలో ఒక పూట చర్చించవలసి ఉంది. చాలా ఇంపార్టెంటు అయిన విషయం. సభా సమయం చాలా పోతుంది. దీనికి ఒక పూట సమయం కేటాయించండి? ఎందుకంటే, మొత్తం రాష్ట్రానికి సంబంధించినది. దయచేసి దీనికి ఒక పూట సెషన్ పెట్టడానికి బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో పెట్టండి? ఆ విధంగా చర్చించాలని నా అభిప్రాయం:

(ఇంటరప్షన్)

శ్రీ టి. సీతారామ్ (ఆముదాలవలస) :— అధ్యక్షా, ఇది అతి ప్రధానమైన సమస్య, దీనికి తగిన సమయం కేటాయించాలి. లేక దీన్ని (304) వదిలేసి ఇప్పుడు ఒక గంట లేదా ఒక పూట అయినా సరే సమయం కేటాయించి చర్చ చేస్తే బాగుంటుంది ఇది చాలా ఇంపార్టెంటు అయినది. అనేక రాష్ట్రాలతో కూడుకున్న సమస్య. కనుక సమయాన్ని కేటాయించి మొత్తం అందరికి అవకాశం కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, ఒక గంట సమయాన్ని కేటాయించి దీన్ని చర్చించడానికి ఎలా చేయండి? ఈ సమస్య మళ్ళీ మళ్ళీ రాకుండా ఉండడానికి గౌరవనీయ ముఖ్యమంత్రిగారు సభలో ఉండడం మంచిది. దాన్ని కూడా దృష్టిలో పెట్టుకొనవలసి ఉంటుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, ఇది చాలా కీలకమైన సమస్య. దీని కోసం ప్రత్యేకించి సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు :— ఈ సమస్యను శాసన సభ చర్చించింది.
10-30 a.m. ప్రశ్నోత్తరాల సమయంలోనే కాకుండా వేరే సందర్భాలలో వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్య పైన ఏమి తాజా నిర్ణయం తీసుకున్నది ఏమిటి అనేటటువంటి

వార్తలు. విశేషాలు మాకు ఏమీ తెలియవు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపైన చేసిన ప్రయత్నం ఏమిటి? ఢిల్లీ వారు తీసుకున్న చర్యలు ఏమిటి అన్న వివరాలు మా ముందు పెడితే దీని గురించి పూట కాకుండా ఒక గంట చర్చించవచ్చు. చర్చించి మళ్ళా అవసరమైతే అఖిలపక్ష ప్రతినిధి వర్గం ఢిల్లీకి వెళ్ళి కేంద్ర ప్రభుత్వముతో చెప్పవలసిన అవసరం రావచ్చు. ఇది సీరియస్‌గా చర్చించవలసిన సమస్య చర్విత చరణం కాకుండా చర్చించాలి. మా పేర్లు కొంత మందికి లేవు. మీ అనుమతితో అన్ని పార్టీల వారు చర్చించాలి. దీనికి రెండు రోజుల తరవాతయినా ఒక గంట కేటాయిస్తే బాగా ఉంటుందని నా మనవి.

MR. SPEAKER :- Now that all the Memb ers are very serious about having half an hour discussion, certainly, I would permit half an hour or one hour discussion. But, let us first take up the Motion u/r 304 slated for today, so that we save some time in the sub Sequent Discussion.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి :- మేము చాలా రోజులుగా ఈ సమస్య మీద చర్చ జరగాలని కోరుతున్నాము. మేము ఇతర పక్షాలను పాల్గొనవద్దని ఎప్పుడూ చెప్పలేదు. సభ్యులందరూ దీని గురించి ఉత్సాహముగా సంతోషముగా మాట్లాడడానికి ఉన్నారు కాని దీనిని ఇన్ని రోజులు పోస్ట్‌పోన్ చేయడానికి కారణం ఏమిటి అన్నది సభ్యులందరికి తెలియాలి. ఇది 304 క్రింద వచ్చింది కాబట్టి ముందు దీనిని తీసుకుంటే కావాలంటే 3, 4 గంటలు చర్చ దీని మీద జరగనివ్వండి.

శ్రీ టి. సీతారామ్ :- వారి 304 ఎలా చేశారు. మేము కూడా దీని మీద చర్చించే దానికి మా పేర్లు ఏమి ఇందులో రాలేదు. మేము కూడా సమగ్రంగా చర్చించాలి కాబట్టి...

MR. SPEAKER :- Normally for Motion u/r 304 I am giving about 15 minutes to each member. But let us start the item now.

డాక్టర్ వై . ఎస్. రాజశేఖరరెడ్డి :- వారి అభిప్రాయాలు మీరు విన్నారు దీని విషయములో మీ చాంబర్స్‌లో అరడజను సార్లు మాట్లాడిన తరువాత, రెండు మూడు సార్లు చెప్పిన తరువాత ఇది ఈరోజుకు వచ్చింది. తెలుగు దేశం వారిని కాని ఇంకొకరిని కాని మాట్లాడించే విషయములో మాకు ఎటువంటి అభ్యంతరమూ లేదు.

ముందు ఈ రోజు 304 కానివ్వండి, ఇంకో రోజు డిస్కషన్ పెట్టుకుందాము. ఈ తెలుగు గంగ ఒక్కటే కాకుండా అనాదిగా క్షామ పీడిత ప్రాంతముగా ఉన్న రాయల సీమకు సంబంధించిన ఎన్నో సమస్యలు ఉన్నాయి. వాటి గురించి కూడా మాట్లాడాలి. ఈరోజు అర్థ గంటా, గంట అనేది కాకుండా ముందు ఈహౌస్‌లో ఈ304 తీసుకుందుకు. మీరు ఖచ్చితముగా పర్మిషన్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :- నన్ను కూడా మాట్లాడనివ్వండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా,...

మిస్టర్ స్పీకర్ :- మీకు కూడా అవకాశం ఇస్తాము.

శ్రీ నర్రా రాఘవరెడ్డి :- పంచాయితీ రాజ్‌ది ఈ రోజుకు వచ్చింది. ఇది మాట్లాడితే దానిని రేపటికి పెట్టుకోండని అంటే నాకు అభ్యంతరము లేదు.

మిస్టర్ స్పీకర్ :- పదిహేను, పదిహేను నిముషాలు మాట్లాడిన దీనికి రిప్లయి......

శ్రీ నర్రా రాఘవరెడ్డి :- దీనికి న్యాయం జరుగదు. ఈ వేళ మధ్యాహ్నం అయిన తరువాత పెట్టండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- వన్ అవర్ డిస్కషన్ కానివ్వండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :- మీరు చక్కగా చెప్పారు అధ్యక్షా, వారికి కూడా అవకాశం ఇస్తామని అన్నారు. ముందు 304 ని కానివ్వండి. తరువాత వన్ అవర్ తీసుకోండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :- ఇప్పుడు ఇది ప్రధానమైన సమస్య. మీరు అవ్ నవర్ డిస్కషన్‌కి ఎలా చేశారు? అన్ని రాష్ట్రాలకు సంబంధించినది. ప్రతిపక్ష నాయకులు డిస్కషన్ కోరుతున్నారు.

శ్రీ ఎ. నరేంద్ర :- పన్ అవర్ డిస్కషన్ ప్రారంభించండి. ఇదివరలో కన్వర్ట్ చేసి ఎలా చేయండి.

(Interrupton)

SRI K. VIDYADHARA RAO ( Chintalapudi ) :- Sir, whenever half an hour discussion was allowed, the Members were given chance partywise.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- 304 క్రింద 20 మంది సభ్యులు నోటీసు ఇవ్వడం జరిగింది. సభ్యునికి 15 నిముషాలు అంటే మూడు గంటలు అవుతుంది. తరువాత నా ఆన్సర్ సాటిస్‌ఫేక్టరీగా లేదని చర్చను కొనసాగించవచ్చు. సభ్యులు చెప్పినట్లు ఒక దినము 3 గంటలో, 5 గంటలో డిస్కస్ చేద్దాము. అభ్యంతరము లేదు.

SRI P. RAMACHANDARA REDDY ( Sangareddy ) :- I suggest the to the House that now we may take up Motion 304, and for and Discussion on Telugu Ganga, we may sit in the evening if necessary.

MR. SPEAKER :- Today, there is a Cabinet meeting. Let us discuss now and not delayit.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, దీనిని పెద్ద సమస్యగా ముదు చిత్రీకరించడం జరిగింది. ఒక గంటలో చర్చ అయిపోతుంది. దయ చేసి ప్రారంభించండి.

శ్రీ కె. ఎర్రన్‌నాయుడు (హరిశ్చంద్రాపురం :- అధ్యక్షా, ఇప్పుడు జంట నగరాలలో నీటి సమస్య...

(ఇంటరప్షన్స్)

MR. SPEAKER : Today Half an Hour Discussion on may not be possible. Therefore let us take up 304 first.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, కృష్ణా, పెన్నార్ పథకంలోని తూర్పు కాలువ, కాంగ్రెస్ కాలంలోని శ్రీశైలం ఎడమ కాలువ, మద్రాసుకు మంచి నీటి పథకం ఇది ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వంలో తెలుగు గంగ అయింది. ఈ కృష్ణా-పెన్నార్

పథకంలో హెడ్ రెగ్యులేటర్ 70 వేల క్యూసెక్కులుంటే, ఈ రోజు 11 వేల క్యూసెక్కులకి కుదించబడింది. ఆ లోటు 1/3 వంతు వెట్, 2/3 వంతు డ్రై అంటే ఇప్పుడు ఎక్కడా కమిట్ కాలేదు. వంతులు ప్రకారం నీరు ఇస్తామని కుదించారు. ఎప్పుడో 1952 వ సంవత్సరములో కృష్ణమ్మ గలగలలు పారవలసిన మెరక భూములు ఈ రోజుకి మిగులు నీటికి కూడా నోచుకోకుండా ఉండిపోయాయి. ఈ సమస్య ఎలాఉందంటే "పంచపాండవులెందరు అంటే మంచం కోళ్ళలా ముగ్గురనీ, రెండు వేళ్ళు చూపి, బోర్డు మీద ఒకటి వేసి. చెరిపివేసినట్లుగా ఉంది" ఒకప్పుడు 1952 వ సంవత్సరంలోనో ఎప్పుడో రావలసిన ఈ ప్రాజెక్టుకు 30 ఏళ్ళ తరువాత ఈ అఖిలపక్ష కమిటీ 1981 లో కూర్చొని, ఈ పథకానికి 2 లక్షల, 75 వేల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించడానికి ఒక తీర్మానం పాస్ చేశారు. రెజల్యూషన్ చదివి వినిపిస్తాను.

The Representatives of all the Political Parties and the Andhra Pradesh Covernment unanimously agreed that Sri sailam Left Branch canal shall be taken up and the left Branch of Left Bank Canal, which irrigated about 2,75,000 acres in Rayalaseema.

అటువంటిది ఈ రోజు తెలుగు గంగప్రాజెక్టుకి మరి ఆ పుణ్యాంగం ఖాస్తా అయిపోయిన తరువాత మిగులు నీరు కేటాయించారు. దాని గురించి చెప్పాలంటే ఈ ప్రభుత్వమే ప్రాజెక్టు రిపోర్టులో ఏ విధంగా చెప్పారో చూడండి.

మిస్టర్ స్పీకర్ :— మీరు నోటీసు ఇచ్చింది కర్నాటక రాష్ట్ర ఎసెంబ్లీలో చర్చలు జరిగినదానిపై. కనుక దానినే చర్చించుకోవాలి. ఆ విషయమే మాట్లాడాలి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : ఆ విషయమే మాట్లాడుతున్నాను. ప్రారంభం నుండి చెప్పకపోతే ఎట్లా? కర్ణాటక ఎసెంబ్లీలో మిగులు నీరు గురించే చర్చలు జరిగాయి. దాని గురించే మాట్లాడుతాను. తెలుగు గంగకి మిగులు నీరు ఎలాట్ చేశారు కనుక అదేమిటో చెప్పకపోతే ఎట్లా? తెలుగు గంగ రిపోర్టులో మూడవ వాల్యూంలో పేజీ 48లో పేరా 3.1.17లో ఈ రకంగా ఉంది :

"The emphasis is that Andhra Pradesh shall not occupy any right, whatso ever, for claiming furure right based on the

continued usage of surplus water. It is rightly so, what we need is to use the surplus water to the extent available and we shall not claim any right or make clnaim for such utilisation at any time in future.

అని చెప్పారు. అంటే ఇది శాశ్వతం కాని విధాయకంగా లేని నీరు. 49వ పేజీలో ఆ నీటిని ఉపయోగించి ఏ విధంగా పారిస్తుంది అంటే రాయలసీమలోని మెరక పొలాలకు నీరు లేనప్పుడు

"To adopt tha system of surplus rotation would secure the benefit of irrigation to as much area as possible. By this sy-stem, perhaps the farmer my lose some crops also."

అంటే మిగులు నీరు ఇస్తున్నాము, దీని మీద హక్కు లేదు. ఉత్తరోత్తరా హక్కు కోసం, సముద్రానికి నీరు తరలించబడుతుంది కనుక ఆ నీరునే వాడుకుంటాము. ఆ నీరు ఎక్కడైనా ప్రాజెక్టుల నిలువ చేసుకొని, నీరు ఉంటేనే రైతులు పంటలు వేసుకుంటారు, అంటే, రొటేషన్ పద్ధతిలో పంట వేసుకోవడానికి నీరు ఇస్తామంటే, ఇది న్యాయమేనా? ఇటువంటి నీరు ప్రాజెక్టుకి కేటాయించడం ఏ మాత్రం న్యాయంగా లేదు. ఒకప్పుడు ఎస్యూర్డ్ వాటర్, ఎలొకేటెడ్ వాటర్ ఇవ్వవలసి, ఎప్పుడో ఈ సిద్ధేశ్వరం ప్రాజెక్టులో కంప్లీట్ కావలసింది, ఈ రోజుకి పూర్తి కాకుండా ఉంది. తెలుగు వారు ఒకే రాష్ట్రంలో ఉండాలని రాయలసీమ వారు త్యాగం చేసినందుకు, రాయలసీమకు దక్కేది మిగులునీరే. కనీసం పని అయినా సక్రమంగా జరుగుతుందా అంటే అదీ లేదు. వెనుక ప్రక్క ప-పలప రిజర్వాయరు మెడ్రాస్ కాలువ పని శరవేగంగా సాగుతోంది. తలపట్టుప హెడ్‌రెగ్యులేటర్ అయిపోయింది. మిట్టకందాళ డీప్‌కట్ జరుగుతోంది. మా అనుమానం ఏమంటే మిట్ట కందాళ డీప్‌కట్, బనకచర్ల రెగ్యులేటర్, పూర్తి అయిన తరువాత అందుకో నీరు వదిలి, Tailendor కందలేరు రిజర్వాయరుకి, అక్కడనుండి మద్రాసుకి తరలిస్తారు కానీ, రాయలసీమకి న్యాయం జరగదు. బడ్జెటులో కేటాయించిన నిధులు చాలా తక్కువట్లు చెబుతున్నారు. కందలేరు, సోమశిల రిజర్వాయరు, Tailend మీద ఖర్చు చేస్తున్న నిధులు, మిట్టకందాళ డిప్‌కట్ రెగ్యులేటర్‌కి ఖర్చు చేస్తున్న నిధులు చాలా ఎక్కువగా ఉన్నాయి. రాయలసీమ ఇర్రిగేషన్ సౌకర్యం కోసం, ఎడమ కాలువ-రాయలసీమ ఇర్రిగేషన్ కంపోనెంట్ కోసం నిధులు నామ మాత్రంగా ఖర్చు చేస్తున్నారు అంటే నీరు ప్రవహించడానికి మాత్రం ఈ ప్లాన్ ఉపయోగించారు. అనే విషయం ఖచ్చితంగా అర్థం అవుతున్నది. ఇది రు. 800 కోట్ల బడ్జెటు. ఎస్కలేషన్‌తో కలుపుకుంటే రు. 200 కోట్లు యింకా పెరుగుతుంది. అటువంటి దానికి నామమాత్రంగా నిధులు కేటాయించారు. "కొద్దేరువి, నావి కలిపి 12 జతల ఎడ్లు-నాది ఒక ఎద్దు, కద్దేరువి 11 జతల

ఒక పెద్ద, అన్యాయంగా ఉంది మెద్రాసు డబ్బు, మన డబ్బుకలిపి రు. 75 కోట్లు చెబుతున్నారు. రాయలసీమ ఇరిగేషన్ కోసం ఖర్చు చేసేది మనది ఎంత డబ్బో చెప్పడం లేదు. ఆకాశం బ్రద్దలు అయినా తెలుగుగంగ అమలుచేయడం జరుగుతుందని చెప్పిన ఈ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేక సి.పి.డబ్లు.డి. క్లియరెన్సు రాలేదంటున్నారు. నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఇంతకు ముందు ప్రాజెక్టులు అలాగే కట్టారా? నాగార్జునసాగర్ క్రెస్ట్‌గేట్లు పెట్టేటప్పుడు వచ్చింది. వంశధారకి నిధులు కేటాయించేటప్పుడు, పర్మిషన్ వచ్చిందా? ప్రకాశం బ్యారేజీకి ముందే పర్మిషన్ వచ్చిందా? కాకు డావే అసెంబ్లీ చేపట్టినప్పుడు, ఈరోజు తెలుగు గంగకి సి.పి డబ్లు.డి. పర్మిషన్ రాలేదని అనడం న్యాయమా? అదే రకంగా ఈ ప్రాజెక్టుకి మిగులు నీరు కేటాయించకుండా 1981లో ఉన్న డెసిషన్ ప్రకారంగా ఎస్యూర్డ్ వాటర్ ఎందుకు కేటాయించరు? గోదావరి డెసిషన్ ప్రకారం, ఎస్యూర్డ్ వాటర్ కేటాయించి ఉండవలసింది. ఆ రకంగా చేస్తే, సి.పి డబ్లు.డి. పర్మిషన్ వచ్చేది. అటువంటిది ఎందుకు కేటాయించలేదు? దానికి మన వాడు పంపించిన బచావత్ ట్రిబ్యునల్‌లోనే క్లాజ్ 15 లో

"Nothing in the order of Tribunal shall impair the right, power or authority of any State to regulate within its boundaries the use of water, or to enjoy the benefit of water within the State in a manner not inconsistent with the order of this Tribunal".

అని చెప్పారు అధ్యక్షా. అంటే మనం ఇంటెన్సిటీ ఆఫ్ ఇరిగేషన్ అయితేనేమి మోడరనైజేషనయితేనేమి చేసుకొని కాలువలను, మిగిలిన నీటిని రాయలసీమకు, వెనుకబడిన ప్రాంతాలకు కానీ తరలించేందుకు బచావత్ ట్రిబ్యునల్ క్లాజ్ 15లో క్లియరెన్సు ఇచ్చింది. పార్లమెంటులో శంకరానంద్ గారు చెప్పారు-మీరు మీ ప్రాజెక్టులో నీటిని మోడరనైజ్ చేసుకొని, ఇంటెన్సిటీ ఆఫ్ ఇరిగేషన్ తగ్గించుకుని కెనాల్స్ నుంచీ నీటిని తరలించుకొని, ప్రాజెక్టు రిపోర్టు పంపించమని చెప్పారు. కర్నాటక అసెంబ్లీలో దేవేగౌడ్ గారు ఆంధ్ర రాష్ట్రి ప్రత్యేక దేశం అయినప్పుడు మాత్రమే సర్ప్లస్ వాటర్‌ను వాడుకుంటుంది అంటున్నారు. ఇటువంటి చిక్కు సమస్యలు లేకుండా ఈ క్లాజ్ 15లో ఉంది ఇతర ప్రాంతాల నుంచీ నీరు తరలించవలసిన అవసరంలేదు. 2746 టి.ఎం.సిల వాటర్ లభ్యం అవుతుంది. ఒక ఆరుతడి పంటకు ఇస్తామని చెప్పినప్పుడు మనకు నీరు కావలసినంత లభ్యం అవుతుంది. అటువంటిది మనం సర్‌ప్లస్ వాటర్‌ను అడిగినందువల్ల ఈ రోజు కర్నాటక ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వం మళ్లీ సర్‌ప్లస్ వాటర్‌లో భాగం కావాలని అడుగుతున్నారు. మనకు పూరికే వస్తున్న ఈసర్‌ప్లస్ వాటర్‌ను కర్నాటక, మహారాష్ట్రలకు భాగం ఇచ్చే బదులు, ఒక్క ఆరుతడి పంటకు మాత్రమే నీరు ఇస్తాము అని

చెప్పి, 2146 టి.ఎం.సి వాటర్ తరలించి అస్యూర్డ్ వాటర్ ఇచ్చినప్పుడు, 75 శాతం డిపెండబుల్ ప్రకారం, మనకు కేటాయించిన నదీ జలాల నుంచీ నీరు ఇచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట్సు అన్ని క్లియర్ అవుతాయి. మనకు వచ్చే 800 టి.ఎం.సి సర్ప్లస్ కర్నాటక, మహారాష్ట్రలకు ఇవ్వాలసిన అవసరం ఉండదు. కాబట్టి ఇప్పుడయినా మనకు కేటాయించిన నీటిలో నుంచీ ఈ ప్రాజెక్టుకు నీరు కేటాయిస్తారా ? ఆకాశం బ్రద్దలయినా 5 సంవత్సరముల లోపు తెలుగుగంగ ప్రాజెక్టు కంప్లీట్ చేస్తామన్నారు రు. 800 కోట్లు అవుతుంది కాబట్టి, సంవత్సరానికి రు. 200 కోట్లు నిధులలో ఇస్తామన్న హామీని అస్యూర్డ్ వాటర్ కేటాయిస్తామన్నా హామీని, రాయలసీమకు ఈ పథకం తయారయిన తరువాతనే మద్రాసుకు నీరు ఇస్తారనే హామీని కోరుతూ. నా ఈ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, ఇక్కడ నాకు అర్థం కాని సమస్య ఒకటి ఉంది. కర్నాటక గవర్నమెంటు ఈ ప్రాజెక్టుకు ఎందుకు అభ్యంతరం చెబుతున్నదీ, దేవే గౌడ గారు అసెంబ్లీలో ఎందుకు చెబుతున్నారో, దానిని గమనించవలసిన అవసరం ఉంది. అక్కడ వీరప్ప మొయిలీ గారు కాంగ్రెసు పక్షాన మొదటిగా అసెంబ్లీలో లేవనెత్తి, ఈ గౌడకు కారకులయ్యారు. నాకు అర్థం కాని అంశం వారు వదలి పెట్టిన నీరు ఇక్కడికి వస్తుంది, వారు వదలి పెట్టుకుంటే వారి పట్టలు తెంపుకుని నీరు తెచ్చుకొనే సమస్య లేనే లేదు. దీనిని వాడుకునే హక్కు మనకు ఉందని బచావత్ కమీషన్ చెప్పింది. మనం ప్రాజెక్టు కట్టుకునే విషయంలో కర్నాటకకు ఎందుకు అభ్యంతరం అవుతున్నదో అర్థం కాకుండా ఉంది. ఇది ఏ విధంగానూ కర్నాటక ప్రయోజనాలకు దెబ్బ కొట్టే ప్రాజెక్టుగా మనది ఉండబోవడం లేదు. నిజంగా, న్యాయంగా చెప్పాలంటే కర్నాటక ప్రాజెక్టులు మనకు చూపించి కట్టుకోవలసిన అవసరం ఉంటుంది. ఎందుకంటే మన ప్రాజెక్టులు దాని వల్ల దెబ్బ తింటాయి. కాని, మన ప్రాజెక్టుల వల్ల కర్నాటకకు పోయే నష్టం ఏమీ లేదు. అందుచేత కర్నాటక ఎలాంటి అనుమానం పడవలసిన అవసరం లేదు అనేది స్పష్టం అవుతున్న అంశం. రెండవ విషయం. మైసూరా రెడ్డిగారు చెప్పారు. 2 లక్షల 75 వేల ఎకరాలకు ఎడమ బ్రాంచ్ కెనాల్ ద్వారా ఆల్ పార్టీ ఒప్పందంలో నిర్ణయించబడింది అని అన్నారు. నిజమే. దాని ప్రకారమే 2లక్షల 65 వేల ఎకరాలకు తీసుకున్నారు. ఈ వృథా నీరు ప్రస్తుతం ఎవైలబుల్‌గా ఉంది. దానిని పెట్టుకుని ఉత్తరోత్రా పోలవరం ప్రాజెక్టు కట్టుకొని, పోలవరం ప్రాజెక్టునుంచి కృష్ణా డెల్టాకు మళ్ళించి ఆ తరువాత పులిచింతల నిర్మించుకుందే ఆ రకంగా ఈ మిగిలిన నీరును కూడా వాడుకోగలుగుతాము. లేని సమస్యలను సృష్టించుకొని, గందరగోళాన్ని మనకు మనం సృష్టించుకొన్నట్టుగా ఉంది. మైసూరా రెడ్డి గారు చెబుతున్నారు, వాదు చెబుతుంటే ఆ వాదన వింటుంటే నాకు ఒకటి అనిపిస్తున్నది. ఒకడు తల్లిదండ్రులను హత్య చేసాడు హత్య చేసి

కోర్టుకు పోయినప్పుడు, కేసువిచారణచేసి జడ్జిగారు తీర్పు వేసేటప్పుడు ఏదో తల్లిదండ్రి లేనివాడని కాపాడండిబాబా అన్నాడట. అలాఉంది. 30సంవత్సరముల నుండీకృష్ణా పెన్నా నుంచి ఈ రోజు వరకూ రాయలసీమకు అన్యాయం చేసింది ఎవరు? నీరు రాకుండాచేసింది ఎవరు? దోషులు ఎవరు? ఆ దోషులే దొంగ దొంగ అని అరచి నట్లుగా ఉంది ఇక్కడి వ్యవహారం చూస్తుంటే. మరొక వైపున ఈ కాంగ్రెసు ప్రభుత్వాలే దీనికి పూర్తిగా ఈ అసమానతకు ప్రధాన కారణం. రాయలసీమలకే కాక, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలన్నిటికి ప్రధాన బాధ్యత వహించవలసింది వారే. కానీ వారే ఈ రోజు ఎలుగెత్తి తిరిగి ప్రాంతీయ విభేధాలు లేవదీయడం అనేది దుర్మార్గం అని నేను చెప్పదలచుకున్నాను. వారు చెబుతున్నారు నీటి ఎలోకేషన్ గురించి. మేము కూడా కరువుతోటి అలమ టిస్తున్నా, నల్గొండ జిల్లా, తెలంగాణా కరువుతో అలమటిస్తున్నా కోరుతున్నది ఒక్కటే. రాష్ట్రంలో వెనుకబడిన, కరువుకు గురవుతున్న అన్ని ప్రాంతాలకు 10 శాతం బడ్జెటును కేటాయించవలసిన అవసరం గురించి నేను కోరుతున్నాను. కానీ మేము రాయలసీమకు అన్యాయం జరగాలని కోరడం లేదు. రాయలసీమకు అన్యాయం జరగాలని చేసిందిమీరు. ఎందుకంటే రావాలని తెలుగు గంగకు అడ్డం కల్పిస్తున్నది మీరు. మహారాష్ట్ర ముఖ్య మంత్రిని పిలిపించి అడ్డం చెప్పించింది మీరు. కర్నాటక అసెంబ్లీలో మొయిలీ ఈ సమస్యను లేవనెత్తి ఆ ప్రభుత్వం చేత అడ్డం చెప్పించింది మీరు. కేంద్ర ప్రభుత్వం సామరస్యంతో మెలగకుండా వివాదాలను సృష్టించింది. తమిళనాడు ప్రభుత్వం కాంగ్రెసుతో చెలిమిగా ఉంటూ డబ్బు ఇవ్వకుండా, పని జరగకుండా ఆపుచేయించింది మీరే. ఇన్ని వివాదాలు, అడ్డంకులు కల్పించి మరొకవైపున పని జరగలేదని రచ్చకెక్కే కార్యక్రమం చాలా విచారకరంగా ఉంది. ఇప్పటికయినా మేము చెబుతున్నది ఒక్కటే తెలుగుగంగ ప్రాజెక్టు క్లియరెన్స్ తెచ్చుకుందాము. కేంద్రం క్లియరెన్స్ తెచ్చుకుందాము. అందరమూ కలసి రాష్ట్రాభివృద్ధి కొరకు ఆఖరికి ప్రజా రుణం తీసుకుని అయినా ఈ ప్రాజెక్టును సమగ్రంగా పూర్తి చేసుకొనేలా చూడాలి. ఈ విధంగా తగాదా పడడం ద్వారా పూర్తి కాదు అని మాత్రం చెప్పదలచుకున్నాను. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం మనకు చేతిలో నూకలు పెట్టి తుక్కులను పిలిచి పెట్టిన పద్ధతిగా ఏదయితే అనుసరిస్తున్నదో అది కేవలం ఆంధ్రప్రదేశ్ మీద ప్రేమతో కాదు.

కోచ్ ఫ్యాక్టరీ అయినా ఈ వాళ ఏ సౌభాగ్యంతో మాట్లాడకుండా ఊరుకొని
11-00 a.m. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగే అన్యాయాలన్నిటిని సహించుకు టూ వస్తే పరిస్థితి ఏ మాత్రం సవ్యమైంది కాదు. రాయలసీమకు అన్యాయం జరగాలని ఎవరూ కోరడంలేదు. రాయలసీమకు న్యాయం జరగాల్సిందే. దీని ద్వారా న్యాయం జరగడానికి ఏ మేరకు సాధ్యం అవుతుందో ఆ మేరకు జరగాలనే అందరూ కూడా వాంఛిస్తున్నారు. ఆ విధంగా అఖిలపక్ష సమావేశంలో నిర్ణయం జరిగింది. వెనుకబడ్డ ప్రాంతాలు, కరువుకు గురి

అయిన ప్రాంతాలు మహబూబ్‌నగర్, నల్గొండ తదితర రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఆ ప్రాంతాలు వున్నవో వాటన్నిటిని కూడా తీసుకొని బడ్జెట్‌లో 10శాతం కేటాయించి రాయలసీమతో పాటు అన్నిటిని అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే తెలుగు గంగ క్లియరెన్స్‌కు కర్నాటక అడ్డము పెట్టడం ఏ మాత్రం సబబైనది కాదని మనవి చేయదలచుకున్నాను. అలాగే సింగూరు ప్రాజెక్ట్ మనం పెట్టుకొన్నాము. పైగా లిఫ్ట్ ఇరిగేషన్ మనకు చెప్పారు. చెప్పినప్పుడు మనం ఏమీ అభ్యంతరం చెప్పడం లేదు. మనం ఏమీ గొడవ చేయడం లేదు. మంచి నీరు రాకుండా పోతున్నా కూడా నీరు వాడుకునే మనం ప్రయత్నం చేసుకున్నాము. అదే విధంగా నీరు వాడుకోడానికి కేంద్రం ఆక్షేపణ ఎందుకు వుండవలయునో నాకు అర్థం కావడంలేదు.

( కాంగ్రెస్ పక్షంవారి వైపు నుంచి కొందరు లేచి ఇతను అనవసరంగా, రాజకీయంగా మాట్లాడుతున్నారని గట్టిగా అరిచిరి. )

(ఇంటరప్షన్)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, మనం, మన రాష్ట్ర ప్రజలు, రాష్ట్రంలో వున్న అన్ని రాజకీయ పక్షాలు, రాష్ట్ర ముఖ్యమంత్రితోసహా అత్యంత బాధ్యతతో వ్యవహరిస్తూ ఈ సమస్యకు చాలా త్వరితంగా పరిష్కారం సాధించుకోవాలనీ ప్రయత్నిస్తున్న సందర్భం ఇది, ఇది ఏ పరిస్థితిలో కూడ ఈ నాడు రాజకీయాలకు ముడి పెట్టి రాజకీయ అభిప్రాయ భేదాలకు స్థానం కల్పించి ఈ సమస్యపైన మనం వ్యవహరిస్తే మరింత జాప్యం చేయడం అవుతుంది. తుదకు తెలుగుగంగ ప్రాజెక్టుకు కేంద్ర ఆమోదం లభించడం దుస్సాధ్యం అయ్యే ప్రమాదాలు కూడ ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు కాబట్టి ఈ దశలో మా పార్టీ వైఖరిని స్పష్టంగా మనవిచేయదలచుకొన్నాను. ఈ శాసన సభలో, ఆంధ్రప్రదేశ్‌లో వున్న అన్ని రాజకీయ పక్షాల వారు కాంగ్రెస్ పార్టీతో సహా ఎవరు ప్రశ్న వేసినప్పటికి, ఎవరు వాదించినప్పటికిన్ని, ఎవరి వాదనలో ఏ లోటు పాటులు వున్నప్పటికిన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి, ఆమోదించి కేంద్రానికి పంపించిన పథకాన్ని కేంద్రం అతి త్వరలో ఏ మాత్రం జాప్యం చేయకుండా ఆమోదముద్ర వేసి మన రాష్ట్రం యొక్క గౌరవాన్ని మన రాష్ట్ర ప్రజలు యొక్క అభిమానాన్ని నిలబెట్టి మన ప్రజాస్వామ్యం తప్ప ఏ మాత్రం జాప్యం చేయడం క్షంతవ్యం కాదని నిర్ద్వంద్వంగా ఏక కంఠముతో అందరు కూడ ప్రకటించవలసిన సందర్భం ఇది. ఈ నాడు మనకు నీరు వస్తున్నదంటే తెలుగు గంగ ప్రాజెక్టును రూపొందించిన మన ఆ నీళ్లు ఇదేది సర్‌ప్లస్ వాటర్ అని, ఇది పనికిరాని నీరనే పద్ధతిలో లేదు. మనకు నీరు వున్న పరిస్థితిని చర్చించుకొందాము. గడచిన కొద్ది చరిత్రలో అనేక గొడవలు జరిగిపోతున్నాయి తిరిగి చరిత్రను తిరగదోడడం, పునరావృతం చేయడం చారిత్రాత్మకంగా దుస్సాధ్యం. అసాధ్యం. నిజం

గానే ఆ నాడు శ్రీ బాగ్ ఒడంబడికలో మనం రాయలసీమను రతనాలసీమగా చేయడానికి కృష్ణా నీటిని మొట్టమొదటనే అటు మళ్ళించడానికి నిర్ణయాలు జరిగాయి. ఆమోదాలు జరిగినాయి, ఒప్పందాలు జరిగినాయి. వాగ్దాన భంగాలు కూడ జరిగినాయి. ఎవరు కారకులు, ఎవరు బాధ్యులని చరిత్రలో 40 సంవత్సరాలు, 50 సంవత్సరాల తరువాత చర్చించి ఒకరిపైన ఒకరు వాదోపవాదాలు వేసుకొంటే ఎవరుకూడ సమాధానాలు చెప్పుకోలేము. అనేకమంది మంత్రులు వున్నారు. మహామహులున్నారు. తెలుగుదేశం నిన్న వచ్చిన పార్టీ అంతకు ముందు అనేక పార్టీలు వున్నాయి. పార్టీలు ఫిరాయించిన వారున్నారు. ఇంకా ఎన్నెన్నో వున్నాయి. అది చర్చించిన మన కార్యక్రమానికి, మన కర్తవ్యానికి నష్టం కలుగుతుంది కాబట్టి నేను ఆ చర్చలోకి పోవద్దని నిర్ణయించుకొన్నాను. మిత్రులందరికీ అదే మనవి చేస్తున్నాను. మనం అలాంటి రాజకీయ చరిత్రలోకి పోయి ఈ నాటి బాధ్యతలను తక్కువ అంచనాతో చూడడం సరైనది కాదు. పోలవరం ప్రాజెక్టు వచ్చిన తరువాత తప్పకుండా నీటిని సాధిస్తాము. ఈ నాడు రాయలసీమకు ఏ నీరు కేటాయించుకున్నామో - చర్చ కొరకు అంటున్నారు. నీరు సర్‌ప్లస్ ఏమాత్రం కాదు. కృష్ణా నీరు. శుభ్రంగా పంటలు పండించేనీరు. నీటిలో లోటు ఏమీ లేదు. కాని వాదన కొరకు సర్‌ప్లస్ వాటరు అనుకోవద్దు. మన వాదన అక్కడ నెగ్గడానికి వీలు లేదు. వాదిస్తున్నాము. కర్నాటకకు, మహారాష్ట్రకు ఏ సమస్య లేదు. సర్‌ప్లస్ వాటరు వుందని బచావత్ తీర్మానంలో వుంది. ఆ నీటిని మనం చూపిస్తున్నాం. అందు కొరకు మనకు ఏలాంటి టెక్నికల్‌గా అభ్యంతరం లేదు. ఆటంకాలు వేయడానికి ఆస్కారం లేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఇంత కాలం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన తరువాత మరింత కాలం ఆలస్యం చేయడం అప్పుడప్పుడు మహారాష్ట్రనో, కర్నాటకనో వారు వాదన చేస్తూవుంటే ఆలోచిస్తామని చెప్పడం ఇది రాష్ట్ర, కేంద్ర సంబంధాల యొక్క పద్ధతి కూడా సరైనది కాదు. రాష్ట్ర ప్రభుత్వాలంటే కేవలం మునిసిపాలిటీలా, పంచాయతీలా? ఈ శాసన సభ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ సర్వసత్తా హక్కులు కలది. కొంత పరిధిలో కాకపోతే ఫెడరల్ సిస్టంలో వున్నాము. కాగా రాష్ట్రానికి, కేంద్రానికి, వుండే కొన్ని సంబధాలలో క్లియరెన్సు మాత్రం అవసరం. క్లియరెన్సుకు అవసరమైన టెక్నికల్ డేటా యిచ్చిన తరువాత దానికి సంబంధించిన ఆర్థిక బరువు బాధ్యతలు మోసే సత్తా రాష్ట్రానికి వున్నప్పుడు కేంద్రం వారు క్లియరెన్సు ఇవ్వడానికి ఇంత ఆలస్యం చేయడం నిజంగా మన రాష్ట్ర పట్ల సవతి తల్లి చూపు చూడటమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను నిజంగా రాజ్యాంగ బద్ధంగా కేంద్రం అధికారాన్ని అంతా హస్తగతం చేసుకోవడం, అంత తాత్సారం చేయడం ఈ రాష్ట్ర ఆరు కోట్ల ప్రజల పట్ల వారు అభిమానాన్ని చూపించడం కాదని మనవి చేస్తున్నాను. కాబట్టి ఇలాంటి దశలో ఒకే ఒక కర్తవ్యం వున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వున్న ఇతర ప్రతిపక్ష పార్టీలు, అన్ని పార్టీలు, అఖిలపక్షం ప్రాతినిధ్యం ముఖ్యమంత్రిగారి నాయకత్వంలోనే ఢిల్లీకి వెళ్ళి

అక్కడ వున్న మంత్రులందరిని, ముఖ్యులను కలిసి దీని పైన ఏదో ఒకటి చేసుకోక పోతే మన రాష్ట్రం ఇంకా అభివృద్ధి కార్యక్రమాంలో వెనుకబడుతుంది. అన్నిటికంటే మొదటి ప్రాధాన్యత ఈ నాడు తెలుగు గంగ ప్రాజెక్ట్‌కు వుంది. అనేక ప్రాజెక్టులు తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతంలో వున్నాయి. అనేక ప్రాజెక్టులు తల పెట్టుకున్నాము. అనేక వాటికి క్లియరెన్స్ రాలేదు. అనేకం రూపొందించుకోలేదు. తెలుగుగంగ నీరు మద్రాసుకు ఇవ్వడం అనేది మన రాష్ట్రంలో వస్తే అది ఒక చిన్న విషయమే కాని తెలుగు ప్రాంతమయిన రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయ డానికి ఇతర ప్రాజెక్టులతో పాటు తెలుగంగ ప్రాజెక్టు అత్యంత ప్రధానమైనది. కాబట్టి తెలుగుగంగ ప్రాజెక్టులకు కేంద్రం అనతి కాలంలో క్లియరెన్స్ ఇవ్వాలని రాజకీయంగా మనం అంతా ఢిల్లీకి వెళ్ళి కేంద్ర ప్రభుత్వంతో కూర్చుని తొందరగా క్లియరెన్స్ తీసుకొని కార్యక్రమాలు ముందుకు నడపాలి. ఈ నాడు కేవలం మద్రాసుకు మంచినీటి కొరకు హెడ్‌వర్క్స్ కేటాయించే సందర్భంలోనే డబ్బు ఖర్చు పెడుతున్నారు, రాయలసీమలో నీటిపారుదలకు, ఇరిగేషన్‌కు సంబంధించిన కార్యక్రమాల మీద డబ్బు సరిగా ఖర్చు పెట్టడం లేదనే విమర్శకు తావు లేకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం తాము ఖర్చు పెట్టే డబ్బును తప్పకుండా డామాషా ప్రకారం కానీ మిగతా ఇరిగేషన్ కార్యక్రమాలపైన కానీ కాలువలు త్రవ్వించే సమస్యపైన శ్రద్ధ వహించి ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాలన్నిటిలో కూడా వారికి ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మనందరి ముందు కర్తవ్యం కేంద్రం పైన తగు ఒత్తిడి తీసుకవచ్చి ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకం లేకుండా క్లియరెన్స్ సాధించుకోవడం తప్ప మరొక మార్గము లేదు. ఇందులో పార్టీ రాజకీయాలకు ప్రమేయం లేకుండా సమైక్యంగా మనం పూనుకోవాలని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దీనిని గురించి ఇంకా జాప్యం చేయకుండా చొరవ తీసుకుని కేంద్రంపైన ఒత్తిడి తీసుకవచ్చి కార్యక్రమాలు చేసు కోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఈ తెలుగు గంగ సమస్య చాలా సున్నితమైన సమస్య. ఈనాడు తెలుగుగంగ సమస్యను చిక్కు ఏదయినా వున్నదను కుంటే అది కేవలం కేంద్రమంత్రి గారు శంకరానందుడే తప్ప వేరే ఇంకేమీ చిక్కులేదు మొన్న పార్లమెంటులో వచ్చిన చర్చకు - దురదృష్టవశాత్తూ మన తెలుగుదేశం సభ్యులు సరియైన సమాధానం చెప్పలేకపోవడం వలన యీ సమస్య మరింత జటిలమైనది తప్ప అసలు యిందులో పెద్దగా సమస్య వున్నదని నేను అనుకోవడం లేదు.

అధ్యక్షా: ఈనాడు ఆదిశంకరుని అద్వైత సిద్ధాంతాన్నయినా అర్థం చేసుకోవచ్చు గాని, యీ కాంగ్రెసు మంత్రి శంకరానందుని సిద్ధాంతం మాత్రం అర్థం చేసుకోలేక

పోతున్నాం. అతను మొన్న పార్లమెంటులో మాట్లాడిన తీరు చూస్తే అసలు ఏమిటంటు న్నాడంటే, పెండింగ్ ది క్లియరెన్స్ ఆఫ్ ది తెలుగు గంగ స్కీమ్ ఈ రాష్ట్రంలోవున్న నదీజలాలన్నీ పునర్విభజించి, రాయలసీమకు నీళ్ళు యివ్వరాదని అని రాష్ట్రంలో చిచ్చు పెట్టే మాట మాట్లాడడం జరిగింది. అది సహించవలసిన విషయం కాదు. అసలు ఆయన యీ ప్రాబ్లెం విషయంలో తన మైండ్ అప్లయి చేశారా? అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నాను. కేవలం యీనాడు రాష్ట్రంలో చిచ్చు పెట్టడానికి అట్లా మాట్లాడడం తప్ప యీ సమస్యను పరిష్కరించాలని కాంగ్రెసు నాయకులు ఏ మాత్రం ఆలోచించడం లేదు. అంతేకాదు, ఈనాడు రాయలసీమలో నీరు లేదు. రైతులు చాలా కష్టపడుతున్నారు. రాయలసీమ రైతు కన్నీరు త్రాగడానిక్కూడా కన్నీరు కూడా కరువైంది. ఇటువంటి జటిల సమస్య పరిష్కారం విషయంలో నేను సూటిగా కాంగ్రెసు సోదరులను, ముఖ్యంగా మైసూరారెడ్డి, రాజశేఖర్ రెడ్డి గార్లకు ఒకటి అడుగుతున్నాను - యీనాడు తెలుగుగంగ క్లియరెన్సు కొరకు కేంద్ర ప్రభుత్వంతో పోరాడడం కోసం పార్లమెంటు ముందు ధర్నా చెయ్యడానికి మేం సిద్ధంగా వున్నాం, మీరు దానికి తయారవుతారా? అని నేను వారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను, మీరు తయారు కాకుండా, కేవలం విమర్శిస్తూ, రాయలసీమ సమస్య పరిష్కారం కాకుండా, దానిని వక్రంగా చిత్రీకరించడం తగదని నేను మీద్వారా, సవినయంగా వారికి మనవిచేస్తున్నాను.

ఈ ప్రాజెక్టు గురించి కేవలం యీనాడు తెలుగు దేశమో, కాంగ్రెసు పార్టీయో వారు మాత్రమే ఆలోచిస్తున్నది కాదు, వంద సంవత్సరాల క్రిందట విదేశీయులే- ముఖ్యంగా సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడులాంటి వాళ్ళు యీ ఆలోచన చెయ్యడం జరిగింది. కృష్ణా - పెన్నార్ కలపడానికి అప్పుడే ఆలోచన జరిగింది. ఈనాడు ఏదైతే తెలుగుగంగ ప్రవహించే మార్గంలో మూడు రిజర్వాయర్ల గురించి ఆలోచి స్తున్నామో యీ మూడు రిజర్వాయర్లు కూడా-వరద నీటిని ఏవిధంగా ఆపుటని, దానిని ఏవిధంగా వుపయోగించుకు-దామనే సదుద్దేశంలో యీ మూడు రిజర్వాయర్ల అని మనం అనుకుంటున్నామో, వీటిని వరద నీటితో కట్టుకుంటామని మనం చెప్పినప్పుడు, అసలు వరద నీరు ఎక్కడుంది? అని ప్రశ్నించడం కూడా జరిగింది. కృష్ణ నీటిని మనం వాడుకోవడంలోగాని, వరద నీటిని వాడుకుంటామని, అన్నప్పుడుగాని కర్ణాటకలోని కాంగ్రెస్ సభ్యులకు అబ్జెక్షన్ ఫుండడానికి వీల్లేదు. కర్నాటక కాంగ్రెసు సభ్యుడు పార్లమెంటులో మాట్లాడుతూ - మాకు నీళ్ళు లేకపోయినా పర్వాలేదు, కాని, మా పిల్లలకు కూడా నీళ్ళు లేకుండా చేస్తే మాత్రం సహించమనివారు అనడం జరిగింది. అసలు యీ సర్ప్లస్ వాటర్‌ను అక్కడికి ఏవిధంగా పంప్ చేస్తారు? వారి ఆర్గుమెంటు అర్థం కావడం లేదు. కర్ణాటక కాచ్‌మెంటు ఏరియాలోగాని, కర్ణాటకలో పారే కృష్ణ నీటిబొట్టుగాని, అదే నీటిబొట్టు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవహిస్తుందంటే-అది పిచ్చి ఆలోచన తప్ప యింకొకటి కాదు, అది సరియైన ఆలోచన కాదు. తెలుగుగంగ క్లియరెన్స్ కొరకు ప్రయత్నించే

సందర్భంలో మేము ముఖ్యమంత్రిగారిని కూడా ప్రశ్నించడం జరిగింది, 1984 ఏప్రిల్‌లోనే, ఎప్పుడయితే కర్ణాటక ప్రభుత్వం యీ తెలుగుగంగపై అభ్యంతరాలు తెలిపిందో, అప్పుడే ఆ అభ్యంతరాలను మీరు అందరికీ తెలుపకుండా- మీరు ఆ విషయాన్ని దాచిపెట్టారు; అంతేగాకుండా, ఆ తరువాత కూడా మీరు ఒక్కరే యీ ప్రాజక్టును సాధిస్తామనే ఉత్సాహంతో పోతున్నారు. ఉత్సాహం వుండవలసిందే: మేము భారతీయ జనతా పార్టీ తరపున క్లియర్‌గా ఒక సజెషన్ చేశాము: అఖిలపక్ష కమిటీని పెట్టండి, దీనిని చర్చించుకుందాము: అని ముఖ్యమంత్రిగారికి ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అది వారు వినలేదు. ఇప్పటికయినా, అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేసి ఈసమస్య సక్రమ పరిష్కారం కొరకు పిలుకల్పిస్తే బాగుంటుంది. ఈ తెలుగుగంగ విషయమై మనం పార్లమెంటులోను, అసెంబ్లీలోను ఏయిర్ కండిషన్డ్ హాల్సులో వుండి మాట్లాడుతున్నాం; కాని, ఎంతో మంది ఇంజనీర్లు వారి నైపుణ్యంతో యీ తెలుగుగంగ కార్యక్రమాన్ని రూపొందించారు, వేలాది మంది దుమ్ముతో ధూళిలో పని చేస్తున్నారు, కానీ, దీనికి క్లియరెన్సు యివ్వడంలో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి ఆటంకమూ వుండడానికి వీల్లేదు, ఇంక, ఫారెస్టు అంటున్నారు. తెలుగుగంగ కాల్వను ఫారెస్టు బోర్డరుగా త్రవ్వడం జరుగుతున్నది. దీనివలన ఫారెస్టు రక్షింపబడుతుంది తప్ప ఫారెస్టుకు ఎలాంటి నష్టం వాటిల్లదు. కర్నాటక వారికి కూడా అభ్యంతరం వుండవలసిన అవసరం లేదు. చాలా కష్టనష్టాలతో మనమీ ప్రాజెక్టు రూపొందించాలని ఆలోచిస్తున్నాం. కాబట్టి, దీనికి క్లియరెన్సు యివ్వకపోవడంలో కేంద్ర ప్రభుత్వ దుష్టవైఖరి బయటపడుతున్నది తప్ప మరొకటి కాదు. కాబట్టి, మనందరం కలిసి - తెలుగుదేశం, కాంగ్రెసు అనిగాకుండా, అన్ని పార్టీలు కలిసి - ఏకకంఠంతో కేంద్రాన్ని ఒప్పించి, యీ కార్యక్రమం సక్రమంగా అయ్యేట్లు చేసేస్తే రాయలసీమ వరుపు ప్రాంతానికి నీళ్ళు యివ్వడానికి వీలవుతుంది; ఈ సందర్భంలో మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి కూడా నేను మనవిచేస్తున్నాను - యిక ముందు దీని గురించి చర్చ వచ్చినప్పుడు అందరితో చర్చించి ఒక కార్యక్రమం రూపొందించుకుంటే బాగుంటుందని మా పార్టీ తరపున సలహాయిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :- అధ్యక్షా, ఈ తెలుగుగంగ ప్రస్తావన ఎప్పుడు వచ్చినా యిందులో పూర్తిగా రాజకీయ దురభిమానాలు మాత్రమే కనబడుతున్నవని చెప్పడానికి నాకు చాలా విచారంగా వుంది. ఈ తెలుగుగంగ ప్రాజక్టును తెలుగుదేశం వారు—యిది మా ప్రాజెక్టు అని అనుకోవడం; కాంగ్రెసు వారు - యిది మా హయాంలో మేమే యిది ప్రవేశపెట్టామని అనుకోవడం జరుగుతున్నది. అందుకని తెలుగుదేశం వారు యీ ప్రాజెక్టును పూర్తి చేయగూడదు అని కాంగ్రెసు వారి మనసులో వున్నట్లుగా కనబడుతున్నది. కాని. వాస్తవానికి, యీ ప్రాజక్టుకు మన రాష్ట్రానికి అవసరమైన ప్రాజెక్టు;

మన రాష్ట్రంలో వుండే వెనకబడిన ప్రాంతాలకు నీరు అందించడానికి యీ ప్రాజక్టు వుపయోగపడుతుంది. అందుకని యిది మనకు అవసరం అని మనందరం గుర్తించ వలసిన అవసరం ఎంతయినా వున్నదని సభ్యులందరికి నేను మనవిచేస్తున్నాను. ఈ విషయాన్ని గుర్తించకుండా, కేంద్ర ప్రభుత్వం కూడా యీ ప్రభుత్వం చేసిన ప్రతి పాదనలకు క్లియరెన్స్ యివ్వకుండా దీనిని అక్కడనే అట్టిపెట్టి రాష్ట్రంలో తగాదాలు లేవదీస్తూ — అటు మహారాష్ట్ర, యిటు కర్నాటక అందరి మధ్య తగాదాకు అవకాశాలు కల్పిస్తూ యీ ప్రాజెక్టు పూర్తి కావడంలో చాలా జాప్యం చేస్తున్నదనే విషయం మనం దరం గమనించవలసిన అవసరమున్నదని నేను మనవిజేస్తున్నాను.

కేంద్రంలో కాంగ్రెసు వారు పాలిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిగాకుండా జాప్యం జరగడానికి కారణం కాంగ్రెసు పార్టీయేననే భావం మాకందరికీ కలుగుతున్నది. నేను జనతా పార్టీ సభ్యుణ్ణి అయినప్పటికి, కర్నాటకలో హెగ్డేగారు గాని, లేక అక్కడ వుండే ప్రభుత్వం యీ ప్రాజెక్టు నిర్మాణానికి అభ్యంతరం చెబితే — నేను ఒక ఆంధ్రునిగా, నా ఆంధ్ర రాష్ట్రానికి నష్టం ఒడగుతున్నది; సముద్రానికిపోయే నీటిని కూడా వుపయో గించుకోనివ్వకుండా చేస్తున్నారు అనే భావం కలుగుతున్నది. మావారు చేసేపని కూడా సరియైనది కాదు, మనకు న్యాయం చేకూర్చడం లేదనే భావం నాకు కలుగుతున్నది. అం దుకని, మనందరం కలసికట్టుగా మన రాష్ట్ర అభివృద్ధి కొరకు పనిచేసినప్పుడే యీ రాష్ట్రం బాగుపడుతుంది. పార్టీలు మరచిపోయి, అభివృద్ధి కార్యక్రమాల విషయం వచ్చి నప్పుడు, మనమంతా ఒకటే అనే భావంతో ఫైటవుట్ చేస్తేతప్ప యీ రాష్ట్రం బాగుపడ దని నేను మనవిచేస్తున్నాను. ఆ విధంగా కాకుండా, యీ కీర్తి ఎవరికో పోతుంది, ఎవ రికో దీనివలన లాభం కలుగుతుంది అని మనసులో పెట్టుకుని మనం యీ సభలో చర్చించడం, ఆలోచించడం అది ఉచితమైన భావం కాదని నేను సభ్యులందరికీ తెలియ జేస్తున్నాను. ఇకముందైనాగాని యీ ప్రాజెక్టును పూర్తి చేయడంలో మనందరం కలిసి కట్టుగావుండి, సెంటర్‌తో అవసరమైతే పోరాటం జరిపి, యీ ప్రాజెక్టు తెచ్చుకొని, దీనిని నిర్మించుకుని మన రాష్ట్రానికి లాభం చేకూర్చే ప్రయత్నం చెయ్యాలని నేను మనవిజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇదొక దురదృష్టకరమైన పరిస్థితి. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ప్రజల మధ్య చిరకాలంగా సఖ్యత, సహృదయత వున్నాయి. ఇటువంటి సమయంలో యీతెలుగుగంగ ప్రాజెక్టుకు ఏరూపంలో అయినప్పటికి ఆక్షేపణలు అక్కడ వ్యక్తం కావడమన్నది మనకు మంచిది కాదు; ఎవరికి కూడా మంచిది కాదు. 1981-82 నుంచి తుంగభద్ర బోర్డును రద్దు చెయ్యాలనే సమస్య ప్రస్తావిస్తూ, అప్పటి నుంచి ఒక రకమైన అనారోగ్యకరమైనవాతావరణ కలుగచేస్తూ,చివరకు యీరోజు అది క్లయిమాక్స్‌కు వెళ్ళింది; తెలుగుగంగ ప్రాజెక్టుకు అభ్యంతరం పెట్టడంతో, అయితే, యీసమస్య కేంద్రం

కర్నాటక ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించింది కాదు: అన్నిటికంటే పెద్దసమస్య-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమస్య. ఒక్కసారే వివిధ రాష్ట్రాల మధ్య నీటి పంపకానికి సంబంధించి బచావత్ కమీషన్ ఒక తీర్మానం చేసి మీ ప్రాంతాలలో మీరు యింత నీరు వాడుకోమని చెప్పిన తరువాత, కేంద్రం విడివిడిగా ఒక్కొక్క ప్రాజెక్టుకు అనుమతి యివ్వవలసిన అవసరం లేదు. ఆ అధికారం వారికి వుండవలసిన పని లేదు. రాష్ట్రాలే నిర్ణయం చేసుకుంటాయి, వారు చెప్పారు - కృష్ణానదిలో 800 శ.ఘ. అడుగుల నీరు వాడుకోమని; గోదావరిలో 1200 శ.ఘ అ.లు వాడుకోమని. ఆ విధంగా అది మనకు సంబంధించిన విషయం కాని, యీ అధికారం వారి చేతిలో పెట్టుకుని రాష్ట్రాల మధ్య ఒకరికొకరి మధ్య తంపులు పెడుతూ, రాష్ట్రాల మధ్య చీలికలు తెస్తూ కేంద్ర ప్రభుత్వం యొక్క పెత్తనాన్ని నిలబెట్టుకోవడం కొరకు చేస్తున్న దుష్టపన్నాగం తప్ప, రాష్ట్రాలకువున్న యీ నామమాత్రపు స్వతంత్రం అధికారం కూడా లేకుండా హరింప జెయ్యడానికి చేస్తున్న దుర్మార్గం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. ఈ సమస్య ఎక్కడికక్కడ పరిష్కారం అయిపోయింది, వివాదం ఏమాత్రంలేని యీ విషయంలో యీ రోజుకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ పెట్టి, తగాదాలు పెట్టి, తాము తగుదునమ్మా అని పరిపాలించే రీతిలో వ్యవహరించడం దురదృష్టకరమైన విషయం.

ఇకపోతే, ఎవరి హయాంలో ఏ ప్రాంతానికి ఏ నష్టం జరిగింది; ఏ లాభం జరిగింది? అన్నది యిక్కడ ఉపన్యాసాల ద్వారా నిర్ణయమయ్యే విషయంకాదు. చరిత్ర అనేది వుంది. ఎవరు ఎంతకాలం పరిపాలన సాగించారు? ఎవరి హయాంలో ఏమి జరిగింది? అన్నది స్పష్టంగా వుంటుంది రికార్డు; అది ఒకరు చెరిపితే చెరిగిపోదు, కాని, ఒకటిమాత్రం యీ సమయంలో చెప్పవలసి వుంటుంది - శ్రీబాగ్ ఒప్పందాన్ని ఎవరు అమలు జరపలేదు? లేక ఎవరు ద్రోహం చేశారు? తెలంగాణా ప్రాంతంలో తలెత్తిన సమస్యలకు ఎవరు ద్రోహం చేశారు? అట్లాగే, సర్కారు జిల్లాలలో ఎవరు ద్రోహం చేశారు? దీనికి సంబంధించి చరిత్ర వుంది. కుచ్చితపు రాజకీయాలతో యిప్పటి వరకు పరిపాలించినవారు, యీ ప్రాంతాల మధ్య తగాదాలు పెట్టి తమ స్వార్థ ప్రయోజనాలు యీడేర్చుకుంటూ వచ్చారు. అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెయ్యాలనే దృష్టితో సాగలేదని ఖచ్చితంగా చెప్పవలసి వుంటుంది.

అటువంటప్పుడు రాయలసీమకి సంబంధించిన ప్రత్యేక సమస్యని సభ్యులు లేవనెత్తడం సహజమే. బాగా అణిగిపోయి, నలిగిపోయి ఉంది. దానితోపాటు మిగతా వెనుకబడిన ప్రాంతాలున్నాయి. కానీ ఒక ప్రత్యేకమైన సమస్య వచ్చింది కనుక దాని గురించే చెప్పాలి. రాయలసీమకి నీరు ఈ తెలుగుగంగకి ఇవ్వడానికి ఇంజనీర్లు చేసిన పథకాలపై, ఇది వరకే రహస్య సమావేశాలు జరిగి, ఎంతో విచారణ ఇవ్వడం జరిగింది. వాటిలో నేను కూడా పాల్గొన్నాను. రాయలసీమకి నీరు ఇవ్వడంలో ఏ విధమైన అన్యా

యం, పక్షపాతము లేదనీ స్పష్టీకరణ అయింది. అక్కడ ఇవ్వబడే నీరు గాలికి ఊడిపడేది ఏ కాదు. నీరు నీరే ఖచ్చితంగా ఇవ్వబడుతుంది. ఏ లెక్క నుంచి ఇవ్వబడుతుంది అనేది అప్రధానం. కాని టెక్నికల్ పాయింట్ ఒకటి పెట్టుకుని కేటాయించిన నీరు ఇస్తారా, అదనపు నీరి నుంచి ఇస్తారా అనే ప్రశ్న మొదలు పెడితే, దానికి కౌంటర్‌గా వేరే ప్రశ్న వేయదలచుకోలేదు. ఆంధ్ర, తెలంగాణా ఉద్యమాలు మూడుసార్లు వచ్చి, ఎంతో నష్టానికి గురి అయినాము. ఆంధ్రప్రదేశ్ 30, 40 సంవత్సరాల వెనక్కి పోయింది. అటువంటి చరిత్ర పునరావృతం కాకూడదు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల మధ్య సమైక్యతబలంగా ఉండాలని కోరుకునేవాడిని కనుక కౌంటర్ ప్రశ్న వేయదలచుకోలేదు. ఒక విజ్ఞప్తి. రాయలసీమను ఈ రోజు తెలుగుగంగ ద్వారా ఇవ్వబడే నీరు, నీరు కాదు, రానే రాదు అని చెప్పడం వల్ల ఆ ప్రాంతానికి న్యాయం కాదు. ఆంధ్రప్రదేశ్‌కి ముప్పు, విచ్ఛిత వస్తుంది. ఆ పని చేయరాదు. కావలసింది దీనిని సాధించడం జరగాలి. ఒక విషయంలో కాంగ్రెసుతో ఏకీభవిస్తున్నాను. ఇంత పెద్ద ప్రాజెక్ట్ పెట్టి, కేటాయించిన నిధులేమిటి? మాటలు అంటే ఏమి లాభం? దానికి మార్గం ఉందా? ఈ విషయంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. నిధులు సరిగ్గా కేటాయించకుండా, మద్రాస్ వారు ఇచ్చిన డబ్బులో నుంచే పని చేద్దాము అంటే ఒక సంవత్సరమో, ఆరు నెలలో మాత్రమే పని, సాగుతుంది కాని ఎక్కువ కాలం సాగదు. ఏదైనా ఒక స్కీము ఖచ్చితంగా చేయాలి అంటే నిధులుండాలి. నిధులు లేకపోతే, అందరితో సంప్రదించి, ఏ రకంగా నిధులు సమకూర్చుకోవాలి అనే పద్ధతి చేయాలి. ఈ ప్రాజెక్టుకి క్లియరెన్స్ రాలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఇది వరకు నిర్మించిన కొన్ని ప్రాజెక్టులకు క్లియరెన్స్ రాకుండానే చేసిన మాట నిజం. ఇప్పుడు కూడా అదే రకంగా చేయాలి. సెంట్రల్ వాటర్ బోర్డు వారు మనకు క్లియరెన్సు ఇవ్వకుండా ఉండడానికి కారణం, మన వెనుకబడిన రాష్ట్ర అభివృద్ధి చేయడంలో కేంద్రం తన బాధ్యతని విస్మరిస్తున్నదనుకోవచ్చు. అవసరమైన డబ్బు వారు సహాయం చేయాలి. గౌరవ సభ్యులు విద్యాసాగర్ గారు అన్నట్లు, పార్లమెంటు ముందు ధర్నా చేద్దాము ఉట్టి మాటంతో సాధ్యం కాదు. ఢిల్లీకి పోరాట రంగాన్ని మారుద్దాము. అవసరం అయితే అసమ్మతి తెలుపుతూ, నిరాహార దీక్ష చేద్దాము. పదండి తెలుగుగంగతో పాటు మిగిలిన ప్రాజెక్టులయిన, పోలవరం, ఇచ్చంపల్లికి క్లియరెన్స్ తెచ్చుకోవాలి. డబ్బు కూడా ఇవ్వాలి. రెండు కారణాల మీద పోదాము. తరువాత తెలుగుదేశం పార్టీకి ఒక విజ్ఞప్తి. చొరవ తీసుకుని నిర్మించే పనుల విషయంలో మీ మీదలో ఎక్కువ బాధ్యత ఉంది. కారణం అధికారంలో ఉన్నారు కనుక. కాంగ్రెసు హయాం ఏ అన్యాయం జరిగిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు. కాని ఇక్కడ వారి సహాయం కూడా అవసరం. అట్లాగే మనతున్న పార్టీలను, పెద్దవయినా, చిన్నవయినా కలుపుకుని, కూడగొట్టుకుని చేయాలి. ఎవరూ ఆక్కరలేదు, ఈ భుజకీర్తులు మాకే రావాలి అంటే బుజాలే ఉండవు. కనుక అందరినీ సమీకరించుకుని చేయాలి. ఉద్యమం మనలో

వైషమ్యాలు పెంచేందుకు కాదు, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి. రాయలసీమ ప్రజలకు, సర్కార్, తెలంగాణా ప్రజల మధ్య వైషమ్యాలకి కాదు. రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం సహాయం చేయనందుకు ఆ ఉద్యమాన్ని కేంద్రీకరించాలి. ఒక విషయం గమనించాలి. ఇక్కడ ఆంధ్ర కర్ణాటక రాయలసీమ, తెలంగాణా ప్రజల మధ్య వైషమ్యాలు, ఉద్రేకాలు చెలరేగేట్లు ప్రసంగాలు చేయరాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా రాయలసీమ ఉద్యమాన్ని నడిపే నాయకులకీ, శాసన సభ్యులకి, రాజకీయ పార్టీలకు నా విజ్ఞప్తి. తెలుగుగంగ ద్వారా ఎంత నీరు ఇవ్వాలి అని నిర్దేశించబడిందో, ఆ నీరు గ్యారంటీగా వస్తుంది. దానికి అపార్థాలు కలిగించే ప్రసంగాలు, చర్యలు తీసుకోరాదు.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ (మడకసిర) : అధ్యక్షా, మీకు బాగా తెలుసు. రాయలసీమ వాసులకి త్రాగడానికి నీరు, తినడానికి తిండి లేకుండా, చివరకి వలస వెళ్ళవలసిన స్థితికి దిగింది. అయినా రాయలసీమ ముఖ్యమంత్రులు ముగ్గురు పరిపాలించారు. అయినా ఎప్పటి నుంచో అనుకున్న ఈ ప్రాజెక్టుని కార్యరూపం దాల్చడానికి, ఏ ముఖ్యమంత్రి నిలబడి, కంకణం కట్టుకోలేదు. ముందుకు రాలేదు. అటువంటి సమయంలో అన్నగారు ఎన్ని కోట్లు అయినా నిధులు కేటాయించి, ఆఖరికి యాచించి అయినా రాయలసీమకు నీరు ఇవ్వాలనే దృక్పధంతో ఈ తెలుగుగంగ పథకం చేపట్టారు అంటే ఆ ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికి పోతుంది. నేను ఇక్కడ పొగుడుతూ చెప్పడం లేదు. నాకు ఆ అలవాటు లేదు. నిర్దిష్టమైన కార్యక్రమంగా ఎప్పుడైతే తెలుగుగంగ ప్రాజెక్టు చేపట్టబడిందో ఆ రోజు హెగ్డేగారూ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారూ, స్వర్గీయ ఇందిరా గాంధీ గారు ఉన్నారు. ఆ రోజు ఇంత కీలకమైన సమస్యని ఎందుకు ముందుకి తీసుకురాలేదని అడుగుతున్నాను. అప్పుడు ఇర్రిగేషన్ మంత్రిగా ఉన్న రామనివాస్ మీర్ధా గారు ఒక మెసేజ్ పంపారు. మద్రాసు, ఆంధ్రప్రదేశ్ రెండూ కలిసి ఈ కార్యక్రమం చేసుకుని, ఒక అంగీకారానికి వచ్చి, తెలుగుగంగ పథకాన్ని ప్రారంభం చేస్తే సంతోషం అన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు, రాయలసీమ వంటి కరువు ప్రాంతాలకు లాభం కలుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. శంకరానంద్ గారు మరచిపోయారేమో? నాకు పెద్ద చిక్కు ప్రశ్నగా ఉంది. శంకరానంద్ గారి కంటే ముందు మిర్ధా గారు ముందు ఇర్రిగేషన్ మంత్రిగా ఉన్నారు. వారు అభినందనలు తెలుపుతూ సందేశం పంపారు. మంచి పథకం అని బాగా వర్ణించారు. అటువంటిది శంకరానంద్ గారు మరచారు. బచావత్ అవార్డుని అర్థం చేసుకోకుండా మాట్లాడారు. పార్లమెంట్ బయటా, లోపలా కూడా ఆయన బచావత్ అవార్డుని ఆయన ఇచ్చిన జడ్జిమెంటుగా అనుకుంటున్నారు కాని సరిగ్గా అంగీకరించడం లేదు. ఇటువంటి దృక్పథం ఎందుకు వచ్చిందనే ప్రశ్న వేసుకుంటే మనకే అర్థం అవుతుంది. ఎస్యూర్డ్ వాటర్ లేదు అంటున్నారు శంకరానంద్ గారు.

2 వేల 60 టి. ఎం. సి. బచావత్ అవార్డు ఇచ్చారు. 330 టి. ఎం. సి. సర్‌ప్లస్ వాటర్ ఉంది. ఎవరైతే ఈ విషయంలో కాంట్రవర్సీ క్రియేట్ చేశారో, దుమారం లేపారో, తెలుగుగంగ పథకమే ఆపేయాలని చేసిన దేవెగౌడ్ గారే ఈ 330 టి. ఎం. సి. వాటర్ సర్‌ప్లస్ ఉందని ఒప్పుకుంటున్నారు. రామకృష్ణ హెగ్డే గారే అదనపు నీరు ఉందని ఒప్పుకున్నారు. శంకరానంద్ గారు పార్లమెంటులోనే ఒప్పుకున్నారు. మనకు కావలసింది ఎంత? మహారాష్ట్రకి పోయినా, ఎట్లాగైనా, తెలుగుగంగకి కావలసిన నీటి కంటే ఎక్కువే అదనపు నీరు ఉంది వారు అడ్మిట్ చేసిన నోట్సులో ఉంది. కాబట్టి దీనిని బట్టి చూస్తే, తెలుగుదేశం ప్రభుత్వానికి పెద్ద పేరు తేవాలని, తెలుగుగంగ ప్రాజెక్టు రాకూడదు, ఆ ఘనత తెలుగుదేశానికి దక్కరాదు అనే భావంతోనే కార్యకలాపాలు చేయడం జరుగుతోంది.

నేను మనవిచేస్తున్నాను. తెలుగుగంగకు శంకరానంద్ అడ్డు పడుతున్నారు అని
11-30 a.m. కర్నాటక వారు అప్పర్ భద్ర ప్రాజెక్టును చేపడుతుంటే వారికి దానికి క్లియరెన్స్ ఎట్లా ఇస్తున్నారు? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడ అబ్జెక్షన్ చెప్పడం లేదు. ఒకసారి బచావత్ ఎవార్డును అంగీకరించిన తరువాత దానిని గౌరవించవలసినదే తప్ప దానికి అడ్డు పెట్టటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా వుండదు. శంకరానంద్‌గారు ఫాగెన్ వుందని చెప్పి చిక్కులు కలిగిస్తున్నారు. ముఖ్య మంత్రుల సమావేశానికి పిలిస్తే మన ముఖ్యమంత్రిగారు పోవడం లేదని, ఆఫీసర్స్ మీటింగ్ పెడితే ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ సెక్రటరిగారు పోవడం లేదనీ పేపర్లలో స్టేటుమెంట్స్ వచ్చాయి, పార్లమెంటులో కూడా చెప్పడం జరిగింది. ఒకసారి ఎవార్డ్ పాస్‌చేసిన తరువాత ఇంతా మీటింగ్స్ పెట్టవలసిన అవసరం ఏమి వుంది? దానికి క్లియరెన్స్ ఇవ్వవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద వుంది. శంకరానంద్‌గారు రివర్ వాటర్స్ డిస్ప్యూట్ కమీషన్ వేయాలంటున్నారు. తెలుగగంగ వస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది కాబట్టి అది రాకుండా చూస్తున్నారా అనేది అర్థం కావడం లేదు. బచావత్ ఎవార్డును ఇంప్లిమెంట్ చేయటానికి కేంద్ర ప్రభుత్వం సంకోచిస్తున్నది. సర్‌ప్లస్ వాటర్ వున్నదో లేదో మిత్రులందరకూ తెలుసు, మిత్రపక్షాలు, ప్రతిపక్షనాయకులు అందరూ దీనిపట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం పాద యాత్రలు చేసినంత మాత్రాన ప్రయోజనం వుండదు. మనమందరం ఢిల్లీ వెళ్ళి పార్లమెంటు ముందు ధర్నా చేసి అయినా క్లియరెన్స్‌ను సాధించాలి. ఇందుకు జాప్యం జరుగుతున్నదని రాయలసీమ వాసిగా నేను చెబుతున్నాను. క్లియరెన్స్ తెచ్చే బాధ్యత మీది అయితే జాప్యం చేయడంలో అన్నగారు పాత్ర వహిస్తే అమలు చేయడంలో అన్నగారు జాప్యం చేస్తే మేము రాజీనామా చేయటానికి సిద్ధంగా వున్నామని, కల్లబొల్లి కబుర్లు చెప్పటానికి మేము సిద్ధంగా లేమని తెలియచేస్తున్నాను. ఒక్కపార్టీ అనికాదు, ఒకరి నాయకత్వం క్రింద అని కూడా అక్కరలేదు. అందరం కలసి ఢిల్లీ పోదాము.

క్లియరెన్స్ కోసం ధర్నా చేద్దాము ఛలో ఢిల్లీ అంటే లక్షల మంది రావడానికి సిద్ధంగా వున్నారు. ముఖ్యమంత్రిగారు శాంతి శాంతిఅని అంటున్నారు. కాని, శాంతి అని చెబితే క్లియరెన్స్ రాదనీ, శంకరానంద్‌గారు కావాలని జాప్యం చేస్తున్నారని, శాంతి అనే పదం తీసి రివల్యూషన్ పేరుతో ఢిల్లీ వెళ్ళి తెలుగుగంగ సాధించాలని మనవిచేస్తున్నాను. ఒక ప్రక్క మన ఆర్థిక పరిస్థితి గడ్డుగా వున్నప్పుడికి వంద కోట్లు ఖర్చు పెట్టి కూడా ఇది సాధించలేకపోతే ప్రయోజనం వుండదనీ, ఈ పథకాన్ని పూర్తి చేయాలంటే అందరం కలిసి ఢిల్లీ వెళ్ళి క్లియరెన్స్ తీసుకురావడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అవలంబించాలనీ, శంకరానంద్‌గారు వున్నంత వరకూ మనకు క్లియరెన్స్ రాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri U. Rama Bhupal Chowdary :- Sri, We all want Telugu Ganga. There is no dispute. But how to achieve it? That is the issue before us.

నా వుద్దేశ్యంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ఆవేశ ప్రసంగాలవల్ల తెలుగు గంగలో కొంత జాప్యం కలిగిందని. ముఖ్యమంత్రిగారు కేంద్రం అనుమతించినా, అనుమతించకపోయినా, క్లియరెన్స్ ఇచ్చినా, ఇవ్వకపోయినా మా డబ్బుతో మేము సాధిస్తాం అన్నారు. దానిని ఎవరు ప్రివెంట్ చేస్తున్నారు? ఈ ప్రభుత్వం పనిని చేపట్టకుండా ఎవరు ఆపుతున్నారని అడుగుతున్నాను. రాష్ట్రాలకూ రాష్ట్రాలకు మధ్య కేంద్రప్రభుత్వం చిక్కు సమస్యలు సృష్టిస్తున్నదని అంటున్నారు. మన ప్రధానమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రి హెగ్డే గారికి ఉత్తరం చూస్తే కేంద్రప్రభుత్వానికి తెలుగుగంగ సమస్యను తొందరగా పరిష్కరించాలనే సదుద్దేశ్యం వున్నట్టు తెలుస్తుంది. ఆ ఉత్తరంలో కొంత ముఖ్యమైన భాగాన్ని చదివి వినిపిస్తాను.

Mr. Rajiv Gandhi, Prime Minister of India. wrote a letter to the Chief Minister of Karnataka as under :-

". The Chief Minister of Andhra Pradesh however feels that he being the last riparian State, before the river enters the sea, there should be no objection by any state to the excavation of the projet...

I suggest that the Karnataka Government to examine the project so that the problem can be solved in a manner beneficial to both the States. . . "

దీనిలో దురుద్దేశ్యం ఏమైనా వున్నదా? రెండు రాష్ట్రాల మధ్య వున్న సమస్యను

పరిష్కరించి సాధించాలన్న ఉద్దేశ్యమే వుంది. తెలుగుగంగను ఆరు సంవత్సరాలలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు. ఇప్పుడు ఎంత నిధులు కేటాయించారు? ఇప్పటి అంచనాల ప్రకారం 1200 కోట్ల రూపాయలు అవుతుంది. మన బడ్జెటులో ఎంత కేటాయించారు? మన ప్రభుత్వం 15 కోట్లు, తమిళనాడు ప్రభుత్వం 60 కోట్లు ఇస్తే ఇది పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది దయచేసి తెలుగు గంగను మాన్యుమెంట్‌గా వుంచవద్దు అని. వున్న నీటితోనే అనేక ప్రాజెక్టులకు క్లియరెన్స్ రా డానికి అవకాశం వుంది. లెక్కలు చూసి క్లియరెన్స్ తెచ్చుకోటానికి ప్రయత్నం చేద్దాము. ముఖ్యమంత్రిగారు పట్టింపులకు పోకుండా తక్షణం కర్నాటక ముఖ్యమంత్రిగారితో చర్చలు జరపాలని కోరుతున్నాను. తెలుగుగంగ రాయలసీమ ప్రజలకు ప్రధానమైన ప్రాజెక్టు. దీని విషయంలో పట్టింపులకు పోకుండా కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చించండి. మొత్తం అన్ని ప్రాజెక్టుల క్లియరెన్స్ కోసం మా పార్టీ పరంగా సహాయ పడతామనీ, అవసరమైతే ఢిల్లీ వచ్చి అన్ని కార్యక్రమాలలో మీతో పాల్గొనటానికి సిద్ధంగా వున్నామనీ తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, రాయలసీమ కన్నీటి గాథను అర్థం చేసుకున్నాము గాని రాయలసీమ కాంగ్రెసు నాయకుల కన్నీటి అర్థం చేసుకోకుండా వున్నాము. అనేక సంవత్సరాలు అధికారంలో వుండి ఏమీ పట్టించుకోకుండా వదిలి పెడితే తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రామారావుగారు చొరవతీసుకుని కనీసం 2 లక్షల 75 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలనే విధానాన్ని తీసుకుని ముందుకు పోతూవుంటే వెన్నుపోటు పర్యగా ఎటువంటి ప్రకటనలు అవతలవారు చేశారో ప్రజలకు అందరికూ తెలుసు.

ఈనాడు చెబుతూ ఉన్నారు, బాధ్యత కల్గిన కాంగ్రెసు నాయకులే యీ ప్రాజెక్టు రాదని చెబుతున్నారు. రాకూడదని ఉద్దేశ్యమా? లేక రావాలన్న ప్రయత్నమా? ఇందాక మన గౌరవ సభ్యులు సర్వేగౌడ్‌గారు చెప్పినారు. ఈనాడు శంకరానందగారు ఒక వాదన చేస్తున్నారు "మీరు దొంగదారిన దానిని కడుతున్నారు" అని. ఆనాడు రామనివాస మీర్ధాగారు ఒక సందేశం పంపించినారు. మన ప్రధానమంత్రి శ్రీమతి యిందిరా గాంధీగారు ఆనాడు అక్కడకు వచ్చి చెక్ ప్రజంటేషన్ చేసే సందర్భంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్న సందర్భంలో వారికి ఆ ప్రాజెక్టు క్లియర్‌గా చూపించడం జరిగింది. ఇక్కడ ఉన్న అనేక మంది మిత్రులు కూడా అప్పుడక్కడ ఉన్నారు వారికి ఆ ప్రాజెక్ట్ ప్లాన్ చూపించి దానిని సంబంధించిన వివరాలు యిచ్చిన తర్వాతనే అక్కడామె యినాగరేషన్ చేయడం జరిగి ది. అదే సందర్భంలో రామనివాస మీర్ధాగారు 27-4-1983 న యిచ్చిన సందేశం చూడండి.

We are very happy to know that the Chief Ministers of Tamil Nadu and Andhra Pradesh are laying the foundation stone for Telugu Ganga Project on 27-4-1983. It is taking up, consequent to the agreement between the above two States, to provide water to irrigation to drought-prone areas in the districts of Rayalaseema and Nellore district.

ఇది క్లియర్‌గా యిరిగేషన్ మంత్రిగారికి తెలుసు. వెనుకబడిన రాయలసీమ పంట పొలాలకు ఆ నీరు అందించడానికి యీ ప్రాజెక్టు ఉద్దేశించబడిందని తెలుసు. ఆనాడు సందేశం యిచ్చి యీనాడు యిది వీలులేదని శంకరానంద్‌గారు అంటున్నారు. వారు యీ యిరిగేషన్ ప్రాజెక్టుకు ప్రాతినిధ్యం వహిస్తే మన ఆంధ్రరాష్ట్రానికి మేలు కల్గుతుందని మనము ఆశించవచ్చునా అని అడుగుతున్నాను. ఇకపోతే మిత్రులు చెప్పినారు. 330 టి. ఎం. సి. వాటర్ వృధాగా సముద్రంలోకి పోతోంది; ఈనాడు మనము తెలుగు గంగకు 29 టి. ఎం. సి. నీరు మాత్రమే తీసుకుంటున్నాము. 800 టి ఎం. సి. వాటరు తీసుకొని వృధాగా సముద్రంలోకి పోయే నీరుసు వాడుకోవడానికి మనకు హక్కు బచావత్ తీర్పు ప్రకారం ఉంది. ఆ విధంగా 800 టి. ఎం. సి. వాటరుకు మనము అనుమతి తీసుకొని దానిని బేస్ చేసుకొని అనేక ప్రాజక్టులు యిప్పుడు కడుతూ, వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతానికి అదేవిధంగా రాయలసీమలో కొంత ప్రాంతానికి, ఆంధ్రప్రాంతానికి సమాన ప్రాతినిధ్యం యిస్తూ కేటాయింపు చేసి ప్రాజక్టును చేకప్ చేసే వివాదంతో ఢీకొని తిరగతోడడంలో కారణం అర్థం కావడం లేదు. తిరగతోడడం అంటే ఏ ప్రాంతానికి ఆ ప్రాంతానికి తమకు అన్యాయం జరుగుతుందని యీ పరిషత్వంతో దెబ్బలాడడానికి ప్రయత్నం తప్ప మరొకటి కాదు. కనుక యీ నాడు మనము వృధాగా పోయే నీరు వాడుకొనే హక్కు మనకు ఉంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం దీనిని వాడుకోవడమే కాకుండా 2,000 వరకు దీనిని వాడుకుంటూ ఆదే సంవత్సరంలో వృధాగా నీరు సముద్రంలోకి పోకుండా చూసుకుంటూ కెనాల్స్ లైనింగ్ చేసుకొని మొత్తం యీ కెనాల్స్ అన్నీ మోడ్రనైజ్ చేసుకొని క్రాప్‌కు పొదుపుగా నీరును వాడుకుంటూ మొత్తం రాష్ట్రానికి అన్నీ ప్రాజక్టులు సిద్ధం చేసుకొని మన రాష్ట్రంలో వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇన్నాళ్ళూ మనము యీ సమస్యను మన అసెంబ్లీలో యెందుకు చర్చించకుండా ఉన్నామో మీకు తెలుసు. ఇది సున్నితమైన సమస్య. మనము యెంత వృధా నీరు వాడుకుంటున్నామో దానిని బేస్ చేసుకొని ప్రాజక్టు నిర్మాణం చేసుకుంటాము. ఇక్కడ ఓపెన్‌గా చర్చించి యితర రాష్ట్రాల యొక్క రహస్యాన్ని మనము చెప్పుకుంటూ యీ ప్రాజక్టు నిర్మాణానికి యే మాత్రం అవకాశం ఉంటుందో మనవిచేస్తున్నాను. ఇకపోతే డబ్బు ఎలొకేషన్ గురించి వెనుకబడిన ప్రతి జిల్లా సమస్యను పరిశీలించడానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. మిత్రులు కోరుతున్నారు. నోడు

ఉన్నవారిదే రాజ్యం కాదు. అనంతపురం జిల్లా పరిస్థితి యేమిటి? అటు కడప జిల్లాకు కొంతవరకయినా కె. సి. కెనాల్ ద్వారా నీరు నిండితే కనీసం అనంతపురం పరిస్థితి యే విధంగా చక్కదిద్దాలో ఆలోచించండి. అదేవిధంగా ప్రకాశం జిల్లా పరిస్థితి యే విధంగా చక్కదిద్దాలో ఆలోచించండి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : మా రాయలసీమలో సమస్యలు గురించి మాట్లాడడానికి వీరెవరు?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: రాయలసీమ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. తెలుగుగంగ ప్రాజక్టు కోసం మీకు తెలుసు. ఆనాడు అగ్రిమెంటు ప్రకారం మొదట 2, 3 సంవత్సరాలు తమిళనాడు యెక్కువ మొత్తంలో డబ్బు యివ్వాలని ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువ మొత్తం కేటాయింపు చేయాలని అగ్రిమెంటులో ఉంది. ఆ ప్రకారం ఎలొకేషన్ జరుగుతుంది. ముఖ్యమంత్రిగారని కోరేదేమిటంటే యీ ప్రాజక్టు ఆ సరం దృష్ట్యా యింకా యెక్కువ మొత్తం కేటాయింపు చేయడానికి ప్రయత్నం చేయాలి. అదే సమయంలో రాయలసీమ సమస్యలు తీర్చడానికి కాంట్రవర్శియల్‌గా మీరు విమర్శలకు పోవద్దు అని కాంగ్రెసు మిత్రులను కోరుతున్నాను. ఈ తెలుగుగంగ విషయం పరిష్కారం కావాలంటే మనందరం కలిసికట్టుగా కేంద్రం నుంచి క్లియరెన్స్ రావడానికి కృషిచేద్దాము. మిత్రులు రాంభూపాల్ చౌదరిగారు చెబుతున్నారు. తాము దాని కొరకు వెడతామని. సంతోషంగా ఆహ్వానిస్తున్నాము. ఎవరూ కూడా ఆ ప్రాజెక్టు క్లియరెన్స్ రావడానికి అక్కడెక్కడో తుప్పలు, పుట్టలు ఉన్నాయని, అడవి ఉందని ఆ క్లియరెన్స్ వద్దు అని ఆ రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ప్రోత్సహించవద్దు అని కోరుతున్నాను. దానిని యీ సభా ముఖంగా నిరసించాలి. శంకరరావుగారు, ఉపేంద్రగారు తెలుగుదేశం పార్టీవారు దీనిని పార్లమెంటులో ఎఫెక్టివ్‌గా ప్రజెంట్ చేయలేదని అన్నారు. పార్లమెంటులో వారిచ్చిన ప్రొసీడింగ్స్ కాపీ తెలుగుదేశం సభ్యులు దీనిని ఎఫెక్టివ్‌గా ప్రజెంట్ చేశారో, లేదో చూడండి. మరి అనేక పార్టీల వారు యీ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ఒకరైనా నోరెత్తి యీ ప్రాజెక్టు గురించి మాట్లాడినారా అని అడుగుతున్నాను. కేవలం విమర్శలు కాకుండా మనం యీ వృధాగా పోయే వాటర్‌ను ఉపయోగించుకోవడానికి మనం యీ ప్రాజక్టు క్లియరెన్స్ కోసం సమిష్టిగా పోరాడుతాము, మన రాష్ట్ర హక్కులను యెవరూ కాదనలేరని మనవిచేస్తూ యీ క్లియరెన్స్ కోసం కృషి చేద్దామని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**Dr. Y. S. Rajasekhar Reddy :-** Let me make very clear about the entire situation. I am neither trying to support the Central Government nor support the Congress Party.

(Sri H. B. Narsagowd in the Chair)

అధ్యక్షా, దయచేసి యీ సంవత్సరం మొత్తాన్ని రాయలసీమలో 4 సంవత్సరముల నుంచి నెలకొన్న విపరీతమైన, భయంకరమైన కరువును బేక్‌గ్రౌండ్‌గా ఎత్తుకొని ఆలోచించాలి. ఈ నాడు రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో, కడప జిల్లాలో కొంత భాగం, కర్నూలు జిల్లాలో కొంత భాగం ఆ గ్రామాలలో యెవరూ కూడా ఆ ఊళ్లో లేరు. వారు మూట ముల్లె, కట్టుకొని బోర్డర్ యేరియా అయిన కర్ణాటకను లేక యితర జిల్లాలకు పొట్ట చేతపట్టుకొని అన్నమో రామచంద్రా అని వలస వెళ్ళిపోయిన పరిస్థితిఉంది. బేక్‌గ్రౌండ్‌తో యీ సమస్యను ఆలోచించండి. రాయలసీమకు కృష్ణాజలాలు కావాలనేది యీ నాటిది కాదు. కనీసం 100 సంవత్సరముల నుంచి అడుగుతున్నారు. కరువు అప్పుడప్పుడు యెక్కువగా వస్తున్నది. మామూలుగా ఆదిలాబాదులో, శ్రీకాకుళంజిల్లాలో వచ్చే వర్షపాతంలో 4వ భాగం కూడా అక్కడ రా వటంలేదు. చెరువులు కాని బావులు కాని ఎండిపోతున్నాయి. ఇంతకు ముందు 3, 4 సంవత్సరములకు ఒకసారి కరువు వచ్చేది. గడచిన 8 సంవత్సరముల నుంచి ప్రతి సంవత్సరం కరువొస్తునే ఉన్నది. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి మన తెలుగు మాట్లాడేవాళ్ళు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవుదామని కోస్తా, ఆంధ్రా పెద్దలు రాయలసీమ వాసులతో మాట్లాడితే రాయలసీమవారు మేము యిప్పటివరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉండి, మా ప్రాంతానికి సరిగా న్యాయం జరగలేదు, అమలుజరగలేదు, అన్యాయాలకు గురి అవుతున్నామని, మేము కోస్తా ఆంధ్ర ప్రజల యొక్క పరిపాలనలో పడితే తర్వాత పరిస్థితులు యెట్లా ఉంటాయోనని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చినా రాకపోయినా మాప్రాంతానికి మేలు జరుగుతుందో లేదో అని అంటే 1937 లో శ్రీ బాగ్ ఒడంబడిక ఆ నాడు ఉన్న కోస్తా ఆంధ్ర రాయలసీమ పెద్దల మధ్య జరిగింది, దీనిలో అతి ముఖ్యమైన అంశం యేమిటంటే కోస్తా ఆంధ్రాలోని యిరిగేషన్ పొటెన్షియాలిటీ యెంత ఉందో అంత రాయలసీమలో వచ్చేటంత వరకు యిరిగేషన్ వర్క్సుకు పరిపూర్ణమైన ప్రయారిటీ 10 సంవత్సరముల వరకు అంటే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి 10 సంవత్సరములు అవసరం అయితే అంతకంటె యెక్కువ కూడా యీ రాయలసీమ ప్రాంతానికి, నెల్లూరు ప్రాంతానికి ప్రిఫరెన్స్ యివ్వాలని ఆ నాడు శ్రీబాగ్ ఒడంబడిక యీ రెండు ప్రాంతాలకు చెందిన పెద్దల మధ్య జరిగింది. 1951 సంవత్సరంలో అప్పటి మద్రాసు రాష్ట్రంలో, యింకా అప్పటికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కూడా రాలేదు. కృష్ణా, పెన్నా అనే ఒక ప్రాజక్టుకు సి. డబ్ల్యు. పి. సి. క్లియరెన్స్ వచ్చింది.

ఆదే కృష్ణా పెన్నారు ప్రోజక్టు ఆ రోజున కట్టి ఉంటే ఈ రోజున అన్నామో రామచంద్ర అని రాయలసీమ వాసులు వలస పోవలసిన అవసరం లేదు. ఆ రోజున కూడా కొంతమంది పెద్దలు-అధికార పార్టీకి చెందినవారు, ప్రతిపక్ష పార్టీలకు చెందినవారు-అందరూ అన్నారు. తెలుగు నీరు తెలుగు వారికే కాని మద్రాసు రాష్ట్రానికి పోకూడదని

అన్నారు మద్రాసుకు, చెంగల్పట్టు ప్రాంతానికి కృష్ణా నదీ జలాలు తీసుకొని పోవడం అన్యాయం, ఖచ్చితంగా తెలుగు నీరు తెలుగు వాళ్ళకే వాడబడాలని అన్నారు. అది దృష్టిలో ఉంచుకొని ఆ రోజుల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీవారు, ప్రతిపక్ష పార్టీల వారు అందరూ కలసి సిద్ధేశ్వరం దగ్గర ప్రోజెక్టు కట్టడం ఏమిటి అని వెంటనే నాగార్జున సాగరు ప్రోజెక్టు తీసుకోవడం జరిగింది. ఈ మధ్య నేను శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారిని అడగడం జరిగింది రాయలసీమలో ఎప్పుడూ కరువు తాండవం చేస్తూ ఉంటుంది, ఆనాడు సిద్ధేశ్వరం ప్రోజెక్టు మొదలుపెట్టి ఉంటే ఈ ప్రాంతం చాలా బాగు పడేది కదా అని అడిగాను. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు చాలా తేలికగా చెప్పారు. ఏమి ఉంది,కొంత మంది సిద్ధేశ్వరం రావాలని అన్నారు, కొంత మంది నాగార్జునసాగరు ప్రోజెక్టు ముందు కావాలని అన్నారు. అధికార పార్టీవారు, ప్రతిపక్ష పార్టీలవారు కూడా అదే మాట చెప్పారు కనుక ముందు నాగార్జునసాగరు ప్రాజెక్టు వచ్చింది, అంత కన్నా చెప్పేది, చెప్పగలిగింది ఏమీ లేదని అన్నారు. నాగార్జునసాగరు ప్రోజెక్టు వచ్చిన వెంటనే మళ్ళీ శ్రీశైలం దగ్గర ఒక ప్రోజెక్టు ప్రారంభించాలి, కృష్ణానది జలాలు రాయలసీమకు తీసుకొని పోవాలని ఆ రోజుల ప్రయత్నం చేస్తే అప్పుడు అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదం అడ్డం వచ్చింది. అప్పటికే ఆంధ్రరాష్ట్రం కృష్ణానది జలాలు ఎక్కువ వాడుకొంటున్నది కనుక ఇంకా ఎక్కువ వాడుకొనడానికి అవకాశం లేదు, శ్రీశైలం ప్రోజెక్టుకు క్లియరెన్సు ఇవ్వకూడదని మిగిలినరాష్ట్రాలు కేంద్రప్రభుత్వానికి అభ్యంతరాలుచెప్పాయి. ఆరోజుల ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీసంజీవరెడ్డిగారు శ్రీశైలంప్రోజెక్టును హైడ్రోఎలక్ట్రిక్‌ప్రోజెక్టుగా అయినాక్లియరెన్సు ఇవ్వండి, బచావత్ కమిషనును బి ఎవార్డువచ్చినతరువాత నీరుతీసుకొనిపోవడానికి అవకాశం ఉంటుందని చెబితే ఆ ప్రోజెక్టు అయినా కట్టుకోగలిగాము. ఈనాడు శ్రీశైలం ప్రోజెక్టు పూర్తి అయింది శ్రీశైలం ప్రోజెక్టునుంచి కాలువల ద్వారా నదిజలాలు తీసుకొని పోవడానికి అవకాశం వచ్చింది. బచావత్ కమిషను రిపోర్టు ఇచ్చింది. ఆంధ్ర రాష్ట్రానికి 800 టిఎమ్‌సి నీరు ఎలొకేట్ చేయడం జరిగింది. ఈ 800 టిఎమ్‌సి రాష్ట్రంలో ఏ ప్రాంతానికి అయినా తీసుకొని పోవడానికి పూర్తిగా హక్కు ప్రసాదించింది - బచావత్ కమీషను. తెలుగు గంగ ప్రోజెక్టుకు క్లియరెన్సు కావాలి. 27.5 టిఎమ్‌సి సర్‌ప్లస్ నీరు తీసుకొని పోవడానికి కూడ అవకాశం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని మన ప్రభుత్వం అడిగితే వీలు కాదని ఇతర రాష్ట్రాలు అభ్యంతరం చేస్తున్నాయని అంటున్నారు. మిగులు జలాలపైన కానీ సర్‌ప్లస్ వాటర్ పైన కానీ మొత్తం భారతదేశంలో ఏ ఒక్క ప్రోజెక్టుకు అయినా ఇంతవరకు సిడబ్ల్యు పి,సి క్లియర్ చేసిందా? అవిధంగా క్లియర్ చేయకపోయినప్పుడు ఇప్పుడు లభిస్తుందా? ఎట్టి పరిస్థితులలోను అనంతపురం జిల్లాకు ఇంకొక పేరలల్ హై లెవెల్ కెనాలు తీసుకొనివచ్చే బాధ్యత నాది, ఎన్ని వ్యయ ప్రయాసలకు లోనైనాసరే చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రాయలసీమలో అనంతపురం జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం. ఆ ప్రాంతాన్ని ముందుకు తీసుకొని పోవాలంటే

పేరలల్ హై లెవల్ కెనాలు రావాలి. ఆ కెనాలుతో 100 శతకోటి ఘనపుటడుగుల నీరు ఇవ్వాలి. పోయినసారి అసెంబ్లీ సమావేశంలో ఇచ్చిన నోటులో ఈ ప్రభుత్వం ఒక విషయం చెప్పింది. కృష్ణా నదీ జలాలు మహారాష్ట్ర, కర్నాటక వారివారి పూర్తి భాగం వాడుకున్న తరువాత ప్రతిసంవత్సరం నిశ్చితంగా 330 టిఎంసి నీళ్ళు ఉంటాయని చెప్పారు, దాగానే ఉంది తెలుగు గంగకుకాని, మిగిలిన ప్రాజెక్టులకు కాని క్లియరెన్సు తెచ్చుకోవాలంటే మనం ఎస్యూర్డు వాటరు చూపించవలసిన అవసరం ఉంది, ఎస్యూర్డు వాటరు చూపించడానికి ఎక్కడ ఉంది? బచావత్ కమీషను 800 టిఎంసి ఎవార్డు చేస్తే అది పూర్తిగా డిస్ట్రిబ్యూట్ చేసాము, ఇంక లేదని అంటారు. 330 టిఎంసి మిగులు నీరు ఉంది. ఈ నీరు వాడుకుందామని అంటే కేంద్రప్రభుత్వం, మిగిలిన రెండు రాష్ట్రాలు ఒప్పుకోవు ఈ రోజున ఉన్న పరిస్థితులలో కోస్టల్ ఆంధ్ర సోదరులు ఎక్కువ నీరు వాడుకొంటున్నారు. వారు వాడుకొంటున్న నీరులో కొంత తగ్గించుకోవాలి అంటే వారు కూడా ఇష్టపడరు. కొంతమంది సభ్యులు చెప్పారు. కర్నాటక కాంగ్రెస్ వారు, మహారాష్ట్ర కాంగ్రెస్‌వారు వారి రాష్ట్రాలకు నీరు కావాలని అడుగుతున్నారు అని అన్నారు. మన రాష్ట్రంలోని ఒక ప్రాంతానికి ఎక్కువ నీరు అందుతున్నది, కోస్తా ఆంధ్ర ప్రాంతంతో కొంత నీరు తగ్గించి వారికి ఇస్తామని అంటే ఇవ్వడానికి ఇబ్బంది అని చెప్పి అంటారు కదా. అటువంటప్పుడు ఇంకొక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ వారిని గురించి ఎందుకు మాట్లాడాలి? ఎవరివారి ప్రాంతీయాభిమానాలు వారికి ఉంటాయి. మన రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతం, రెండవ తరగతి ప్రజలుగా చూడబడుతున్నాం మేము అని అనిపించకుండా వారికి కూడా కొంత ప్రయోజనం చేకూర్చాలి. మనకు 2746 టిఎంసి నీరు ఉంటే రాయలసీమ ప్రాంతానికి ఇప్పుడు మొత్తం ఇస్తున్న నీరు 250 టిఎంసి మాత్రమే. భూమి నిష్పత్తి ప్రకారం 726 టిఎంసి నీరు ఆ ప్రాంతానికి రావలసిన అవసరం ఉంది ఆ ప్రాంతంలో వర్షపాతం తక్కువ ఉండి కనుక ఆ ప్రాంతంలో చిన్న నీటివనరులు-చెరువులు కాని బావులు కాని-ఎండిపోయాయి కనుక ఆ ప్రాంతానికి ఎక్కువ నీరు కేటాయించవలసిన అవసరం ఉంది. రాయలసీమలాగ ఇంకొక 2,3 జిల్లాలు ఉన్నాయి మన రాష్ట్రంలో. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు, రంగారెడ్డి జిల్లాలో కొంత భాగం ఉన్నాయి. వీటన్నింటికి నీరు కావలసి ఉంది.

ఇప్పుడు మనం చెపుతున్న 330 టిఎంసి నీళ్ళు కృష్ణలో మిగులు ఉన్నాయని - ఈ 330 టిఎంసి కి సంబంధించిన క్రొత్త ప్రాజెక్టులు క్లియర్ అవాలి అంటే ఆ మేరకు అస్యూర్డ్ వాటర్ చూపాలి. లేక పోతే కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోదు కాబట్టి - మీరు వారిని కూడా కాన్ఫిడెన్సులోకి తీసుకుని చెప్పాలి. మనం ఆ ప్రాంతంలో నీరు తగ్గించి ఇతరప్రాంతాలకు పేరకుఇస్తామని చెబుతాము కానీ ఒక్కచుక్కకూడా తగ్గించము. ఉన్న నీరు ఇస్తాము లేదా ఇంకా నీరు సేవ్ చేద్దాము, లేదా క్రాపింగ్ పేటర్న్ మారుద్దాము దాని

కోసం రైతులతో చర్చలు జరుపుతాము ఇంకా చాలదు. అవసరమంటే గోదావరి నుంచి తీసుకు వస్తాము అని కాగితాల మీద చెపుతాము. అనంతపూరు, చిత్తూరు జిల్లాలకు కావలసిన నీరు గాలేరు - నగరి ప్రాజెక్టు, రాయలసీమకు సంబంధించిన అన్ని క్రొత్త ప్రాజక్టులు, మహబూబ్‌నగర్, నల్గొండ రంగారెడ్డి జిల్లాలకు కావలసిన అన్ని ప్రాజక్టులు క్లియర్ చేయించుకోడానికి మనకు ఉన్న ఎస్యూర్డ్ వాటర్‌లో ఇస్తాము అని చెప్పినదే ఈ సమస్య తీరదు. మిత్రులు కొందరు దీనిని రాజకీయం చేసే ఉద్దేశంతో కొన్ని మాటలు మాట్లాడారు. అందుకు నేను విచారిస్తున్నాను. గడచిన 35 సంవత్సరాలలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇవి చేసి ఉంటే, ఇప్పుడు ఈ విషయాలు మాట్లాడే అవసరం లేదు. అంతే - ఇదే ప్రతిపక్ష పార్టీలకు కూడా బాధ్యత ఉంటుంది. ప్రతిపక్ష పార్టీలు ఆరోజు ఇదేవిధంగా ఎందుకుమాట్లాడలేదు? రాయలసీమ ఈరోజు ఇలా ఉంది, అలా ఉంది అంటున్నారుగానీ అప్పుడు స్తబ్దులుగా ఎందుకు ఉన్నారని అంటున్నాను. కాంగ్రెసు పార్టీ 35 సంవత్సరాల పాలన - అందులో ఓ 5 సంవత్సరాలు నేనూ ఉన్నాను, అప్పుడు నేను కూడా బాధ్యత తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను - ఇప్పుడు అధికారంలో ఉన్నవారు - వారికి కాంగ్రెసుపార్టీతో ఎంతో చరిత్రఉంది. కాంగ్రెసు పార్టీ అనవద్దు. తెలుగుదేశం పార్టీ అనవద్దు చీమా చీమా ఎందుకు ఎండలేదు అంటే - నా బంగారు పుట్టలో వేలు పెడితే అన్నట్లు కాకుండా - ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోకుండా - ఈనాడు రాయలసీమ దుర్భిక్షం తీర్చడానికి ప్రయత్నం చేయకపోతే రాయలసీమ ప్రజలు ఇంక ఎంతోసేపు ఓపికతో ఉండే అవకాశం లేదు. రెండవ శ్రేణి ప్రజలుగా చూడబడడానికి సిద్ధంగా లేరు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి, ఆలోచించండి. కేవలం తెలుగుగంగకే కాకుండా దుర్భిక్ష ప్రాంతంలో ఉన్న ప్రాజక్టులకు క్లియరెన్సు తెచ్చుకోడానికి ఎష్యూర్డ్ వాటర్ చూపించండి. కేంద్రప్రభుత్వం నుంచి క్లియరెన్స్ రాదు ఆర్థికసహాయం కూడా తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నాము. ధర్నానే కాదు - ప్రయిమినిస్టరు ఇంటి దగ్గిర సత్యాగ్రహం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. మీరు ఆవిధంగా ఎష్యూర్డ్ వాటర్ చూపించకపోతే రాజకీయంగా మీరు ఈ విషయాన్ని చూస్తున్నారని అనుకోవలసి వస్తుంది. కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వము తగువిధంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో రాజకీయాలు చూపించవద్దని మనవిచేస్తున్నాను. బడ్జెటువిషయంలో తెలుగుగంగ విషయంలో ఈసంవత్సరమునకు రూ. 75 కోట్లు అని చూపించారు అందులో రూ. 60 కోట్లుతమిళనాడు నుంచి వస్తుందనిఅన్నారు. తమిళనాడు క్లియరెన్స్ వచ్చేవరకు ఒక దమ్మిడీకూడా ఇవ్వమని అంటున్నది ఒకవేళతమిళనాడునుంచి ఈ రూ. 60కోట్లు రాకపోతే మీరుకేవలం రూ.15కోట్లే తెలుగుగంగకు ఖర్చుపెట్టబోతున్నారా అనిఅడుగుతున్నాను దయచేసి సర్‌ప్లస్ వాటర్ అని మాట్లాడవద్దు. కర్ణాటక మంత్రి అన్నారు మేమూ సర్‌ప్లస్ వాటర్ షేర్ గురించే మాట్లాడుతాము అని. కనుక సర్‌ప్లస్ వాటర్ గురించి మాట్లాడకండి ఎష్యూర్డ్ వాటర్ చూపించండి - ఉన్న నీటిలో నుంచే ఎలొకేట్ చేయండి. ముఖ్యమంత్రి

నేను ఎక్కడికి పోను అని భీష్మించుకుని కూర్చుంటె పని జరగదు. అనంతపూర్‌కు పేరూర్ హై లెవెల్ కెనాల్ రావాలంటే ఏమి చేయాలి ఆలోచించండి. తగిన పరిష్కార మార్గాలు వెంటనే తీసుకోదానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

( Mr. Speaker in the Chair )

SRI K. VIDYADHARA RAO :-

Sir, much has already been said on Telugu Ganga and Telugu Ganga project. When there are certain facts, I would like to highlight one or two to this august House through You. We have seen people talking about that water has been provided to Telugu Ganga by means of rotation only and not through assured water but it is only through excess water. I would like to pose one question to the august House People are raising objection through they themselves accepted that there is excess water of 332 TMCs. Where is the questions of saying that there is no assured water to Telugu Ganga? If you see the way how Bachawat Tribunal Award has been apportioned, you will clearly understand that only 75% of dependability has been taken into consideration. That clearly shows that within hundred years the project in Krishna basin in Andhra Pradesh will face scareity of water. That means in twenty five years there may not be water for this project too. So, there is no question of thinking that only Telugu Ganga will fall short of water. 12 Noon

It has been clearly accepted by both Sri Sankaranand and Sri Veerappa Moiley and others who are now browbeating about this project and creating hindrance for the clearance of the project. On the day of inauguration clearly brochures were distributed to all the Chief Ministers present in front of all those who were present at that meeting. In these brochures it was clearly shown about the intentions of the project, clear-cut designs, the quantum of water that was to be utilised etc. No objections were raised then by Sri Moiley. May be, he was busy with his so-called tape scandals rather than in the interest of the State.

All of a sudden he found that Karnataka is losing because of Andhra Pradesh going ahead with Telugu Ganga project. As one of my friends just now said that not taking into consideration the political motives, it has been clearly proved that the pre-

vious government have neglected the dry areas of Rayalaseema-drought prone Rayalaseema. It is good that he has accepted a naked truth. That is why this Government with a clear cut intention is interested in coming to the rescue of the drought prone areas of Rayalaseema and is taking up this project to be implemented at any cost. Having accepted the fact that there is excess water, and Andhra Pradesh has right to utilise the excess water Mr. Shankaranand when discussions came in the Lok Sabha and Rajya Sabha tried to evade answers by side tracking the issue and not answering direct quest ons. Now, if you come to the crux of the point, we can clearly see that there is 332 TMCs of excess water of 2,060 TMCs which has been guaged at Jurala, Srisailam, Nagarjunasagar and Vijayawada. if you consider that other States have a share in this. we can clearly see that out of 2060 tmcs we have a right to utilise 25% of the excess water. This 25% of 330 TMCs meets the requirement of 29 TMCs for which Telugu Ganga is designed to hold.

If you come to the point of objections now raised regarding the extent of catchment area of Krishna river in Karnataka, Maharashtra and Andhra Pradesh and also the other objections which are now raised by the Hon. Members of Karnataka and Maharashtra that Andhra Pradesh cannot divert this water, cannot construct new projects, all those points have been considered at the time of Bachawat Tribunal Award and were clearly rejected. Bachawat Tribunal has categorically stated that they have no right to question the right of Andhra Pradesh in utilising excess water. Where is the point in raising the question again? Once a Tribunal has given its award, no government or political party or leader has a right to question it. On the day of inauguration the Prime Minister has said that "Telugu Ganga is a clear cut example of national integrity." Now, where is the quest on of re-opening this award. Now the question that the Hon. Chief Minister is not prepared to attend any meeting arranged by Government of India along with the otherChief Ministers does not arise. Where is the question of again re-opening or re-questioning or re-discussing the judgement once an Award is given by a highest body of the status of Supreme Court? Is there any possibility to re-open the judgement, I would like to question

Where is the question of anybody trying to talk what you call political.

"ఈ పట్టుదల కోసం చీఫ్ మినిస్టరు వెళ్ళేదనే పరిస్థితి ఎక్కడ వచ్చిందని నేను గట్టిగా అడుగుతున్నాను'

SRI V. RAMABHUPAL CHOWDARY :- One clarification.

MR. SPEAKER : You can seek clarification after the Minister makes his speech.

(Interruptions)

No it is not good. Thoughts will break and he will not be able to stress. Anyway, time is over. Mr. Vidyadhara Rao you might finish in another two minutes.

SRI K. VIDYADHARA RAO :- Regarding the clarification that only if there is any assured water for the project clearance will be given, I do not find any scope for that because twenty five objections were raised by a High Power Commission which were all answered by the Government and Irrigation Department. No question was raised regarding assured water or excess water. so this question of the project getting clearance only from excess water does not araise at all.

Once again, I appeal to the Hon. Members. Let us not make a political issue now that you find you have got faith among the people and just trying to get hold of political platform and making the Rayalaseema issue and then claiming that you would not bring politics in to the picture is not right. As many Opposition leaders have said, in the interest of the State let us fight for the project unitedly and see that we accomplish the project at the earliest. Let us bring pressure upon the Central government to give clearance to all the projects so that we can achieve our aims.

SRI V. RAMABHUPAL CHOWDARY :- Regarding Bachawat Award, the Hon. Member is stressing....

MR. SPEAKER :- Not necessary. The Hon. Minister is there to give answer.

SRI V. RAMABHUPAL CHOWDARY :- Sir, it is relevant. While the Award permitted the use of surplus waters by Andhra Pradesh, it has also said; 'Andhra Pradesh shall not secure any right in the use of surplus waters'. So, it does not accrue any right

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, కర్నాటకరాష్ట్ర విధాన సభలో ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ దేవగౌడ్‌గారు, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేగారు చేసిన ప్రసంగాల పరిశీలించి సభ్యులు ఇచ్చినటువంటి 304 క్రింద ఈరోజు మనం ఇక్కడ చర్చించాము. కేవలం అక్కడ చెప్పినటువంటి ప్రస్తావనే కాకుండా తెలుగు గంగ గురించి ఓవరాల్‌గా చాలా విషయాలు ఇక్కడ సభ్యులందరూ చెప్పారు. ముందుగా నేను కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డేగారు చేసిన ప్రసంగం చదివివినిపిస్తాను.

"Mr. Hegde stated that under the Bachawat Award, Andhra Pradesh can use surplus water flowing through the river till 2,000 A.D. The State's stand has been made clear to the Centre and to the Members of Parliament. Courts could not give any Stay to the project.

శ్రీ రామకృష్ణ హెగ్డేగారు చెప్పింది మనకేమీఆక్షేపణగాలేదు. వారుచెప్పినవిషయమే మనం కూడా ఈ రోజున చెబుతున్నాము. కాని కర్నాటక ఇరిగేషన్ శాఖా మాత్యులు శ్రీ దేవ గౌడ్‌గారు ఒక విషయం చెప్పారు. దాదాపు 330 టి ఎమ్ సి సర్‌ప్లస్‌ఉంది, ఈ సర్‌ప్లస్ వాటరు ఆంధ్రప్రదేశ్ కేవలం తెలుగుగంగకు ఉపయోగించు కొంటున్నది, ఉపయోగించుకొని వారు ఒక హక్కును ఏర్పరచుకొంటున్నారు. దానిని అబ్జక్టు చేయాలని చెబుతున్నారు. ఈ సర్‌ప్లస్ వాటరులో మనకు కూడా 50 పర్సెంటు షేరు ఉంది కనుక 150 టి ఎమ్ సి మనకు కూడా వస్తుందని వారు చెప్పడం జరిగింది. కాని ఈ 50 పర్సెంటు ఎప్పుడు పంచుకోవాలని వారు చెప్పలేదు. మనం ఈనాడు బచావత్ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం తీసుకుంటే - వారు సెక్షను బి గురించి ప్రస్తావన చేసినట్లు తెలుస్తున్నది. ఎప్పుడైతే మనం సెక్షను ఎ క్రింద పసకుఎలాట్ చేసినటువంటి 2060 టి ఎమ సి వాడుతున్నామో అప్పుడు సెక్షను బి ఉపయోగంలోకి రాదని ఆ రోజున ట్రిబ్యునల్ వారు చెప్పడం జరిగింది. అప్పర్ స్టేట్సులో ఉన్నటువంటి కర్నాటకకు ఇచ్చినటువంటి 700 టి ఎమ్ సి ని కాని మహారాష్ట్రకు ఇచ్చినటువంటి 560 టి.ఎమ్.సి ని కాని ఈ నాటికీ వారు వాడుకోలేదు కనుక సర్‌ప్లస్ వాటరులో 50 పర్సెంటు చేసుకోవాలని శ్రీ దేవగౌడుగారు చెప్పినది

ఇప్పట్లో అమలు పరచడానికి వీలుపడదని భావిస్తున్నాము. దేవెగౌడ్‌గారు చెప్పిన ప్రసంగం ఎలాగుందో మనవిచేస్తాను. దీనిని గురించి ఒక చిన్న కథ చెప్పవలసివుంటుంది. నదీ ప్రవాహం జరుగుతున్నది. ఒక తోడేలు పైన నీరు త్రాగుతూ ఉంది. క్రింద ఒక గొర్రె నీరు త్రాగుతూ ఉంది. పైన నీరు త్రాగే తోడేలు.

Why are you myddying my water.
లని గదాయించడం జరుగుతుంది.

Sir, You are muddying my water.
అని గొర్రె చెబుతుంది. ఈనాడు మనం ఆ పరిస్థితులలో ఉన్నాము.

Sir, we are self - sufficient in food production and energy.

ఈ రోజున మహారాష్ట్రకు కాని కర్నాటకకు కాని ఇచ్చినటువంటి వాటరును ట్రాప్ చేసుకొని మనం క్రింద ప్రోజక్టులు కట్టుకొనడం లేదు. అక్కడనుంచి వాటరు ఏదైతే సీపేజి అవుతున్నదో, అక్కడనుంచి వాటరు వచ్చి ఏదైతే వృథాగా సముద్రంలో కలుస్తున్నదో ఆ వాటరును వాడుకోవాలనే ఉద్దేశంతో ఈ రోజున మనం ఇక్కడ ఈ ప్రోజక్టు కట్టుకొంటున్నాము. మద్రాసు నగర వాసుల దాహం తీర్చడానికి, అదేవిధంగా అనావృష్టితో కరువు పీడిత ప్రాంతమైనటువంటి రాయలసీమ భూమిని సస్యశ్యామలం చేయడానికి తెలుగు గంగ పథకాన్ని చేబట్టడం జరిగిందని మీ కందరికీ తెలుసు.

1983 సంవత్సరము మే 5వ తేదీన మద్రాసు ఒక ఉత్సవము చేసుకుంది. ఆ ఉత్సవములో ప్రైమ్ మినిస్టరు, దాదాపు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆ రోజున ఉన్నారు. ప్రైమ్ మినిష్టరు బటన్ స్విచ్ ఆన్ చేస్తే తెలుగు గంగ మోడల్ మ్యాప్‌బల్బు వెలగడం జరిగింది. ఎక్కడెక్కడ ఏ ఏ ప్రాజెక్టులు, ఏ ఏ రిజర్వాయర్లు ఉన్నాయో, రాయలసీమకు ఇరిగేషన్‌కు ఎంతవరకు వాటరు యివ్వగలుగుతామో సుస్పష్టముగా చూపగలిగింది. ఆ రోజున మాట్లాడినటువంటి వక్తలు

"This is a shining example of inter - state cooperation,

అని ఎన్నో విధాలా మాట్లాడి ఇప్పుడు దీనిని తిరగ దోడడం జరిగింది. రెండు సంవత్సరాలు తరువాత ఈ రోజున ఎవరో అడ్డంకులు చెబితే ఇది చర్చించవలసిన విషయం కాదని - ఇంతకుముందు శాసనసభ్యులు ఆ విషయం మాకు అవసరంలేదని అని చెప్పడం జరిగింది. మిగిలిన నీరు - సముద్రములోనికి పోయే నీరు XX వేస్టునీరు వాడుకుంటున్నామని దాని వలన ఎవరికి నష్టము జరగదని మనవిచేస్తున్నాను. శ్రీ మైసూరారెడ్డి డా॥ రాజశేఖర్ రెడ్డి గారు ఎస్యూర్డ్ వాటరు క్రింద మీరు ఎందుకు ప్రిఫరెన్సు తీసుకోలేదని

అడిగారు మరల 900 టి యం సి వాటరు ఎలోకేట్ చేశారు. ఎలోకేట్ చేసిన ఇందు సు-భి పేపరు మీద ఎకనామిక్ ఆఫ్ వాటరు రిసోర్సెస్ గ్రూప్ ఆఫ్ మొదటి స్టేజెస్ ఆఫ్ కెనాల్, డైవర్షను ఆఫ్ గోదావరి స్కీము గురించి చూపించారు. తెలుగు గంగను ప్రభుత్వము అంగీకరించలేదు అని చెప్పి - ఈ రోజున ఉన్నటువంటి సర్ప్లస్ వాటరును వాడుకోవాలనే ఉద్దేశ్యముతో కొన్ని ప్రాజెక్టులను చేపడుతున్నాము. శ్రీశైలం రైట్ కెనాల్ చేపట్టినాము. తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతమైన మహబూబునగర్ జిల్లాలో మున్నూర్ ప్రాంతము దగ్గర లిఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టు చేపడుతున్నాము, ఈ రోజున తెలుగు గంగ గురించి ఎస్యూర్డ్ వాటరు అని క్లియరెన్సు తీసుకుంటే మిగతా ప్రాంతాల వారికి నష్టము చూపించవలసి ఉంటుంది. కర్నాటక ప్రభుత్వము ఆ రోజున చెప్పింది - ఆ రోజున సెంట్రల్ గవర్నమెంటు చెప్పింది – మిత్రులు చెప్పారు - సర్ప్లస్‌వాటరు ఉందని. అది ఎక్కడ ఉంది డిఫెక్ట్. 2008 వరకు అని క్లియరుగా బచావత్ ఎవార్డు యిచ్చింది. **Krishna Water disputer Tribunal** అంతే సుప్రీం కోర్టు స్టేటస్‌గల ట్రిబ్యునల్ ఆ ఎవార్డును, ఆ జడ్జిమెంటును కేంద్ర మంత్రి శ్రీ శంకరానంద తిరగతోడు తున్నారని చెప్పక తప్పదు. ట్రిబ్యునల్ ఎవార్డు యిచ్చినప్పుడు పాటించడం సబబు. ఏమీ ప్రాం సంబంధం లేనటువంటి రాజ్య సభ సభ్యుడు, హర్యానాకుచెందిన సభ్యుడు శ్రీ సుశీల్‌చంద్ ఒక సంగతి చెప్పారు.

**"Punjab and Haryana, Rajasthan have asked over and over again and inspite of three agreements reached earlier, still the question of Rabi, Beas, Sutlej waters is hanging fire. There is no tribunal, no solution. All the Chief Ministers and the Prime Minister of India were signatories to the agreement but no sanctity is attached even to that agreement.**

**The southern States seem to be fortunate in that a Tribunal was there.**

వారు చెప్పిన ఉద్దేశ్యము దక్షిణాది రాష్ట్రాలకు ట్రిబ్యునల్ జడ్జిమెంటు ఉంది. ఆ జడ్జిమెంటు ప్రకారం వారు నీరు వాడుకోవచ్చు నని చెప్పారు. పోస్టు బి. కృష్ణా వాటరు, ట్రిబ్యునల్ చూస్తే దానికి వాల్యూ ఉండదని చెప్పడం జరుగుతూ ఉంది. మనస్సులో ఏదో ఉంచుకుని ట్రిబ్యునల్ జడ్జిమెంటు ఏదో తిరగతోడాలనే ఉద్దేశ్యముతో ఉంది ముఖ్య మంత్రిగారిని చర్చలు జరుపుకోవాలి అని ఆహ్వానిస్తూ ఉంటే దీనికి సొల్యూషను చేసుకో దానికి ముఖ్యమంత్రిగారు వెనుకాడుతున్నారని చెబుతున్నారు. సివిల్ కోర్టులో డిక్రీ అయినతరువాత మరలచెట్టుక్రింద కూర్చుని పంచాయతీచేస్తున్న ధోరణిగాఉంది. క్లియర్‌గా ఎవార్డు ఉంది. కొంత మంది సభ్యులు ఇడుక్కి ఫండ్సు ఎలోకేషను గురించి చెప్పారు.

కందలేదు. పిట్ట కండేలు గ్రామాల మష్య పనులు చేపట్టానని, కడప జిల్లాలో మాత్రము తెలుగుగంగ గురించి పనులు జరపడం లేదని శ్రీ మైసూరారెడ్డి గారు చెప్పారు. దానికి కారణము యిదివరలో ఉన్నటువంటి కడప మాజీ శాసనసభ్యులు గవర్నమెంటు టెండర్సు పిలిస్తే వారు దాంబులు తీసుకుని వెళ్ళి మాకు రావాలి అంటే మాకు రావాలి అని వాగ్వివాదము చేసి సందుపలన... 8 మాసాలు ఆలస్యమైంది...

డా. య. వి. మైసూరారెడ్డి : ఆ యం.యల్.ఏ గారి పేరు చెప్పండి.

( ఇన్‌టరప్షన్ )

ఒప్పుకోము, ఒప్పుకోము - పేర్లు చెప్పమనండి. ఆ పార్టీకి చెందిన వారే వారు. పేర్లు చెప్పమనండి.

శ్రీ కె.ఇ కృష్ణమూర్తి : వారు ఇక్కడ లేరు కాబట్టి వారి పేరు యిక్కడ ప్రస్తావన చేయదలచుకోలేదు.

డా. శ్రీ యం. వి. మైసూరారెడ్డి : పేరు చెప్పమనండి. ధైర్యంఉంటే చెప్ప మనండి. నేను సవాల్ చేస్తున్నాను. ఆ పార్టీకి చెందిన వారే. ఈ దినము కూడా వారి పార్టీలోనే ఉన్నారు.

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి : ధైర్యము, సిద్ధఆనే మాటలు ఉపయోగించ కూడదు. దయచేసి సభ్యులకు చెప్పండి అధ్యక్షా...

డా. యం. వి. మైసూరారెడ్డి : ఎందుకు మాట్లాడకూడదు....

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : ధైర్యం అంటున్నారు... ఇదేదైనా దాక్సింగు అను కుంటున్నారా......

**Do you think it is a wrestling match here?**

ఈ ప్రాజెక్టుకు ఏడవ ప్రణాళికతో 444 కోట్ల రూపాయలు ప్రతిపాదించడం జరిగింది. 1985-86 సంవత్సరములో దాదాపు దాదాపు 44 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 112 కోట్ల రూపాయలలో 47 కోట్ల రూపాయలు తమిళనాడు ప్రభుత్వము యిచ్చింది. గత సంవత్సరము 32 కోట్ల రూపాయలు కేవలం రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు పెట్టింది. వచ్చే సంవత్సరమునకు 75 కోట్ల రూపాయలు బడ్జెట్ ఎలాట్‌మెంట్ జరిగింది. మనకు ఈ రోజు వరకు సి. డబ్ల్యు. సి క్లియరెన్స్ రాక పోవడం వలన ప్రాజెక్టు నిలిచిపోవడం - ఎన్నో ప్రాజెక్టులు ఆగుతున్నాయి కూడా. తమిళనాడు ప్రభుత్వం వెనుకాడుతున్నది. అక్కడ నుంచి 120 కోట్ల రూపాయలు

రావలసి ఉంది. సి డబ్ల్యు సి రాకపోవడము వలన కొంత వెసులుబాటు ఏర్పడ ఒరుగు తున్నది.

అయినా ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు తెలుగుగంగ పథకం మాత్రం ఎప్పటికీ ఆగదు. ఎట్టి పరిస్థితులలోనూ తెలుగుగంగ పథకం తప్పనిసరిగా కొనసాగితీరుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

(చప్పట్లు)

తెలుగుగంగ పథకం గురించి పెద్దలు చాలా చక్కటి సూచనలు చేశారు. వారు ఎంతో తోడ్పడ్డారు. వారందరికీ నా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, తెలుగుగంగ కేసు చాలా స్ట్రాంగ్‌గా ఉందని మనందరికీ సంపూర్ణమైన విశ్వాసం ఉంది. ఈ విషయంలో ఎవరికీ అనుమానం లేదు. బచావత్ ఎవార్డు మన ఫేవర్‌లో ఉంది. సర్‌ప్లస్ వాటర్‌ను వాడుకొనేందుకు కూడా అవకాశం కలుగజేశారు. కనుక మనం భయపడవలసిన అవసరం లేదు. అయినా కేంద్రంతో సమావేశానికి పిలిచినప్పుడు వెళ్ళవలసిన అవసరం వుంది. మనది వీక్ కేస్ అయితే భయపడాలి. కాని మనది స్ట్రాంగ్ కేస్, ఎట్లాగూ గెలుస్తాము. ముఖ్యమంత్రిగారు అక్కడ కూడా సక్సెస్ అవుతారని మాకు సంపూర్ణమైన విశ్వాసం ఉంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు తప్పకుండా అక్కడ సమావేశానికి వెళ్ళి తెలుగుగంగ ప్రాజెక్టును క్లియరెన్స్ తేవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో అమూల్యమైన సూచనలు చేశారు. ఎవరు ఉద్యమాలు లేవదీసినా సరే దీని విషయంలో పూర్తిగా సహకరిస్తామని జాతీయ భావంతో గౌరవ సభ్యులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేసినందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. బచావత్ ఎవార్డులో కృష్ణా నదిలో మొత్తం 2060 టి. ఎం. సి. ల నీరు ప్రవహిస్తున్నదని తెలిపారు. దీనిలో ఏమి అనుమానం లేదు. ఈ నీటిలో 800 టి. ఎం. సి. ల నీరు ఆంధ్రప్రదేశ్‌కు, 700 టి. ఎం. సి. ల నీరు కర్ణాటకకు, 560 టి. ఎం. సి. ల నీరు మహారాష్ట్రకు కేటాయించడం జరిగింది. 75 పర్సెంట్ డిపెండెబిలిటీ అంటే 100 సంవత్సరాలలో 75 సంవత్సరాలు నీరు ఇదే విధంగా ప్రవహిస్తుంటే అంటే 2060 టి. ఎం. సి. నీరు లభిస్తే ఉండే మిగిలిన 25 సంవత్సరాలు అంత నీరు ఉండకపోవచ్చు. ఏదైనా అనివార్యమైన ప్రకృతి వైపరీత్యాల వల్ల నదిలో నీరు తగినంతగా లేకపోతే ఆఖరున ఉన్నది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమే గనక పూర్తిగా నష్టపోయేది ఆ రాష్ట్రమే కాబట్టి ఇప్పుడు ఏదైనా మిగులు నీరు ఉంటే దానిని వాడుకొనే పరిపూర్ణమైన హక్కు ఆంధ్ర ప్రదేశ్‌కు కల్పించడం జరిగిందని అందులో స్పష్టం చేయబడింది.

(అంతరాయము)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- వారు చెప్పింది ఒప్పుకొంటాము. రైపేరి యన్ రైట్స్ అని ఉందా లేదా చెప్పమనండి.

(ఈ సందర్భంలో సర్వశ్రీ డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి, ఎం. వి. మైసూరా రెడ్డి, ఎ. ధర్మారావు, తదితరులు లేచి తీవ్ర అంతరాయం కల్పించారు)

Mr. SPEAKER : Hon' ble Chief Minister garu is on his legs. Afterwards you canask. when the Chair requests. I hope you will oblige.

(Then, all the Members took their seats)

శ్రీ ఎన్. టి. రామారావు :- రెండు స్కీమ్సు గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి పబ్లికేషన్‌లో వారు సుస్పష్టం చేశారు.

'A' will come into operation on the date of the publication of the decision of the Tribunal in the official Gazette under Section 6 of the Inter-State Water Disputes Act 1956."

ఎప్పుడైతే ట్రిబ్యునల్ ఎవార్డును కేంద్ర ప్రభుత్వం ఆమోదించి గెజిట్ పబ్లికేషన్ చేయడం జరిగిందో అప్పుడే స్కీమ్-ఎ అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఆ తరువాతే బి-స్కీము వస్తుంది. ముందు ఎ-స్కీమును అమలు చేయడం జరుగుతుంది. దాని ప్రకారమే ఈనాడు మిగులు నీటిని వాడుకోవడం జరిగింది. నేను మరి చేసేది ఏమిటంటే నాకు ఉండే అధికారాన్ని తీసుకుపోయి ఇంకొకరి చేతిలో పెట్టడానికి మాత్రం నేను అంగీకరించను. నేను ఈ విషయంలో సుస్పష్టంగా ప్రైమ్ మినిస్టరుగారికి ఉత్తరం వ్రాయడం జరిగింది. అందులోని కొన్ని భాగాలు మీకు చదివి వినిపిస్తాను.

The finality of the Tribunal Award cannot allowed to be undermined in the form of objections to Telugu Ganga Project. we have already clarified the position in our replies to Central water Commission. Nor any Inter-State meeting of whatever level it has proposed is competent to reopen or renegotiate issues judicially settled by the Tribunal after seven long years of thou-ghtful deliberations.

ఏదైనా సరే పునఃపరిశీలించే అవకాశం కల్పించామన్నారు. అయితే పునఃపరిశీ లించాలనే విషయం వచ్చినప్పుడు మాకు ఏదైనా నష్టం జరగవచ్చు, కాబట్టి మా అధి

కారాన్ని, హాస్యాలాస్పదం చేశారు, మా ఆత్మ గౌరవాన్ని రాచట్టుపెట్టామని సుస్పష్టంగా చెప్పడం జరిగింది.

Dr. Y. S. RAJASEKHARA REDDY : 'Shame', without obtaining permanent riparian rights.

(Dr. Y. S. RAJASEKHARA REDDY came out of his se-at)

మేము అడిగేది పర్టినెంట్ పాయింట్. రైపేరియన్ రైట్స్ విషయం ఉందా లేదా? Without obtaining the permanent riparian rights అని అదే book లో ఉన్నదా లేదా?

రైపేరియన్ రైట్స్ ఉందనే విషయం చెప్పకుండా పిల్లి కళ్ళు మూసుకొని ఎవరూ చూడడంలేదు అని అనుకొన్నట్టుగా అనుకొంటున్నారు. పర్మినెంట్ రైపేరియన్ రైట్స్ అనేది ఉంది. అది చెప్పకుండా ఆంధ్రుల ఆత్మాభిమానం అని అనడం ఏమిటి?

(Many members from the Treasury Benches stood up at one time and interrupted)

శ్రీ ఎన్. టి. రామారావు :- ఈ విషయాలను రామకృష్ణ హెగ్డేగారు సుస్పష్టం చేశారు.

He however made it clear that Karnataka could not preve-nt Andhra Pradesh from going ahead with the Telugu Ganga pr-oject as long as it did not violate the Bachawat Award. It is clear in his statement.

వారికి లేని అనుమానాలు మనకు ఎందుకు వస్తున్నాయో, ఇదేమిటి, అదేమిటి అనే అనుమానాలు ఎందుకు వ్యక్తం చేస్తున్నామో అర్థం కావడంలేదని నేను సుస్పష్టం చేస్తున్నాను. ఈనాడు 830 టి. ఎం. సి. ల నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నదని కృష్ణారావుగారు రిపోర్టు ఇచ్చారు.

ఎస్యూర్డు వాటర్ అంటున్నారు. అది కేటాయించడం జరిగింది. ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాలు, మెట్ట ప్రాంతాలు ఉన్నాయి. త్రాగడానికి కూడా నీరు లేకుండా బాధపడే ప్రజానీకం ఉంది. వారి కోసం నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి. వాటర్ ఈజ్ ఎస్యూర్డు. నాట్ ఎస్యూర్డు వాటర్, ది వాటర్ ఈజ్ ఎస్యూర్డు ఫర్ దెం; బికాజ్ దేరీజ్ ఎక్సెస్ వాటర్‌దేర్. 830 టి.ఎం.సి.ల నీరు వృధాగా సముద్రములోనికి పోతోంది;

అని నమ్మకపోవడం దురదృష్టకరమైన విధానం అని నేను మనవి చేస్తున్నాను. ఇదే సందర్భంలో మీకు తెలియజేస్తున్నాను. ఈనాడు శ్రీశైలము ఎడమ కాలువకు ఇంకా క్లియరెన్సు రాలేదు. ఏ ప్రాంతంలో అయినా సరే ఎక్కడ వెనుక బడిన జిల్లా ఉన్నా అక్కడి ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం విస్మరించడం జరుగదు అని నేను సుస్పష్టం చేస్తున్నాను. కాబట్టి విశ్వాసంతో గౌరవంతో అభిమానంతో మనందరం కలసి ఈసమస్యను పరిష్కరించుకోవాలి. మనకు ఉన్న అధికారాన్ని ఇంకొకరి జేబులో పెట్టడమో వారి నిర్ణయాలకు వారి దయాభిక్షానికి పూర్వోపదమో అది మాత్రం నాకు సమ్మతం కాదని నేను సుస్పష్టం జేస్తున్నాను. కాబట్టి ఈ విషయంలో మనకు మిగులు నీరుఉన్నది. వాడు కుందాము. వాటర్ షేర్ ఎస్యూర్డు ఫర్ అదర్ ప్రోజెక్టు. తమిళనాడుకి కూడా రామ చంద్రన్‌గారికి సుస్పష్టం చేశాము. 60 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం మీదు ఇవ్వాలి. మూడు సంవత్సరాలు అని. ఈనాడు మనమే ఈ విధంగా వాగ్వాదాలకుపోస్తే ఇక వారు కూడా వారికి సాధ్యమైనంత వరకు జాగు చేయడానికే ప్రయత్నిస్తారు. కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది అని మన సమస్యను ఈ విధంగా బహిర్గతం చేసుకుని ఒకరిని ఒకరు అనుమానించుకుంటూ ఈ విధంగా పోయినట్లయితే మన రాష్ట్ర ప్రగతిని సాధించలేమని సుస్పష్టంగా గౌరవనీయమైన సభకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ తెలుగుగంగ ప్రాజెక్టు పనికి ఆటంకము జరగదు అని గౌరవనీయ సభ్యులకు తమ ద్వారా హామీ ఇస్తున్నాను. ప్రత్యేకంగా ప్రభుత్వము దీనిని తే దానికి ప్రయత్నిస్తుందని ఆత్మ గౌరవాన్ని అమ్ముకోకుండా మనందరము సమిష్టిగా మన రాష్ట్రం యొక్క భవిష్యత్తుకి కృషి చేయవలసినదిగా ప్రతి ఒకరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా అభివందనాలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను,

ఇంటరప్షన్సు.

డాం. ఎం.వి. మైసూరారెడ్డి :- ఇంతవరకు చాలా మంది పెద్దలు ఇక్కడ మాట్లాడుతూ ఏ విషయం ఎత్తినాగాని మా నెత్తి మీదకి నెడుతూ ఉన్నారు. మినిష్టరు గారు చెప్పినట్టు నేను కూడా ఒక సామెత చెప్పదలచుకున్నాను. పైన పులి నీళ్ళు త్రాగుతున్నది.క్రింద మేక నీళ్ళుత్రాగుచున్నది.మేకనుచూసి పులి నిన్ను చంపుతాను అన్నది.ఎందుకు అని అంటే ఆరునెలల క్రితం నీవు నన్ను తిట్టినావు అందుకని ఇప్పుడు చంపుతాను అన్నది. నేను పుట్టి మూడు నెలలే అయింది ఆరు నెలల క్రితం నిన్ను ఎట్లా తిడతాను అంటే నువ్వు కాకపోతే మీ అమ్మ తిట్టింది అందుకని నిన్ను చంపుతాను అందట. అట్లా ఉంది.

(ఇంటరప్షన్సు)

ఈ సర్ప్లస్ వాటర్ విషయంలో 2,600 టి.ఎం.సి. కృష్ణానదిలో ప్రవహిస్తూ ఉంది. స్కీము ఎ ప్రకారం అందులో 800 టి.ఎం.సి. ఇచ్చాను. మిగులు నీటిని 2000

సంవత్సరం వరప వాడుకునేందుకు స్వేచ్ఛ ఉంది. హక్కు మాత్రం లేదు. అటు వంటి హక్కులేని నీరు రాయలసీమకు ఇస్తామని మీరు అంటున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు రిపోర్టులోనే చెప్పారు అయితే కట్టిన ప్రాజెక్టులలో నాగార్జున సాగరు అయితే నేమి, కె.సి. కెనాల్ అయితేనేమి, ఎగువ కాలువ అయితేనేమి కట్టిన వాటిలో ఏలొకేట్ చేసిన ప్రాజెక్టులలో కృష్ణా డెల్టాకు అయితే ఈ మిగులు నీరు వాడుకునే దానికి స్వేచ్ఛ ఉందిగాని హక్కు ఏమీ లేదు. ఆ సంవత్సరంలో నీరు ఉంటే రైతుకి పంటవేసుకోమని చెబుతాము లేకపోతే పంట వేసుకోవద్దని చెబుతారు అంటున్నారు. ఇతర ప్రాంతాలలో మూడు పంటలు పండించుకుంటూ కరువు కాటకాలతో వస్తున్న ఈ రాయలసీమ ప్రాంతానికి కనీసం మెట్ట పైరుకి నీరు ఇస్తే రొటేషను మీద నీరు ఇస్తాము అన్నారు.

(ఇంటరప్షన్సు)

రాయలసీమకు మిగులు నీళ్ళు ఆనేదానికే అభ్యంతరం చెబుతున్నాను. తుంగభద్ర ఎగువ కాలువ అయితేనేమి, శ్రీశైలము కుడికాలువ అయితేనేమి ఎస్యూర్డ్ వాటర్ మాకు ఇస్తారా లేదా అని అడుగుతున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని మేజర్ ఇర్రిగేషన్ శాఖ మంత్రిగారిని కూడా సవినయంగా ఒక్క విషయం ఆలోచించి మళ్ళీ ఇక్కడే చెప్పమని కోరుతున్నాను. దానితో మైసూరారెడ్డి గారికి గాని రాజశేఖర రెడ్డిగారికి గాని రాయలసీమ వాసులకు గాని ఎవరికైనా గాని ఏమైనా సందేహం ఉంటే నివృత్తి అవుతుంది. చేయడానికి అవకాశం ఉంది. మన కేసును ఢిల్లీలో వాదించడానికి సెంట్రల్ వాటర్ కమీషన్‌లో వాదించడానికి బచావత్ కమిటీ రిపోర్టు పరిభాషతో మాట్లాడడానికి ఎస్యూర్డు వాటరు సర్ప్లస్ వాటరు అని మాట్లాడుతున్నాము. ఎస్యూర్డ్ వాటర్ 800 టి.ఎం.సి.లు సర్ప్లస్ వాటరు 800 టి ఎం సి. లు కేటాయింపు లేదు. దానిని గురించి వాదించినప్పుడు సర్ప్లస్ వాటరు అని వాదించి మన కేసు గెలవడానికి ప్రయత్నిస్తున్నాము. గెలిచి తీరుతాము కట్టుకుని తీరుతాము, కాని రాయలసీమకు మాత్రం వారు చెప్పినట్టుగా మొదటి పంట రెండవ పంట వర్షాలు అని కాకుండా ఇస్తాము లేకపోతే లేదు అన్నట్టుగా కాకుండా రాయలసీమకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే నీరు తెలుగుగంగ ద్వారా అది ఎస్యూర్డు వాటరే, ఆంధ్రప్రదేశ్ వరకు తెలుగుగంగకి ఏలాంటి పరిమితం లేకుండా నీరు ఇచ్చి తీరుతాము శ్రీశైలము నుండి, దానికి పరిమితం లేదు. మన కేసులో వాదించే ఎస్యూర్డ్ వాటరు సర్ప్లస్ వాటర్ అనే పరిభాషకి మన రాష్ట్రంలోపల శ్రీశైలం అంటే తెలుగుగంగ ద్వారా ప్రవహించే నీటికి అది సర్ప్లస్ అనే మాట కాదు ఎస్యూర్డు అనే విషయాన్ని

ఒకసారి నిర్ద్వంద్వంగా ప్రకటిస్తే సామాన్య ప్రజలకు అనుమానం లేకుండా పోతుంది. అని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :- రాయలసీమ కరువు ప్రాంతం అనేది అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు ఇంత ఆవేశంగా చెప్పాల్సిన అవసరంలేదు. ఇర్రిగేషన్ మంత్రిగారు చక్కగా చెప్పారు. కాంగ్రెస్ వారు ఎంత ప్రవోక్ చేసినా ఆయన ప్రవోక్ కాలేదు. కాని ముఖ్యమంత్రిగారు ఉద్రేకంగా చెబుతున్నారు. దాని వల్ల సమస్య పరిష్కారం కాదు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- ఈ సభలో దీనికి న్యాయం జరగనే జరగదు (పుస్తకాలు విసిరి వేసి సభ నుంచి నిష్క్రమించారు.)

శ్రీ నాయని నరసింహారెడ్డి :- రాయలసీమకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వము ఉదార భావము తీసుకుని రాయలసీమకు న్యాయం చేసే దానికి సర్ప్లస్ వాటరు అనేదాంట్లో డిఫరెన్సు లేకుండా ప్రత్యేకమైన ఏర్పాటు చేసినిజంగా వారికి న్యాయం జరిగేటట్లుగా చేయాలని కోరుతున్నాను.

SRI G.V. SUDHAKARA RAO :- I want to add one more point. To-day the controversy is not only about Telugu Ganga but it is a question of total availability of water to be distributed between Telengana and Rayalaseema -- through the left canal to Telangana and left branch canal to Rayalaseema. I wanted to know how much total quantity of water the Government wanted to allotate from Srisailam and how it is distributed between the Telugu Ganga and Rama Rao canal?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, యింతకు ముందు నా సమాధానంలో చెప్పాను. మనం యీ సర్ప్లస్ వాటర్ నుంచి ఎన్నో వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులు కట్టుకోవాలి. అటువంటి వాటిలో ముఖ్యంగా శ్రీశైలం కెనాల్ నుంచి 80 టి.ఎం.సి. వాటర్ యివ్వాలి. అదే విధంగా రాజేశ్వరరావుగారు మాట్లాడినట్లు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు ప్రపోజ్ చేసినపుడు అప్పుడే అవి పూర్తి చేసి ఉంటే యీ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. అది వాస్తవమే. అందువల్లనే రాజశేఖరరెడ్డిగారు కోపం ఎవరి పైనో చూపించారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి :- నేను ఎవరి మీద కోపం చూపించడం లేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఇపుడు రాయలసీమకు యీ నీటి సప్లయిలో అన్యాయం జరిగిందంటున్నారు. ఈ రోజు రాయలసీమకు అన్యాయం జరుగకూడదే ఉద్దేశ్యం

తోనే యీ ప్రభుత్వం ఉన్నది. అందుకొరకే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్, రైట్ బ్యాంకు కెనాల్ పనులు జరుగుతున్నాయి. అదే విధంగా యీ రోజు 1,95,000 ఎకరాలు నుంచి 2 లక్షల ఎకరాలకు నీరు యివ్వాలనే ఆలోచన చేస్తున్నాము అంటే మొత్తం 8 లక్షలు ఎకరాలు లెఫ్ట్ కెనాల్ క్రింద, 8 లక్షల ఎకరాలు రైట్ కెనాల్ క్రింద మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు వస్తుంది. ఇంకా శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణా పెన్నార్ క్రింద 8, 12 వేల ఎకరాలకు నీరు అందించాలనేదే ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. దానికిగాను యీ అస్యూర్డ్ వాటర్ వాటర్ కావాలని అన్నపుడు శ్రీశైలం నుంచి ఏ వాటర్ అయితే సముద్రంలో కలుస్తుందని అనుకుంటున్నామో దానిని సముద్రంలో పడకుండా ఆ 300 టి.ఎం.సి. వాటర్‌ను అస్యూర్డ్ వాటర్‌గానే మనం వాడుకోవచ్చని చెబుతున్నాను.

(ఇంటరప్షన్స్)

అపోజిషన్ బెంచి నుంచి చాలా మంది సభ్యులు లేచి ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని కోరారు.

శ్రీ ఎన్.టి. రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులైన సుధాకరరావుగారు మాట్లాడిన దానికి నేను సమాధానం చెబుతాను. వారు శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ నుంచి వచ్చే నీటి విషయం అడిగారు. 30 టి.ఎం.సి. వాటర్ బచావత్ ఎవార్డు ప్రకారంగా మిగులు నీరు వాడుకోవచ్చును. అది టన్నెల్ ద్వారా సప్లయి చేయాలా లేక రెగ్యులేటర్ ద్వారా నీటిని సప్లయిచేయాలా అనేదాని మీద అఖిలపక్ష సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. టన్నెల్ వేస్తే చాలా సంవత్సరాలు పడుతుందనే భయంతో యీ ప్రభుత్వం ఆలోచనచేస్తున్నది. ఈనాడు లెఫ్టు కెనాల్, రైట్ కెనాల్ అనేది లేకుండా ఏవిధంగానయినా రాయలసీమకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతోనే యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. బచావత్ కమీషన్ రిపోర్టు ప్రకారం మనం 2000 ఎ.డి. వరకూ కూడా నీరు మనకు ఎలాటుచేసినది వాడుకోవచ్చును. దానికి ఎగ్రిమెంటు ఉంది, కాని 2000 ఏ.డి. దాటిపోతే ఆ నీరును వాడుకోవడానికి మనకు అభ్యంతరం ఉంటుందని చెబుతున్నాను.

శ్రీ వాయని సరసింహారెడ్డి :- అఖిలపక్ష సమావేశంలో టన్నెల్ గురించి చెప్పారు. లిఫ్టు యిరిగేషన్ గురించి కూడా చెప్పడం జరిగింది.

**SRI G. V. SUDHAKARA RAO :-** I asked how much water you are going to utilise under Srisailam in the name of surplus water ?—the canal and the regulater ?

లెఫ్ట్‌కెనాల్ నుంచి ఎంత వాటర్ వస్తుంది, రైట్‌కెనాల్ నుంచి ఎంత వాటర్

నస్తుంది వాటి కెపాసిటీ ఎంత తెలుగుగంగ ద్వారా మనము సర్‌ప్లెస్ వాటర్‌ను ఏ కెపాసిటీలో వాటుకుంటున్నాము. ఎస్యూర్డ్ వాటర్ ఎంత అనేది ముఖ్యమంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎన్. టి. రామారావు :- అసలుమిగులునీరు 800 టి.ఎం.సి. వాటర్ కృష్ణా రివర్‌నుంచి సముద్రంములోకి వృధాగా పోతున్నదని, ఆ నీరు సముద్రములోకి పోకుండా ఆ నీటిని వెనుకబడిన ప్రాంతాలలో కట్టబోతున్న ప్రాజెక్టులకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత యివ్వడం కోసమే యీ ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని యిక్కడ అందరుసభ్యులకు కూడా తెలుసు. కేవలం తమిళనాడువారు వారి వాటాగా తెలుగుగంగ ప్రాజెక్టుకు రు. 47 కోట్లు యిస్తే మనవాటాగా 45 కోట్లరూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కాబట్టి ఏఏ ప్రాంతాలకు ఎంతెంత నీరు అందివ్వాలో ఆవిధంగాచేయడం జరుగుతుంది. ఇపుడు మొదటే అనుమానాలతో ఉన్న నీటిని వాడుకోకుండా చేసుకోవడం మంచిదికాదు. ఎవరు పునః పరిశీలన చేయవలసిందని అడిగితే మనం తరువాత చూసుకోవచ్చును. ఇప్పుడు ఏమీ అనుమానాలు పెట్టుకోవద్దని మనవిచేస్తున్నాను

శ్రీ జి. వి. సుధాకరరావు :- తెలుగుగంగ ప్రాజెక్టుక్రింద ఎన్ని టి. ఎం. సి. వాటరు వాడవలెనుకున్నారు. కెనాల్ రెగ్యులేటర్ కెపాసిటీలు ఎంత ?

శ్రీ ఎన్. టి. రామారావు : తెలుగు గంగకు 29 టి ఎం.సి. వాటర్, లెఫ్ట్‌కెనాల్‌కు 80 టి.ఎం.సి. వాటర్ కేటాయించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : నేను చెప్పిన విధంగా అందరి సందేహాలు తీరాలంటే ఎస్యూర్డ్ వాటర్ తెలుగుగంగ ద్వారా మన రాష్ట్ర పరిధిలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి యిచ్చే 29 టి.ఎం.సి. వాటర్‌కూడా ఎస్యూర్డ్ వాటర్‌అని ఈ ప్రభుత్వం యిక్కడ చెప్పలేదా ?

శ్రీ యం ఓంకార్ : ఒక ముఖ్యమైన విషయం. ఈ చర్చల సందర్భంగా అనుకోకుండా లెఫ్ట్ బేంక్ కెనాల్ విషయం గురించి వచ్చింది. దీనికి ముఖ్యమంత్రిగారు ఇచ్చిన సమాధానం చాలా అనుమానస్పదంగా ఉంది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అప్పుడు మేజర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగా వున్న సుధాకరరావుగారి సమక్షంలో చర్చ జరిగినప్పుడు మేము కూడా ఉన్నాం. లెఫ్ట్ బేంక్ కెనాల్‌ద్వారా నల్లగొండజిల్లాలో మూడు లక్షల ఎకరాలకు ఇవ్వబడే 80 టి.ఎం.సి. ల నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకుకేటాయించిన నీరు. అదే సమయంలో 880 టి.ఎం.సి.ల అదనపు నీరు వుంటుంది కనుక ఆ నీటిని కూడా తెలంగాణాలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ లేదా హైదరాబాదు ప్రాంతాలకు తీసుకు రావడానికి వీలుగా బేలన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయాలనీ, అందుకు లెఫ్ట్ బేంక్ కెనాల్ కేరియింగ్ కెపాసిటీ కేవలం 80 టి ఎం.సి.లు మాత్రమే ఉండకుండా ఇంకా

సర్ప్లస్ వాటర్ను తీసుకురావడానికి వీలుగా ఎక్కువ కేరీయింగ్ కెపాసిటీ పు దేట్టు నిర్మించాలని కూడా చెప్పడం జరిగింది. కాని అప్పుడు ఇచ్చిన హామీని ఈ రోజువరకు కూడా నిలబెట్టుకోలేదు. రైట్ బేంక్ కెనాల్ కేరీయింగ్ కెపాసిటీ ఎక్కువ పెట్టారు, కాని లెఫ్ట్ బేంక్ కేరీయింగ్ కెపాసిటీని మాత్రం చాలా తక్కువ పెట్టారు. డ్యాసెస్సులో చెప్పారంటే ఆ టెక్నికల్ వర్డ్ నాకు జ్ఞాపకం రావడంలేదు. మొర్తానికి చాలా చిక్కు పరిస్థితి కల్పించారు. దీనిని సవరించకపోతే ముమ్మందు చాలా ప్రమాదం రాబోతున్నది. నేను పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ చైర్మన్గా ఉన్నప్పుడు డి.ఓ. లెటర్ వ్రాయడంకూడా జరిగింది ఆఫీసర్లు పబ్లిక్ ఎకౌంట్సు కమిటీముందు హామీకూడా ఇచ్చారు. కాని ఆ హామీని నిలబెట్టుకోలేదు. దయచేసి దీనిని గురించి మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER : Hon'ble Chief Minister has to go to see off the President. Therefore, we may now take up next item.

శ్రీ కె ఇ కృష్ణమూర్తి : అధ్యక్షా, రాజేశ్వరరావుగారు చేసిన సూచనను పరిశీలించి వారు చెప్పిన పరిభాషలో రాయలసీమకు "వాటర్ ఈజ్ ఎస్యూర్డ్" అని తప్పని సరిగా మేము చెబుతాము. మిగులు వీటినుంచి ఎలాంటిసందేహాలను తావులేకుండా రాయలసీమకు వాటర్ ఈజ్ ఎస్యూర్డ్, తప్పని సరిగా ఏ ప్రాజెక్టులు చేపట్టామో, వాటన్నింటికీ వాటర్ ఇస్తామని మనవి చేస్తున్నాను. ఇక ఓంకారుగారు చెప్పిన విషయం పరిశీలించి అలాంటి ప్రతిపాదన ఏమైనా ఉంటే తగిన చర్య తీసుకోబడుతుంది.

డాక్టర్ వై ఎస్. రాజశేఖర్ రెడ్డి : కృష్ణమూర్తిగారు ప్రభుత్వం తరఫున "వాటర్ ఈజ్ ఎస్యూర్డ్" అంటున్నారు. అంటే మాకు అర్థం కావడంలేదు. ఎస్యూర్డ్ అంటే ఏమిటి ? ఎస్యూర్డ్ వాటర్ అంటే ఏమిటి ? మా అజ్ఞానం అపారం, మాకు సరిగ్గా అర్థమైచావదు. ఇదెక్కడి అన్యాయం ? దుర్భిక్ష ప్రాంతానికి నీరు ఇవ్వమంటే "ఇట్ ఈజ్ నాట్ ఎస్యూర్డ్ వాటర్ బట్ వాటర్ ఈజ్ ఎస్యూర్డ్" అన్నారు. మాకు అర్థం కాదు, మేము ప్లెయిన్ ఫెలోస్ము.

MR. SPEAKER : We are discuss Demands also. The Members may co-operate.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : సమస్య ఇంతవరకు ఏమీ తెగలేదు. ఎడక్కవేసిన గొంగడి అక్కడే ఉంది. ముఖ్యమంత్రిగారు అదనపు జలాలపై 2,000 సంవత్సరంవాటి వరకు మనకు సంపూర్ణమైన, పరిపూర్ణమైన అధికారం ఉందని అంటున్నారు. కాని అదే సెంటెన్స్లో without acquiring perment riparian rights. అని ఉంది. దానిగురించి మాట్లాడంలేదు దానిగురించికావాలని మరచిపోతున్నారు. ఇదిఎట్లాఉంది అంటే పిల్లికళ్లుమూసుకొని పాలుత్రాగుతూనన్ను ఎవరూ చూడటంలేదు అనిఅనుకొన్నట్టుగా

ఏ.పి. మహారాష్ట్రాలు సర్‌ప్లస్‌వాటర్‌తో ప్రాజెక్టు కట్టుకొని ఆతర్వాతపర్మినెంట్ రైపేరి యన్ రైట్స్ అడుగుతామని మిగతా రాష్ట్రాలవారు అభ్యంతరం తెలుపుతున్నారు. అయితే ఏ సర్‌ప్లస్ వాటర్‌ను అయితే ఇప్పుడు ఎగ్జిస్టింగ్ రివర్ వాటర్ సిస్టమ్స్ ద్వారా వాడుకొంటున్నామో దానికి ఎవరూ అభ్యంతరం చెప్పడానికి వీలులేదు. ఇప్పుడున్న 800 టి.ఎం.సి.ల ఎస్యూర్డ్ వాటర్‌లోనే కొంత మిగిలితే తెలుగుగంగ ప్రాజెక్టుగానీ, హైలెవల్ కెనాల్ గానీ, తుంగభద్ర వద్ద, చిత్రావతి వద్ద ప్రాజెక్టులుగానీ కట్టుకొంటే తప్పు కాదు. కాబట్టి ఎస్యూర్డ్ వాటర్‌ను వాడుకొని చేస్తేనే తప్పు మిగతా వాటర్ వాడుకొంటామంటే ఈ అబ్జక్షన్‌ను క్లియర్ చేయించలేమని చెప్పండి.

MR. SPEAKER ; Let us take up other items.

( MR. DY. SPEAKER IN THE CHAIR )

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : జవాబు చెప్పారా ? చెప్పే ఉద్దేశ్యంలేదా మీకు ? మీసమయం ముఖ్యం. మేము అన్నమో రామచంద్రా అనిఅంటుంటే మీప్రోగ్రామ్స్ ముఖ్యం, ముఖ్యమంత్రిగారికి, మీకు.

## CALLING ATTENTION MATTERS

### re : Misappropriation of Lakhs of Rupees by the Engineering wing of Sri Venkateswara University

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు :- అధ్యక్షా, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఇంజనీరింగు విభాగంలో భవనాలు మొదలైన వాటి నిర్మాణంలో లక్షలాది రూపాయల దుర్వినియోగానికి సంబంధించి ప్రభుత్వానికి ఎట్టి విజ్ఞాపనలు అందలేదు.

2. అయితే, 7-8-1984 తేదీన ఒక దొంగతనం జరిగినట్లు తెలిసింది. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్టోర్సులో వున్న నిల్వల నుండి దాదాపు రూ 4,200/- విలువ చేసే 25 మిల్లీ మీటర్ల 19 టార్ స్టీల్ రోడ్లను స్థానిక ఇనుప వ్యాపారి ఆవరణ లోనికి ఎత్తుకు పోయినట్లు నివేదించారు. ఈ విషయం గురించి 8-8-84న తిరుపతిలోని సెంట్రల్ క్రైం స్టేషనుకు తెలియజేయగా ఆ పోలీసులు దర్యాప్తు చేసి వ్యాపారి ఆవరణ నుండి స్టీలును స్వాధీనం చేసుకున్నారు. ఐ.పి.సి. 409 సెక్షను క్రింద శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని అసిస్టెంటు ఇంజనీరుపై కేసు నమోదు చేసి, 12-8-84 తేదీన ఆయనను అరెస్టు చేశారు. విశ్వవిద్యాలయ అధికారులు కూడా ఈ విషయాన్ని దర్యాప్తు కోసం సి.బి.సి.ఐ.డి కి నివేదించారు. వారి నివేదిక అందవలసి ఉంది.

3. 19-8-84 తేదీన అసిస్టెంటు ఇంజనీరును సర్వీసు నుండి సస్పెండ్

చేశారు. అసిస్టెంటు ఇంజనీరు తనపై అందజేసిన సస్పెన్షను ఉత్తరువులపై హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. కాని హైకోర్టు దానిని అనుమతించకుండా, విచారణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయవలసిందిగా విశ్వ విద్యాలయాన్ని ఆదేశించింది.

హైకోర్టు ఆదేశాల ప్రకారం, విశ్వ విద్యాలయ అధికారులు ఈ కేసును 26-5-1984న ఏర్పాటు అయిన స్టాండింగు బోర్డుకు నివేదించారు. ఆ బోర్డు సవివరంగా విచారణ జరిపిన తరువాత, అసిస్టెంటు ఇంజనీర్‌పై కేసు రుజువు అయిందని పేర్కొని ఆయనను సర్వీసు నుండి డిస్మిస్ చేయవలసిందని సిఫారసు చేస్తూ 24-4-1985న నివేదిక సమర్పించింది. సిండికేటు ఆ బోర్డు నివేదికను ఆమోదించి, అసిస్టెంటు ఇంజనీరుకు సంజాయిషీ నోటీసు జారీ చేసింది. దానిపై ఆయన తన సంజాయిషీని సమర్పించారు. అది సిండికేటు పరిశీలనలో వుంది.

4. విశ్వ విద్యాలయ దాఖలు చేసిన రిట్ పిటీషనుపై హైకోర్టు అడ్వకేటు కమీషనరును నియమించింది. ఆయన మొదట 25 మిల్లీ మీటర్ల స్టీల్ రాడ్ల జాబితాను తయారు చేయాలి. ఆ తరువాత పార్టీల కోర్కె మేరకు స్టోర్సు గదిలో ఉన్న ఏవైనా ఇతర వస్తువుల జాబితా కూడా తయారు చేసి ఆ స్టాకును విశ్వవిద్యాలయ అధికార్లకు అప్పగించాలి. ఆ ప్రకారంగా, అడ్వకేటు కమీషనరు ఒక స్టోరు ఆవరణలో వున్న 25 మిల్లీ మీటర్ల వ్యాసం గల స్టీలు రాడ్ల నిల్వలను, వాటిచుట్టుపట్లవున్న ఇతరసామగ్రిని తనిఖీ చేశారు. ఇతర స్టోరు గదులలో వున్న సామగ్రిని తనిఖీ చేసే విషయంలో అసిస్టెంట్ ఇంజనీరు అభ్యంతరం తెలిపినందువల్ల, అడ్వకేటు కమీషనరు తాను హైకోర్టు నుండి స్పష్టమైన వివరణను కోరగలరని పేర్కొంటూ జాబితా తయారు చేసే పనిని ఆపు చేశారు. అయినా, ఆ పనిని చేపట్టి, జాబితాను ఇంకా పూర్తి చేయాల్సి వుంది.

5. పైన వివరించిన పరిస్థితుల దృష్ట్యాను, స్టాకుల తనిఖీ ఇంకా పూర్తి కావలసి వున్నందువల్లను, భవనాలు మొదలైన వాటి నిర్మాణ సామగ్రి ఏ మేరకు గల్లంతు అయింది. ఈ దశలో నిర్ధారించడం సాధ్యం కాదు.

శ్రీ ఆర్. వెంగారెడ్డి : అధ్యక్షా, విద్యామంత్రిగారు చాలా చక్కగా కథ చదివారు వెంకటేశ్వర యూనివర్శిటీలో ఉన్నటువంటి అసిస్టెంటు ఇంజనీరు రాడ్స్ దొంగిలించారు, పట్టుబడ్డారు. వారి మీద పోలీసులు కేసు పెట్టారు. ప్రూవ్ కూడా అయింది తరువాత వారిని సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెన్షన్‌ను రద్దు చేయమని హైకోర్టుకు వెళ్ళారు. కాని హైకోర్టువారు యూనివర్శిటీలోనే మీరు త్వరగా పూర్తిగా ఎంక్వయిరీ చేయమని వారికి సలహా ఇవ్వడం కూడా జరిగింది. యూనివర్సిటీ స్టాండింగ్ బోర్డు ఆఫ్ ఎంక్వయిరీ వారు దాని మీద ఎంక్వయిరీ జరపడం కూడా జరిగింది. అతను గిల్టీ

అని, నేరస్థుడని కూడా తేలిపోయింది. తరువాత కూడా ఇంకా సంజాయిషీ నోటీసు ఇస్తున్నారు. దేనికోసం అతనికి సంజాయిషీ నోటీసు ఇస్తున్నాడు ? క్రిమినల్ కేసు అతని మీద మోపబడిన తరువాత, సస్పెండ్ చేసిన తరువాత, యూనివర్శిటీ స్టాండింగు బోర్డు వారు ఎంక్వయిరీ చేసి అతను ముద్దాయి అని తేలిన తరువాత కూడా ఎందుకు అతన్ని రిమూవ్ చేయడంలేదు ? పోనీ, అతన్ని ఇంకా ఎందుకు సస్పెన్షన్‌లోనే పెట్టి సబ్‌సిస్టెన్సు అలవెన్సు ఇస్తున్నారు ? విద్యాశాఖ మంత్రిగారి సమాధానంలో సిబిసిఐడికి ఇచ్చామన్నారు. ఎప్పుడు ఇచ్చారు ? రిపోర్టులో ఎందుకు ఇంత జాప్యం జరిగింది ? దీని వెనుక ఎవరు ఉన్నారు ? ఇవి అన్నీ కూడా చెప్పవలసిన అవసరం విద్యాశాఖ మంత్రిపై ఉంది. వారు నాలుగు వేల రూపాయల విలువగల రాడ్లు మాత్రమే దొంగి లించబడ్డాయని అన్నారు, రు. 10 వేల విలువగల రాడ్లు గల గోడౌన్ అది. అది ఒక అసిస్టెంట్ ఇంజనీరు స్వాధీనంలో ఉంది. వారు దాన్ని ఇంతవరకు హాండు ఓవర్ చేయ లేదు. సస్పెండ్ అయినా కూడా వారు దానిని ఎందుకు హాండ్ ఓవర్ చేయలేదని అడుగు తున్నాను ? వారు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు అన్నారు, దానిపై మేము ఇంతవరకు యాక్షన్ తీసుకోలేదు అన్నారు. ఏమి ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు ? ఎందుకు ఆపి వేయబడింది ? దీని వెనుక ఎవరిదైనా సపోర్టు ఉందా ?

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, దాని వెనుక ఏమీ లేదు. ఫ్యాక్ట్సు నిర్ధారించాలని హైకోర్టువారు ఎడ్వకేట్ కమీషనర్‌ను వేశారు. ఈ కేసు హైకోర్టు దృష్టిలో ఉంది. కాబట్టి వారు నిర్ధారించిన తరువాత, స్టాకు ఎంత లాసు అయిందో కూడా నిర్ధా రించిన తరువాత చర్య తీసుకోవడం జరుగుతుంది. సిండికేట్‌కు అతను ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చాడు. సిండికేట్ దాన్ని పరిశీలిస్తున్నది అధ్యక్షా.

శ్రీ ఎన్. చెంగారెడ్డి : అధ్యక్షా, నాకు సమాధానం రాలేదు. అతను ముద్దాయి అని తేలిన తరువాత కోర్టులో ఏమీ లేదు సార్. కోర్టు యూనివర్శిటీని తీర్మానం చేయ మని ఇచ్చింది. యూనివర్శిటీని డిసైడ్ చేయమని హైకోర్టువారు ఉత్తర్వులు జారీ చేశారు. దానిమీద ఒక ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీలో ముద్దాయి అని తేలింది. తరువాత సిండికేట్‌కు పెట్టడం జరిగింది. ఈ ఒక్క సంవత్సరం ఎందుకు జాప్యం జరిగింది ? ఎందుకు ఆయనను డిస్‌మిస్ చేయలేము ఎందుకు వారికి సస్పెన్షన్ పీరి యడ్‌లో సబ్‌సిస్టెన్సు అలవెన్సు ఇస్తున్నారు ? ఎందుకు ఇంకా ఆ గోడౌన్‌ను, ఆ స్టోర్‌ను అతను హాండ్ ఓవర్ చేయలేదు ? అంతకు ముందుకూడా అతని మీద ఆల్గే షన్స్ ఉన్నాయి. ఎన్నో లక్షల విలువైన సిమెంటుకు సంబంధించి ఆలిగేషన్ అతనిపై ఉంది. అప్పుడు ఎవరూ పట్టించుకోలేదు. హి వాజ్ ట్రాపెడ్ రెడ్ హాండెడ్ బై ది పోలీసు. దీనికి సమాధానం చెప్పకుండా తప్పించుకుంటే ఎట్లా ?

re : Misappropriation of Lakhs of Rupees by the Engineering wing of Sri Venkateswara University

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, పోలీసు వారు కేసు నమోదు చేసు కున్న తరువాత వీరు హైకోర్టుకు పోయారు. స్టాకు వెరిఫై చేయడానికి అడ్వకేట్ కమీష నర్‌గారు వచ్చారు. బయట ఉన్న స్టాకును వెరిఫై చేశారు. స్టోర్స్‌లో ఉన్న స్టాకును వెరిఫై చేయకపోతే ఆ స్టాకు పోయిందని తనిఖీ చేయడంలో అసిస్టెంట్ ఇంజనీరు అభ్యంతరం తెలిపినందున అతను మళ్ళీ హైకోర్టును సంప్రదించి వెరిఫై చేస్తానని అడ్వకేట్ కమీషనరుగారు ఆ పనిని ఆపుచేశారు. సిండికేట్ కూడా అసిస్టెంట్ ఇంజనీరును ఎందుకు రిమూవ్ చేయకూడదని నోటీసు ఇచ్చింది. దానిపై అతను ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చారు. అది సిండికేట్ పరిశీలనలో ఉంది. తప్పకుండా సిండికేట్ చర్యలు తీసుకుంటుందని మీద్వారా సభకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథెని) : అధ్యక్షా, ఈ డిటేల్డు ఎంక్వయిరీలో జరిగిన విషయం దాన్ని వాస్తవం చూస్తే అర్థమవుతుంది. మిగతా స్టోరి తరువాత చెప్పరాను. సస్పెండు అయిన ఒక రవి శంకర్ అనే అతనిపై మీరు అడ్వకేట్ కమీషనరును వేసి నప్పటికీ ఇతన్ని (రిమూవ్) సర్వీసునుంచి ఏందుకు డిస్‌మిస్ చేయలేదు. ఇంకా తాళం చేతులు అతని దగ్గర ఎట్లా ఉంటాయో నాకు అర్థం కావడంలేదు. తాళం చేతులు అతని దగ్గర ఉండడంవల్ల కొన్ని రూమ్స్‌లలో అడ్వకేట్ జనరల్ ఎంటర్ కాలేదన్న రిపోర్టు సబ్‌మిట్ చేయబడింది. రిమూవ్ చేయాలని మీ స్టాండింగు బోర్డువారు అంటుంటే, దాన్ని ఏమిచేశారు ? లోకల్ పోలీసులకు రెఫర్ చేశారా ? చేస్తే, సిబిసిఐడి కి పంపారు. సిబిసిఐడి వారు ఏమన్నారు ? వారు ఇది కరప్షన్ కాదు మిస్‌అప్రోప్రియేషన్ అన్నారు. మీరు సిబిసిఐడికి పంపించినపుడే దాని ఫైండింగ్స్ రాలేదు.

ఎసిబి, నెల్లూరు వారికి రిపోర్టు గురించి అడిగారు దాని లెటరు నెంబరు కూడా మీకు ఇస్తున్నాను. లె. నెం. 153/, 15/14, తేదీ. 4-5-84 రిఫరెన్సుతో ఇచ్చి నప్పుడు ఇది కరప్షన్ కాదు మిస్‌అప్రోప్రియేషన్ అన్నారు. దాని తరువాత హైకోర్టు డైరెక్షన్ ప్రకారం మీరు దీన్ని స్టాండింగు బోర్డుకు అప్పచెప్పారు. ఎంక్వయిరీ చేయ మన్నారు. ఇందులో ముగ్గురు సభ్యుల్లో ఫార్మర్‌లా సెక్రటరీ అయిన శ్రీ జె. వీరా స్వామిని కూడా వేశారు. వారు కూడా ఎంక్వయిరీ చేసి ఫైండింగ్స్ ఇచ్చారు. వారు గిల్టీ అని ప్రూవ్ అయింది కనుక సర్వీసు నుంచి డిస్‌మిస్ చేయాలని రిపోర్టు ఇచ్చారు దానిపై మీరు యాక్షన్ తీసుకోకుండా దీన్ని డీటేల్డు ఎంక్వయిరీకి పెట్టాము. డీటేల్డు ఎంక్వయిరీ కూడా జరిగింది. రిపోర్టు సిండికేట్‌కు సబ్‌మిట్ చేసిన తరువాత కూడా, సంవత్సరం గడిచినా కూడా అతనిపై ఏమి యాక్షన్ తీసుకోకుండా...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి ? డైరెక్టుగా స్టేట్‌మెంటుపై అడగండి ?

శ్రీ డి. శ్రీపాదరావు : లాస్టు వరకూ డిస్మిస్ చేయకున్నా కూడా తాళం చేతులు అతని దగ్గరనే ఉన్నాయి. మీరు విచారించండి? చెంబ్లో పట్టింపు లేదంటె విడిచి పెడతాను. వారికి కూడా రావలసిన ఇన్‌ఫర్‌మేషన్ ఉండాలి కదా? లోకల్ స్టీలు డీలర్ దగ్గర ఇది పట్టుపడ్డప్పుడు ఒక వాచ్‌మెన్ కంప్లయింటు చేసినపుడు, ఇది ప్రూఫ్ అయిన తరువాత కూడా సస్పెండ్ అయిన అధికారి దగ్గర తాళం చేతులు ఉన్నాయి అడ్వొకేట్ కమీషనర్‌గారిని ఎంక్వయిరీ చేయకుండా అడ్డుపడుతున్నారు. దీని మీద మనం చర్య తీసుకోవచ్చు కదా. ఇది ఎందుకు జరిగింది? ఎప్పుడు ఏక్షన్ తీసుకోవలసింది? సంవత్సరం దాటినా కూడా ఎంక్వయిరీ జరగకుండా దీనికి ఇంత ఛాన్సు ఇచ్చుకుంటూ
It is not Sub-Judice then why it should be delayed?

కాని ఇది జరుగుతుంది, జరుగుతుంది అంటే లాభంలేదు. దీని మీద ఏక్షన్ ఇప్పుడా, రేపా, ఎల్లుండా ఎప్పుడు తీసుకుంటారు? కనీసం ఈ మధ్య అయినా అవుతుందా? దీనికి ఇంత పెద్ద చరిత్ర ఉంది. రవిశంకర్ అనే అధికారిని సేవ్‌చేయవలసిన అవసరం ఏమి. యూనివర్సిటీ ఇంటరెస్టా? మరి ఎవరి ఇంటరెస్టు? అడ్వొకేట్ కమీషనర్ చెప్పినపుడు ఎంక్వయిరీ జరగకపోవడం అన్యాయం. ఇతని దగ్గర తాళం చేతులు ఉన్నాయి అనుకుంటే ఇమ్మీడియేట్‌గా కేసు పెట్టొచ్చు ఆల్‌రెడీ గిల్టీ అని ప్రూఫ్ అయింది. ఇతని మీద మీరు ఏమి ఏక్షన్ తీసుకోబోతున్నారు? దీని మీద చెప్పవలసిందిగా మీ ద్వారా ఎడ్యుకేషన్ మినిస్టరుగారిని అడుగుతున్నాను?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :- ఆల్‌రెడీ సస్పెండ్ చేయడం జరిగింది. అడ్వొకేట్ కమీషనరును వేశారు. ఆయన బయట ఉన్నవాటిని వెరిఫైచేశారు. స్టోరు రూము తెరచి వెరిఫైచేసేటప్పుడు సీలు పోయిందనే ఉద్దేశముతో అసిస్టెంట్ ఇంజనీరు అబ్జక్టు చేశాడు, దాని తరువాత ఆయన హైకోర్టు ఆదేశాలు తీసుకుంటానని చెప్పి స్టోరు వెరిఫై చేయకుండా వచ్చారు. అది ఒక రేస్పెక్ట్. సిండికేట్ షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. దానికి రిప్లయి ఇచ్చారు. అది సిండికేట్ పరిశీలనలో ఉంది. ఇంతలోపల హైకోర్టునుంచి ఆదేశాలు వచ్చాయి. కాబట్టి మొత్తము అంతా తేలిన తరువాత చర్యలు తీసుకోనేందుకు సిండికేట్ హైకోర్టు యొక్క రిపోర్టు కోసం వేచి ఉందని చెప్పి మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : సస్పెన్షన్ పనిష్‌మెంట్ కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్‌గారూ డిలే కాకుండా ఏక్షన్ తీసుకుంటారా

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్. చెంగారెడ్డి : ఇప్పుడు ఉన్నటువంటి సిండికేట్ వారి చేతిలో ఉన్న సిండికేట్. ఏమి ఏక్షన్ తీసుకుంటారు. వారు రవిశంకర్‌ను ప్రొటెక్ట్ చేస్తూ ఉన్నప్పుడు ఏమి యాక్షన్ తీసుకుంటారు.

(ఇంటరప్షన్)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : వారు కావాలనే రవిశంకర్‌ను ప్రొటెక్ట్ చేస్తున్నారు. సూటికి నూరుపాళ్ళు ఒక దొంగ కొమ్ము కాస్తున్నారు. ఇది ఏమి అన్యాయం ? వీరాస్వామి గారితో కలిపి ముగ్గురు మెంబర్స్ ఉన్న కమిటీ రిపోర్టు ఇస్తే ఆ రిపోర్టును పట్టించుకోకుండా అతని కొమ్ము కాస్తున్నారు. ఎట్టి పరిస్థితులలోను అతనిని డిస్మిస్ చేయడానికి సిద్ధముగా లేరు. దొంగకు తాళం చెవులు ఇస్తున్నారు. సీలు సరిగా చేసి ఇన్వెస్టిగేట్ చెయలేదంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు కూర్చోండి. మీరు సిగ్నేటరీ కాదు. ఎవరిష్టము వచ్చినట్లు వారు మాట్లాడకూడదు.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి : తిరుపతి యూనివర్సిటీ చంద్రబాబునాయుడి జేబు సంస్థ.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కాలింగ్ అటెన్షన్‌లో పేర్లు ఉన్న వారు మాట్లాడాలి. అందరూ మాట్లాడకూడదు.

(ఇంటరప్షన్)

శ్రీ డి. శ్రీపాదరావు : రవిశంకర్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చిన తరువాత కమిటీ వేయబడింది. అతను జవాబు ఇచ్చారు సాటిస్‌పై కాక ముగ్గురితో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఏక్షన్ తీసుకోవడం లేదు. దొంగా దొరా ఎవరు అనేది కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సిండికేట్ ఉంది, మెంబర్స్ ఉన్నారు.

శ్రీ డి. శ్రీపాదరావు : మీరే జవాబు చెపుతున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు) నాకు తెలిసిన ఇన్ఫర్మేషన్ ప్రకారం ఈయన

దొంగతనం చేసినట్లు మద్రాసులో పట్టుబడడం, స్టీలు దొంగతనం చేసి పట్టుబడడం వల్ల దొంగ అని ప్రూవ్ అయింది. 10 లక్షల స్టాక్ ఉండే రూమ్ తాళాలు ఈ రోజుకు ఈయన ప్రభుత్వానికి కాని, సిండికేట్ సభ్యులకు కాని ఇవ్వలేదు. అయినను జీతంకూడా మన ప్రభుత్వం ఇస్తోంది. దొంగను సమర్థించినట్లు క్లియర్‌గా కనపడుతూ ఉంది. సగం జీతం ప్రొవైడ్ చేస్తోంది. దొంగని ఋజువు అయింది. కేసు రిజిస్టర్ చేసి సిబిఐకి రిఫర్ చేశారు మళ్ళీ పోలీసు స్టేషనుకు ఇచ్చింది అంటే కొత్త చరిత్ర అవుతోంది. ఈయన పైన తీసుకున్న చర్యలు ఏమీలేవు. జీతం ఇవ్వవలసిన అవసరం లేదు. ఇందులో చాలా పెద్ద కుంభకోణం ఉంది. ఈ ప్రభుత్వంలో లక్షల మీదనే చేతులు మారాయి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు అడిగేది ఏమిటి?

శ్రీ మసాల ఈరన్న :- అయన దగ్గర నుంచి తాళాలు ఎందుకు తీసుకోలేదు? మద్రాసులో పట్టుకున్న స్టీల్ అంతా ప్రభుత్వం రికవర్ చేయాలి. అది పబ్లిక్ ప్రాపర్టీ అవుతుంది. దయచేసి మంత్రిగారు వెంటనే చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి. ముద్దుకృష్ణమనాయుడు : నేను చెప్పాను. అడ్వకేట్ కమీషనర్‌ను వేశాను. ఆయన రిపోర్టు ఇంకా ఇవ్వలేదు. దాని తరువాత సిండికేట్ అతని ఎక్స్‌ప్లనేషన్ పరిశీలిస్తుంది. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. సిండికేట్ వారికి అధికారం ఉంది. వారు అతనిమీద చర్య తీసుకోవడం కూడా జరుగుతుందని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : టైమ్ చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకుంటామని చెప్పారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : అతను దొంగని ఋజువయింది. క్రిమినల్ ఏక్షను తీసుకోవాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఏక్షన్ తీసుకుంటామని అన్నారు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : తాళాలు ఇంకా అతని దగ్గరే ఉన్నాయి. ఇట్లా ఉంటే మరి ఆ విశ్వవిద్యాలయం పనిచేస్తున్నదా?

(ఇంటరప్షన్స్)

re : Illegal Fishing with Mechanised Boats along Costal area in Srikakulam District:

శ్రీ ఆర్ చెంగారెడ్డి : స్పీకర్ గారు మంత్రిగారిని సేవ్ చేస్తున్నారు. మంత్రిగారు దొంగను సేవ్ చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : నేను ఏమీ సేవ్ చేయడం లేదు. సాధ్యమైనంత త్వరలో ఏక్షన్ తీసుకుంటామని మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు : తాళాల కోసం యూనివర్శిటీ వారు హైకోర్టుకు పోయారు. హైకోర్టు అడ్వకేట్ కమీషనర్‌ను వేసింది. యూనివర్శిటీ వారు హైకోర్టుకు పోయారు. అడ్వకేట్ కమిషనర్ వచ్చి బైట ఉండే స్టాక్స్ వెరిఫై చేశాడు. స్టోర్స్ సీల్ టాంపర్ చేశారని అసిస్టెంట్ ఇంజనీరు అబ్జెక్ట్ చేస్తే హైకోర్టు నుంచి లిఖిత ఆదేశాలు తీసుకోవాలనే ఉద్దేశముతో వారు వెళ్ళిపోయారు. ఇక్కడ ఎవరూ ఎవరినీ సేవ్ చేయడం లేదు. అక్కడ ఏమి జరిగిందో అందరికి బాగా తెలుసు. చెప్పాలంటే పెద్ద విషయం కాదు. వారు మేము ఉండగా వచ్చిన వారు కాదు. చెప్పాలంటే ఎన్నైనా చెప్పుకోవచ్చు. హైకోర్టు వారు ఆదేశాలు ఇచ్చిన తరువాత కమీషనర్ రిపోర్టు తీసుకొని వారు చర్య తీసుకుంటారని చెప్పి చెపుతున్నాను. ఎవరు ఎవరి జేబులో మనుష్యులో అందరికి తెలుసు.

(ఇంటరప్షన్)

వారు ఎవరి జేబులో మనుష్యులో చెప్పుకోవలసిన అవసరం లేదు. ఎవరు ఎవరి జేబులో మనుష్యులో దేశానికి తెలుసు.

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : చెంగారెడ్డిగారు ఛైర్‌ను అడ్రస్ చేసి మాట్లాడాలన్న సాంప్రదాయం ఇక్కడ ఉంది. అది విడిచి పెట్టి మీరు మినిస్టరుగారితో మాట్లాడు తున్నారు. మినిస్టర్‌గారు రిప్లయి ఇచ్చారు. దీని మీద చర్చ ఇంతటితో ఆపుచేస్తున్నాము

**re: Illegal Finishing with Machanised Boats Along Coastal Area in Srikakulam District.**

వ్యవసాయ, పశు సంవర్ధన శాఖ మంత్రి (శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి)

ప్రకాశం జిల్లాలో 105 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ఈ తీర ప్రాంతంలో 45 బెస్త గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామాలలో 28 వేల 475 మంది ఉన్నారు.

వారి వద్ద 3, 303 నాటు పడవలు ఉన్నాయి. 9-2-86న నిజాంపట్నం నుండి 7 మర పడవలు చేపలు పట్టడానికి కొత్తపట్నం వెళ్ళినట్లు తెలియ వచ్చింది. వారు అక్కడి సాంప్రదాయక బెస్త వారిలో కొందరు పెద్దలను కలుసుకొని వాళ్ళ అను మతితో 1986, ఫిబ్రవరి 9, 10 తేదీలలో ప్రయోగాత్మకంగా చేపలు పట్టారు. అయితే గను ప్రాంతంలో మర పడవలలో చేపలు పట్టడానికి దరిమిలా స్థానిక పెద్దలు అభ్యంతరం తెలిపి నందు వల్ల ఆ చిన్న మర పడవలు ప్రకాశం జిల్లా వదలి వెళ్ళిపోయాయి. జిల్లాలో ఆందోళన గాని, ఉద్రిక్తత గాని నెలకొనలేదని కూడా తెలిసింది. సముద్రంలో చేపల వేటను క్రమబద్ధీకరించే చట్టం చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఆ చట్టంలో మర పడవలు, నాటు పడవల కార్యకలాపాలను అదుపులో పెట్టడానికి తగిన నిబంధనలు ఉంటాయి. ఈ చట్టం వల్ల అనధీకృతంగా చేపలు పట్టడాన్ని నివారించి, సాంప్రదాయక బెస్తలకు నష్టం వాటిల్ల కుండా చూడడానికి వీలవుతుంది.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) అధ్యక్షా, ఇది కేవలం ప్రకాశం జిల్లా బెస్త 1-30 p.m. వారికి సంబంధించినది మాత్రమే కాదు. ఫిబ్రవరి నెలలో దాదాపు 30 వేల మంది బెస్త వారు — ముఖ్యంగా చాలా పేద వారు మర పడవల దాడికి గురి అయినారు. ఇబ్బం దుల పాలయ్యారు. ఈ విషయం కలెక్టరు గారి దృష్టికి తెస్తే, వారు వెంటనే జోక్యం చేసుకుని తాత్కాలికంగా అక్కడి సమస్యని పరిష్కరించారు. ఈ మర పడవలు సము ద్రంలోకి వెడితే, ఈ చిన్న నాటు పడవలున్న బెస్త వారికి రెండు, మూడు నెలల వరకూ కూడా చేపలు ఉండవు. దాని వల్ల ఈ నిరుపేద బెస్త వారు తమ జీవనోపాధిని కోల్పో తారు. దీనిని ముఖ్యమైన సమస్యగా పరిగణించి, ఈ ఇల్లీగల్ మెకనైజ్డ్ బోట్స్‌ని నిషేధించేందుకు చట్టాన్ని చేస్తారా? ఇది పేద ప్రజలకి సంబంధించినది కనుక ఎంత త్వరగ చేస్తే అంత మంచిది. అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం వుంది. మంత్రిగారిని సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి : అధ్యక్షా, వేరే సందర్భంలో ఒకసారి మనవి చేశాను చట్టాన్ని నవీన పరచడానికి గాను కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. దానిని పరిశీలిస్తున్నాము. చిన్న పడవల వారు ఎక్కడ, మర పడవల వారు ఎక్కడ, ఎవరు ఎంత దూరంలో పట్టుకోవాలనేది, దూరం నిర్ణయించి చేసే ప్రయత్నాలు చేస్తు న్నాము. అక్కడ శాంతి భద్రతల పరిస్థితి ఉత్పన్నం అయ్యేట్లు కనబడలేదు. చిన్న తగాదా ప్రకాశం జిల్లాకి సంబంధించిన ఈ తగదా పరిష్కారం అయింది. చట్టాన్ని త్వరలో చేయబోతున్నాము. పరిశీలన జరిపి, వెంటనే చట్టాన్ని తయారు చేసి కేంద్రా

నికి పంపాలి. అక్కడి నుండి వచ్చేసరికి ఎంతైనా టైము పట్టొచ్చు. పరిశీలన చేస్తున్నాము.

శ్రీ కె. ఉదేష్న : అధ్యక్షా, కలెక్టరు గారు జోక్యం చేసుకుని తాత్కాలికంగా పరిష్కారం చేశారు. ఎప్పుడో అర్ధరాత్రి వచ్చి పట్టుకుని వెళుతున్నారు. వెంటనే చర్య తీసుకోవాలి.

శ్రీ ఎర్. రామగోపాలరెడ్డి : తాత్కాలికమే. అక్కడ కలెక్టరు గారు ఉన్నారు. వారు చూస్తారు. లా అండ్ ఆర్డర్ పరిస్థితిని వారు చూస్తున్నారు. తక్షణమే పరిష్కారం చేస్తారు. ఎవరికి ఇబ్బందులు కలుగలేదు. అయినా, ఈ ఫిర్యాదులు తీసుకొని దానికి ఒక వ్యవస్థ కాకినాడలో ఉంది. అక్కడ ఇద్దరు మరపడవల వారు, ఇద్దరు చిన్న పడవల వారు ప్రతినిధులుగా ఉంటారు. అసిస్టెంట్ డైరెక్టర్స్‌తో ఒక శాఖ ఏర్పడింది ఫిర్యాదులు పరిశీలించి నష్ట పరిహారం ఇస్తున్నారు. అటువంటివి వారికి చెప్పి వ్రాసి ఎవరికైనా నష్టం వస్తే గతంలో వారు పరిష్కారం చేశారు. ఇబ్బందులు లేవు. ఇది కూడా వారి ముందు మనవి చేస్తున్నాను. ఈ లోగా చట్టాన్ని తేబోతున్నాము. నాయకర్ గారు మాట్లాడుతూ సిబ్బంది గురించి అడిగారు. సిబ్బందిని వేయబోతున్నాము. వారు చూస్తారు. వారు క్రమబద్ధం చేయడం కూడా జరుగుతుంది.

MR. DEPUTY SPEAKER :- All the papers included in the agenda are deemed to have been laid and placed as the case may be.

## PAPERS LAID ON THE TABLE

1. re : Third Annual Report of Godavari Fertilisers and Chemicals Ltd., for the year 1984-85.

A copy of the 3rd Annual Report of Godavari Fertilisers and Chemicals Limited for the year 1984-85 to gether with the Audit Report and the Comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with Section 619 (A)(3) of the Companies Act, 1956.

2. re : Tenth Annual Report of A.P. Industrial Infrastructure Corporation Ltd., for the year 1982-83.

A copy of the Tenth Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 1982-83 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in com-

pliance with Section 619 (A) (3) of the Companies Act. 1956.

3. re : Notifications containing amendments to the A.P, Co-oprative Societies Rules, 1964.

Copies of the Notifications containing amendments to the Andhra Pradesh Cooperative Societies Rules, 1964 issued in following G.Os. as required under sub-section (2) of Section 130 of the Andra Pradesh Cooperative Societies Act. 1964:

1. G.O. M.s. No. 454, F&A (Coop. IV) Dept., dt. 13-9-1985
2. G.O. Ms. No. 461, F&A (Coop. IV) Dept., dt. 23-9-1985.
3. G.O. Ms. No. 573, F&A (Coop. IV) Dept., dt. 28-11-1985.
4. G.O. Ms. No. 594, F&A (Coop. IV) Dept., dt. 14-12-1985.
5. G.O. Ms. No. 621, F&A (Coop. IV) Dept., dt. 26-12-1985.
6. G.O. Ms. No' 36, F&A (Coop. V) Dept., dt. 20-1-1986.

## PAPERS PLACED ON THE TABLE

re : Statement showing the district-wise breakup of upto date expenditure in curred on the Telugu Ganga project.

A copy of the statement showing the district-wise break-up of upto date expenditurs incurred on the works, land acquisition and staff in respect of Telugu Ganga Project, in pursuance of an assurance given while answering LAQ. No. 8 (Starred) on 16-8-1985.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1986-87

Demand No. XL ...... Community Development

Demand No. XXII ....... Housing Cont nued

Demand No. XXIII ....... Urban Development

శ్రీ కె ఐ సుబ్బారెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, డిమాండు గురించి మాట్లాడే ముందు నేను తీవ్ర నిరసనను వ్యక్తం చేస్తున్నాను. ఇంత ముఖ్యమైన బడ్జెటు సమావేశంలో అతి స్వల్పమైన కాలాన్ని, ముఖ్యమైన డిమాండ్స్‌కి కేటాయిస్తున్నాను. ఈసారి కాలాన్ని పెంచి, ప్రజలకి న్యాయం చేయాలి. ఈ రోజు రు. 358 కోట్ల బడ్జెటు, ఆరు కోట్ల ఆంధ్రులకి సంబంధించిన బడ్జెటుని ఈ రకంగా కాల వ్యవధి లేకుండా చేస్తున్నారు ఇదే కాదు. ప్రతి డిమాండు మీద ఈ రకంగానే చేస్తున్నారు. ఈ విధంగా నిరాకరించడం భావ్యం కాదు. ఎసెంబ్లీని 40 కాదు, 60 రోజులకి పెంచి అయినా ప్రజల సమస్యని అర్థం చేసుకునేటట్లుగా, ప్రజల అవసరాలపై మాట్లాడడానికి ప్రతినిధులకు అవకాశం ఇవ్వాలి. ఇది ఆరు కోట్ల ప్రజలకు సంబంధించిన బడ్జెటు. ఒక విధంగా పట్టణాలకి పంచాయతీరాజ్ శాఖకి గృహ నిర్మాణ శాఖకి సంబంధించిన పద్దులు దీనిలో ఇమిడి ఉన్నాయి. గ్రామ, పట్టణ ప్రాంతాల ప్రజల అవసరాల నిమిత్తం ఇంత పెద్ద బడ్జెటుకి సంబంధించి కేవలం రు. 400 కోట్లు కూడా లేదు. ఆశిస్తున్న ప్రజోపయోగ కార్యక్రమాలు ఏ విధంగా అందుతాయి? దారిద్ర్యాన్ని, పట్టణాలలో ఉన్న నిరుద్యోగ సమస్యని, ఇంకా అనేక సమస్యలని ఎట్లా తీరుస్తారనే సందేహం వుంది. నేను రెండు విషయాలు చెప్పదలచుకున్నాను.

ఈనాడు ముఖ్యమంత్రి గారు పదే పదే ప్రజాస్వామ్యం అంటూ దాని పరిరక్షణ ధ్యేయంతో రాజకీయాలలోకి వచ్చామని చెప్పడం చాలా సంతోషమే. వారు కేవలం ప్రజాస్వామ్యాన్ని వుద్ధరిస్తామనే పేరుతో అధికారంలోకి వచ్చి, చట్టాన్ని పలుమార్లు ఛేంజ్ చేశారు. మునిసిపల్ ఆక్టు ప్రకారం 46వ సెక్షనులో 2/3 వంతు మెజారిటీ వుంటే, స్థిరంగా ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రతినిధులు వారి వ్యవహారాలు చూసే అవకాశం వుండేది. కేవలం రాజకీయ కక్షతో పదవీ వ్యామోహంతో చట్టాన్ని మార్చి కేవలం సింగిల్ ఓట్ మెజారిటీ పెట్టి, అస్తవ్యస్తం చేశారు. ప్రజల అవసరాలకు స్తంభన చేశారు. ప్రజోపయోగ కార్యక్రమాలు కుంటుపడినాయి. ముఖ్యంగా రాష్ట్రంలో వున్న 93 మునిసిపాలిటీలలో చూస్తే, ఈ సెక్షన్‌కి ఎమెండ్ చేసిన తరువాత, సుమారు 30 నుండి 34 మునిసిపాలిటీలలో ఛేంజ్ చేశారు. ఒకటికి రెండు మూడుసార్లు మునిసిపాలిటీలని రద్దు చేశారు. జిల్లా పరిషత్‌లలో కూడా పరిస్థితి అదే రకంగా వుంది. గతంలో దానికి కూడా 2/3 వంతు మెజారిటీ వుండేది. దానిని కూడా రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం రాజకీయ కక్షతో, అధికార వ్యామోహంతో సింపుల్ మెజారిటీగా చేశారు. కేంద్రంపై నిందవేస్తూ, ఎప్పుడూ రాష్ట్రం భిక్షం అడగదు, స్వయం ప్రతిపత్తి కావాలి అని కోరే ముఖ్యమంత్రి, కేంద్రం, రాష్ట్రం తరువాత స్థానిక సంస్థలకు

స్వయం పరిపాలన ప్రతిపత్తిని ఎందుకు ఇవ్వడంలేదు? ఏమి మప అడుగడుగునా మారుస్తున్నారు?

దీని వల్ల ఈరోజు ప్రజలలో ఒక రకమయిన నిరాశా నిస్పృహలు ఏర్పడుతున్నాయి. దానిని సవరించి, మునిసిపాలిటీలకు, జిల్లా పరిషత్‌లకు పూర్వం వున్న చట్టాన్ని యథాతథం చేసి, స్థానిక స్వపరిపాలన పటిష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. కాలపరిమితి అయిన తరువాతే మునిసిపాలిటీలకు, జడ్. పి లకు ఎలక్షన్స్ పెట్టడానికి సిద్ధంగా వున్నారా? వుంటే నిర్దిష్టమయిన కార్యక్రమం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మునిసిపాలిటీ చైర్మన్లకు, జడ్. పి చైర్మన్లకు డైరెక్టు ఎలక్షన్సు పెట్టి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తారా? మునిసిపాలిటీల గురించి మంత్రిగారికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. మునిసిపల్ శాఖామాత్యులు చాలా యువకులు. కానీ వారికి ఒక్కటే మనవి చేస్తున్నాను. మునిసిపల్ శాఖను చేపట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఎన్ని మునిసిపాలిటీలను స్వయంగా చూసారండీ? ప్రతి మునిసిపాలిటీలో జరుగుతున్న అక్రమాలు. మీరు కేవలం సింగిల్ వోటు మెజారిటీతో చేస్తున్న అక్రమాలు, లేక చిన్న చిన్న కారణాల చేత ఎన్ని మునిసిపాలిటీలు సూపర్‌సీడ్ చేసారు? సూపర్‌సీడ్ చేసిన మునిసిపాలిటీలు చూస్తే ఎస్. సి లు ఎస్. టి లు పరిపాలించే చోట్లలో చిన్న చిన్న కారణాల వల్ల అధికారులు చేసిన కారణాలన్నీ కౌన్సిలర్ పైన దుర్బుద్ధి రాజకీయ కాంక్షలతోటి చేసినవే. నెల్లూరు మునిసిపాలిటీని సూపర్‌సీడ్ చేసినప్పుడు నిర్దిష్టమయిన కార్యక్రమాల్లో ఆరోపణలు చేసారు. నిజం లేదు. అన్నది అందరికీ తెలుసు అయినా కూడా అక్కడ ఆ అవినీతి జరుగుతూనే ఉంది. అవినీతి చోటు చేసుకొని రంపు కొడుతూన్న విషయం అనేక పర్యాయాలు మీ దృష్టికి తెచ్చాము. కేవలం ఎస్ టి పరిపాలిస్తున్నంత మాత్రాన, రాజకీయ కారణాల చేత ప్రజాస్వామ్యాన్ని మట్టు పెట్టారు. పేదల గుండెలో నుంచి వచ్చిన తెలుగుదేశం అని అనే అర్హత మీకు లేదు. నాలుగు జడ్. పిలు సూపర్‌సీడ్ చేసినవి చూస్తే, కేవలం ఎస్. సి లు, ఎస్. టి లు, బి. సి లు ఉన్న చోటునే చేసారు. [illegible] మాత్రంగా సూపర్‌సీడ్ చేసారు. కృష్ణా జిల్లా జడ్. పి చైర్మన్‌ని కానీ వారిని రక్షించి మరలా ప్రమోట్ చేయడం జరిగింది. ఇదా మీరు షెడ్యూలు కులాలకు, షెడ్యూలు తెగలకు, బలహీన వర్గాలకు చేస్తున్న కార్యక్రమం? ఇదా నిజంగా వారికి చూపిస్తున్న సహకారం? ఈ రోజున అన్ని మునిసిపాలిటీలు కూడా. దాదాపు నాకు తెలిసిన మునిసిపాలిటీలన్నిటిని వ్యక్తీకరిస్తే. మునిసిపాలిటీలలో, ప్రతి డిపార్టుమెంటులో అవినీతి విలయతాండవం చేస్తున్నది. ప్రజా కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. సరిగా జరగడం లేదు. ఆర్థిక వనరుల లోటు వల్ల మునిసిపాలిటీలు సరిగా పని చేయకుం

లేదు. అనేకమయిన కార్యక్రమాలు, సకాలంలో, సత్వరంగా జరగడం లేదు. అందువల్ల మునిసిపాలిటీలలో ఉన్న మునిసిపల్ స్టాఫ్‌ను ప్రొవిన్షియలైజ్ చేయాలి. ఆర్థిక భారం చేత వారికి వస్తున్న ఆదాయంలో 60, 70 శాతం ఉద్యోగుల జీత భత్యాలకే వెచ్చించవలసిన అవసరం ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. దానిని పంచాయతీరాజ్‌కు ఏవిధంగా ప్రొవిన్షియలైజ్ చేసారో, దాని ఉద్యోగులను కూడా ప్రొవిన్షియలైజ్ చేయవలసిన అవసరం వుంది. మునిసిపాలిటీలలో వున్న అనేకమయిన వాటిలో మన దృష్టికి వచ్చేవి 4 విభాగాలు వున్నాయి. అందులో మునిసిపల్ ఇంజనీరింగు సెక్షను. అందులో జరుగుతున్న అవకతవకలు వాటికి సలహా సంఘాలలో సూచించడం జరిగింది. ముఖ్యంగా వారు 40 శాతం ఖర్చు పెడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో రోడ్ల పారిశుద్ధ్యం, నీటి వసతి, మురికి వాడల నిర్మూలన, లోన్లు ఇవ్వడం చేయడానికి వినియోగిస్తున్నారు. దానిలో ముఖ్యంగా రోడ్ల విషయం. టెండర్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. మునిసిపాలిటీలలో 50 నుంచి 54 శాతం ధరలు లెస్ చేసి ఎస్టిమేట్సు వేస్తారు. నూటికి నూరు శాతం వున్నా సాధ్యం కాదు. అది ఎప్పుడో నిర్ణయించిన రేటు. కేవలం అధికారులు, సూపర్‌వైజర్స్ కంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రజా కార్యక్రమాలను కుంటుపరుస్తున్నారు. 54 శాతం తక్కువ వేస్తున్నారు. ఈ విషయం ఎస్. ఇ., సి. ఇ ల దృష్టికి తేవడం జరిగింది. మంత్రిగారికి కన్సల్టేటివ్ కమిటీలో వివరించడం జరిగింది. పైప్స్ తయారు చేస్తున్నారు. వర్క్స్ మీద సూపర్‌వైజర్ చెక్ మెజర్‌మెంటు అనేది లేకుండా కార్యక్రమాలు జరుగుతున్నాయి. నిర్దుష్టమయిన కార్యక్రమం ఇచ్చాను. నెల్లూరులో జరిగిన అవకతవకలు విచారణ జరిపారు. లక్ష రూపాయల దానిలో 10 వేల రూపాయల పని జరిగింది. ఆరోపణలు వచ్చాయి. వెంటనే తగు చర్య తీసుకోవడం జరిగింది. అభివృద్ధి పనులు కుంటుపడి అవినీతి విలయ తాండవం చేయడం జరుగుతోంది. ప్రక్షాళన చేయకుండా వుంటే లాభం లేదు. మీకు చాలా టైము వుంది. బాగా అర్థం చేసుకుని స్థానిక పరిసరాలలో జరుగుతున్న అవకతవకలను పార్టీలతో నిమిత్తం లేకుండా సరి చేస్తే తప్ప, మునిసిపాలిటీలు బాగుపడవు. అందువల్ల వాటికి సరయిన సూచనలు ఇవ్వాలి. రోడ్ వేయాలంటే తారు ఎక్కడ నుండి తెస్తారు? ఆర్ అండ్ బి దగ్గర దొంగ తనంగా మిగిలిపోయిన తారు తీసుకుని వేయడం సాధ్యమా? అవకతవకలు జరిగే మాట వాస్తవం కాదా? మొత్తం మునిసిపాలిటీలలో టెండర్ల లోపం వుంది. కార్యక్రమాల్లో ఇంజనీర్ల అండతో కంట్రాక్టర్లు పని చేస్తూ వున్నారు. దానిని సరి చేయవలసిన అవసరం వుంది.

ఈ నాడు జరుగుతున్న కార్యక్రమాల్లో నీటి ఎద్దడి ప్రధాన సమస్యగా ఉంది. కాబట్టి

అనేక పర్యాయాలు ఈ సభలోనే చర్చించాము. మునిసిపల్ కార్పొరేషన్ హైదరాబాదు నుంచీ రాయలసీమ ప్రాంతం వరకూ అనేక మునిసిపాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదు. ముఖ్యంగా నీటి వసతికి సంబంధించిన ప్రాజెక్టు నిర్ణయాలు జరగకుండా నిలిచిపోయి ఉన్నాయి. ఈ రోజు తాత్కాలిక మెజర్స్ వచ్చే వేసవికి పూర్తి కావస్తు న్నవి. ప్రతి వేసవిలో మాట ఇస్తున్నారు. అందుచేత తిరిగి ఇంచుమించు అన్ని సంవత్సరాల కన్నా రానున్న 10 సంవత్సరాలలో చాలా కటకట ఏర్పడి ఇబ్బందులు ఉండే పరిస్థితులు ఉన్నాయి. తాత్కాలిక మెజర్స్ మీద తీసుకోండి. ప్రతి జిల్లాలో, ప్రతి మునిసిపాలటీలో తాత్కాలిక మెజర్సు వేస్తూ అవులు చేసారు. శాశ్వత ప్రాతిపదిక మీద నిర్మాణం చేసి ఒక వాటర్‌బోర్డు మునిసిపాలటిలో చేసి, ఏ ఏ మునిసిపాలటీలలో ఏ ఏ శాశ్వత పథకాలు నిలిచి ఉన్నాయో వాటిని చేపట్టకుండా ఉంటే తీవ్రమయిన నీటి ఎద్దడి ఎదుర్కొంటే పరిస్థితి మీకు వస్తుంది. ముఖ్యంగా ఈరోజు జరుగుతున్న అంతకంటే రెండవ అంశం రెవిన్యూ. ఒక్క ఆస్తిపన్ను విషయంలో మాత్రం ఒక్కటే గణనీయ మయిన పరిస్థితి ఉంది. దానిలో ఈరోజు రెంటల్ విలువతోటి అనేక సమస్యలతోటి ఉన్నాయి. రెవిఓన్ టాక్స్ వస్తున్నదీ అంటే ప్రజలలో భయం విలయ తాండవం చేస్తు న్నది. రెవిజన్ ప్రతి అయిదు సంవత్సరములకు జరగాలి. అది కూడా జరగడంలేదు ఇప్పుడు రివిజన్ జరుగుతున్న సమయంలో దానిని ఒక సైంటిఫిక్ మెథడ్ తీసుకుని చేయాలి. విస్తారమయిన అధికారాలు ఆఫీసర్లకు ఇచ్చారు. ప్రజలు భయపడుతున్నారు ప్రతి చోట లంచాలతో చేస్తూ తారతమ్యాలు వాటిస్తున్నారు. వాటి మీద తీవ్రమయిన ఆరోపణలు మంత్రిగారికి అందాయి. ఒక సైంటిఫిక్ పద్ధతులు అవలంభిస్తేతప్ప శాశ్వత పరిష్కారంకాదు ఎన్నో కమిటీలు వేసారు. వీటిని సీరియస్‌గా తీసుకుని అర్బన్ రలు గ్రామాల్లో ప్రొవిన్షియలైజ్ చేయడం, తదుపరి రెవిన్యూవచ్చే విధానాన్ని పెంచి రెంటల్ విషయంలో సైంటిఫిక్ మెథడ్ చేయాలి. రెంటల్ వాల్యూలో అనేక అవకతవక లున్నాయి దీనిపై సుప్రీంకోర్టు 1983లో తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం 1978 సంవత్సరంలో కట్టిన బిల్డింగులకు ఎలాంటి పన్ను విధించరు. రెంటల్ వాల్యూ పెరి గింది. అందువల్ల డబ్బు కోల్పోయే ప్రమాదం ఉంది కనుక దీనిని క్షుణ్ణంగా పరిశీలించ వలసిన అవసరం ఉంది.

టౌన్‌ప్లానింగ్‌లో రూల్స్ అన్నీ కూడా కేవలం పేపర్స్ కే పరిమితమై ప్రజ లను చాలా ఇబ్బందులు పెడుతున్నాయి. దానిలోఅవినీతికి అంతంలేదు. అవినీతితారా స్థాయినందుకుని ఈ పరిస్థితిలో వున్నది. అందు కొరకు ఈ రోజు ఎవరుకూడా కేవలం ప్లానుపెట్టి ఇండ్లు కట్టుకొనే పరిస్థితిలో లేరు. మంత్రిగారి దృష్టికి కూడా వచ్చిఉంటాయి

ఏ సిటీలో కూడా ప్లాన్ సాంక్షన్ కొరకు పెడితే వాటికి ఎన్ని ఇబ్బందులు కలుగజేయాలో అన్ని అడ్డంపులు పెట్టి సకాలంలో ప్లాన్ ఇవ్వకుండా ఏవో చిన్న చిన్న కారణాలచేత దానిని వెనక్కు పంపుతారు. అదే ప్లాన్ లేకుండా కనీసం 5 అడుగులు కాదు, 2 అడుగులుకూడా వదలకుండా నాలుగు అంతస్థుల భవనాలు కట్టినా అడిగే దిక్కులేదు. నెల్లూరు మునిసిపాలిటీలోనే కాదు, ఎక్కడ చూసినా కో కొల్లలుగా సట్ట సకి వీధిలో, నేషనల్ హైవేలో నాలుగు అంతస్థుల భవనాలు కట్టడం జరిగింది. కావాలంటే పెద్ద లిస్టుమా దగ్గర వున్నది ఇస్తాను. దానిని సరిచేయకుండా - ఎవరయితే చట్టప్రకారం బిల్డింగ్ రూల్స్‌ప్రకారం, గొప్పో వ్యతిరేకంగా వున్నా కూడా వదలవద్దు ఎవరయితే ఇంటి ప్లాన్ గురించి అప్లికేషన్ పెడతారో దానిమీద పన్నురాదు. అందువలన తదుపరి ఎప్పుడయితేబిల్డింగ్‌లు కడతారో తరువాత ఇల్లీగల్‌గా కట్టినప్పుడు పన్ను అయితే వేసాము. తదుపరి రెవిన్యూ దానిపైన చేసే దానికి కూడా లంచాలు పుచ్చుకొని దానిని చేయడం జరుగుతుంది. అందువలన రాబడి తగ్గిపోతున్నది. అందువన మాష్టర్ ప్లాన్ ఇవన్నీ కూడా ఈ రెండు పద్దులకు అవినాభావ సంబంధం వున్నది. పంచాయతీ రాజ్‌ను గ్రామ వ్యవస్థకు సంబంధించినది. అర్బన్‌ఏరియాకు సంబంధించినది.

గ్రామాలలో సరైన సదుపాయాలు లేకుండా, గ్రామాలు అభివృద్ధి చెందకుండా లోటుపాట్లతో ఈ రోజు పని, పాట లేకుండా ఇతర కార్యక్రమాలకై ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారు. అలా వలస పోవడం వలన పట్టణాలు విపరీతమైన జనాభాతో అనేక సమస్యలు సృష్టించిన విషయం మీకందరికి తెలుసు. అందువలన ఈ రెండిటికి అవినాభావ సంబంధం వున్నది. ఎప్పుడయితే గ్రామాలు సెల్ఫ్ సఫిషియెంట్‌గా లేక ఈ పంచాయతీ రాజ్‌లో లేనంత కాలం టౌన్‌పైన విపరీతమైన భారం పెరుగుతుంది. అందువలన ఈ రోజు మంచినీటికి కానీ, ఇతర సౌకర్యాలకు కానీ రూల్స్ ప్రకారం మనం ఏమీ చేయలేని పరిస్థితిలో వున్నాము. అందుకని మాష్టర్‌ప్లాన్ మనకు ఒకటి వున్నది. దానిని ఒక సమగ్రమైన రీతిలో అభివృద్ధి చేయాలంటే ఈ ప్లాన్ అమలు జరపాలి. కేంద్రం అది కాగితాలలోనే చూచుకుని, యాక్ట్‌లో చూచుకున్న మాత్రంచేత ప్రజలకు లాభంలేదు. మీరు నిర్దిష్టంగా ఈనాడు చేంజ్ ఆఫ్ ల్యాండ్ కావాలన్నా అన్నీకూడా మన ప్రభుత్వం దగ్గర కాలయాపన అవుతున్నది. ఇవన్నీకూడా చైర్మన్‌కు అధికారాలు యివ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రాంతీయ విషయంలో మునిసిపాలటీలు ఘోరంగా ఫెయిల్ అయినాయి అన్నది వాస్తవం. మెయిన్ రోడ్లు వేసినంత మాత్రంచేతనే పూర్తి కాదు. సందులు, గొందులు చూడాలి. పేద ప్రజలు ఎక్కడ వున్నారో అక్కడ చూడండి: పేద ప్రజలు నివసించేచోట కాలువల నిర్మాణంకానీ, ప్రాంతీయ విషయంలోకానీ, మంచినీటి విషయంలో కానీ చాలా వెనుకబడ్డ ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనయి వున్నారు. ప్రభు

Demands For Grants
Community Development Housing
Urban Development

త్వం వారు నేషలం మెయిన్ రోడ్లు అన్నిదాగానే వున్నాయని ఆలోచిస్తే చాలా ప్రమాదకరం. పేద ప్రజలు నివసించే సందుల్లో, గొందుల్లో కనీసం ఒక డస్ట్‌బిన్ కూడా లేని పరిస్థితి వారికి ఉన్నది. దానికి కారణాలు అనేకం వున్నాయి. గత 10 సంవత్సరాల క్రిందట వచ్చిన ప్రాంతీయ పని వారిని ఎప్పుడోనియమిస్తే, ఈనాటికి పెరిగిన జనాభాతో సతమతమవుతూ వుండే ఆ పనివారిని ఎక్కువ చేసే విషయం గురించి కూడా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ రోజు డ్రైనేజీ ఎంతో అసాధారణ పరిస్థితిలో వున్నది. ఎప్పుడో 10 సంవత్సరాలనాడు డ్రైనేజీ బేస్‌లో మొదలు పెట్టారు. దానికి కబ్బు సరిగా లేదుఅని చెబుతున్నారు. మరి ఇప్పుడు ప్రాంతీయ విషయంలో విముక్తి కార్యక్రమాన్ని విముక్తి చేతలు కలిగిస్తారు.

ఇప్పుడు వున్న సిటీలో డ్రైనేజీని అసలు వస్తారా అన్నది ఒకసారి ఆలోచిస్తే మంచిది. దీనికి ఒక శాశ్వతపరిష్కారం తీసుకొని చేయాలి. మీరు చేస్తున్నారు. దోమల బెడదచూస్తే మునిసిపాలిటీలు దోమలు పెంచే కేంద్రాలుగా తయారయినాయి. ఎక్కడ చూచినా చెత్త కేదారం అనేకం వున్న పరిస్థితిలో వున్నది. పని వారిని అసలు లెక్కలోకి తీసుకోవడం లేదు. వారు ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతూ వుంటే వారు ఎన్నో కోరికలు కోరుతూ వున్నా కూడా కనీసం వారికి క్వార్టర్స్ లేని పరిస్థితి వున్నది. క్వార్టర్స్ లేని పరిస్థితి వున్నది. క్వార్టర్స్ వున్న వారికి విద్యుత్ లేని పరిస్థితి వున్నది. వారికి ఇండ్లు కల్పించే పరిస్థితి ప్రభుత్వం కలుగజేయాలి. ఈ రోజు మునిసిపాలిటీలు ఘోరంగా ఫేల్ అయినాయి. ప్రభుత్వం కేవలం పక్షపాత ధోరణితో, అధికార దాంపతో సాగుస్తూన్నారు తప్ప వేరు కాదు; ఇవి కూడ ప్రజల చేత ఎన్నుకోబడిన సంస్థలు. స్థానిక సంస్థలకు ఈ రోజు మీరు కేంద్రాన్ని అడుగుతున్నారు. అదే విధంగా స్థానిక సంస్థలు మ్ములను అడిగే తరుణం ఆసన్నమయింది. వారికి కూడ హక్కు వున్నది. వారు కూడ ప్రజా ప్రతినిధులే, ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడిన సహృదయులే. వారికి తగసమాధానం చెప్పవలసిన అవసరమున్నది. పంచాయతీరాజ్ విషయం ఒకసారి పరిశీలించినట్లయితే గ్రామాలలో ఈ నాటికి మంచి నీటికి కరువుగానే వున్నది. టోన్‌లో ఇంక త్రాగే నీటి పరిస్థితి చెప్పనే లేము. పేదలకు బావులు త్రవ్విస్తామని చెబుతున్నారు. ఎన్నో కిలో మీటర్లు పోయి మంచినీరు తెచ్చుకునే పరిస్థితి వున్నది. అనాడు పదవీయులైన ముఖ్యమంత్రిగారు ఎన్నో వాగ్దానాలు చేసారు. వాగ్దానాలతో సరిగాదు. క సమస్యలతో ఈ రోజు రక్షిత త్రాగు నీటి పథకాలు ఏ విధంగా ఘోరంగా ఫేల్ యినాయో ఒకసారి చూడవలసిన అవసరమున్నది. అందుకని స్పెషల్‌గా పథకాలు ఎక్కడయితే ఈ గ్రామాలకు మంచి నీరు అందించాలో అక్కడ శాశ్వత ప్రాతి

పదికపైన వేయకుండా వేరే పద్ధతి చూడాలి. ఈ రోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎన్నో స్కీములు ఇస్తారు. కేవలం 4, 5 లక్షల రూపాయలు విలువచేసే స్కీములను నెల్లూరు వరకు అప్పుడప్పుడు సంబంధించి ఇస్తాము అంటారు. కానీ, ఈ రోజు 4, 5 స్కీములను కూడా చేపట్టే స్థితిలో లేరు. కేవలం లోన్ ఇవ్వని కారణంగా ప్రభుత్వ డబ్బు ఎక్కువ పోవడం పదం లేదు. మీ వైఫల్యం వలన ఆ కార్యక్రమాలు జరగడం లేదు. గ్రామాలకు ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఒక అపురూపమైన పథకాలు ఎన్. ఆర్. ఇ. పి. కానివ్వండి, ఆర్. ఎల్. ఇ. జి. పి. కానీ ఇలా అనేక పథకాలు 50, 60 కోట్లు ఎన్. ఆర్. ఇ. పి. క్రింద ఎన్నో కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది. కేవలం మీరేదో గ్రామీణ క్రాంతి పథం ఇంకా ఏదేదో పేరుతో కేవలం 50 శాతం ప్రభుత్వం దగ్గర డబ్బు తీసుకొని 50 శాతం మీరు ఇస్తున్నామని అంటున్నారు. అది అంతా సాధ్యం కాదు. గతంలో ఈ స్కీములు ఫెయిల్ అయినాయి. ఈ రోజు ఎన్. ఆర్. ఇ. పి. క్రింద 50 శాతం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, 50 శాతం పెడితే ఆ కార్యక్రమాలు తుణ్ణంగా అమలుచేసే అవసరమున్నది. వంద శాతం గ్రాంటు ఇచ్చే అనేక స్కీములున్నాయి. ఈ రోజు దానిని విచక్షణతో చూడకుండా మీరు మాటలతోటి, పబ్లిసిటీ యాక్షన్లతోటి మాటి గ్రామాలలో కనీస వస్తువులు లేకుండా చేసి ప్రజలు నష్టాలకు వలస పోతున్న పరిస్థితి కల్పిస్తున్నారు. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని తుణ్ణంగా ఆలోచించాలి. పురపాలక సంఘాలకు ఏ విధంగా ఆర్థిక వసరులు సమకూర్చాలో గతంలో అనేక కమిటీలు వేశారు. శ్రీ పి. వి. హనుమంతరావుగారి కమిటీ అని ఇలా అనేక కమిటీలు వేశారు. ఆ కమిటీలు కేవలం ఆస్తిపన్ను విషయంలో సైంటిఫిక్‌గా చూడాలనేది ప్రధాన అంశము. మునిసిపాలిటీల పరిధిలో, కార్పొరేషన్ పరిధికి వస్తే అనేక మోటారు వాహనాలు వాటి పన్ను కడుతున్నారు. ఆ దుకాణాల వాహనాలకు వేస్తున్న పన్నులనుంచి అధిక భాగం మునిసిపాలిటీలకు ఇచ్చేలాగ చట్టాన్ని సవరించాలి. అదే విధంగా విద్యుత్ వున్నది. విద్యుత్‌తో కూడ కొంత శాతం మునిసిపాలిటీలకు వాటా కోరవలసిన అవసరమున్నది. అదే విధంగా అబ్కారీ శాఖ వున్నది. ఎక్కడ చూసినా అక్కడ బారెన్‌లు పెట్టి అనేక లక్షలు సంపాదించు కుంటున్నారు దాని నుంచి కూడ అమ్మకం పన్ను తీసుకోవాలి. ఇకపోతే పర్‌కాపిటా విషయంలో కేవలం ఒక రూపాయి మాత్రమే ఇస్తున్నారు. మంచి అవకాశాలు కల్పిస్తే, ఇంకా ఎక్కువ నిధులు సమకూర్చుకోగలిగితే చక్కగా మంచి స్థితికి తీసుకుని రావలసిన అవసరమున్నది. కార్పొరేషన్ అర్బన్ డెవలప్‌మెంటు అని ఒకటో రెండో నడుస్తున్నాయి. కార్పొరేషన్ పరిధిలో 10వేల రూపాయలకు ఎస్టిమేట్ పంపిస్తే మన అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులు దానిని సాంక్షన్ చేయాలి. అమోదించాలని చెప్పడం అసమంజసం అందుకని కార్పొరేషన్‌లో వున్న మేయర్లు కానీ, ఛైర్మన్‌లు కానీ మీ దృష్టికి తీసుకు

రాయడం జరిగింది. దీనిని మీరు సమన్వయ పరిచి సంస్థలు సక్రమంగా పనిచేసేటట్లు చూడాలి. ఇంజనీరింగ్ సెక్షన్ ఒకటి వుంది. దానిలో మరి పని చేయడానికి ఇతర డిపార్ట్‌మెంట్స్ వున్నాయి. పి. డబ్ల్యు. డి. నుంచి ఆర్ అండ్ బి. నుంచి డెప్యుటేషన్ తెస్తున్నారు. దానిలో డిపార్ట్‌మెంట్‌లో బాగా పని చేస్తున్న అనేక మంది ఇంజనీర్లు ప్రమోషన్ లేక గత 10 సంవత్సరాలు, 15 సంవత్సరాల నుంచి బాధపడుతున్నారు. అదే విధంగా హైకోర్టును కూడా లెక్క చేయకుండా హైద్రాబాద్‌లో ఈ రోజు గన్ ఫౌండ్రీ దగ్గర వున్న ఈ రాణీ హోటల్‌ను కూలగొట్టిన విషయం మంత్రిగారికి తెలుసు. అది ఈ రోజుది కాదు. ఈ కిరాసీన్ గత 30 సంవత్సరాలుగా పర్మనెంట్‌గా అక్కడ వున్నారు. కేవలం వారిని లేపగొట్టడానికి ఈ రోజు రోడ్లు వెడల్పు చేయడానికి కోర్టు స్టే ఆర్డరును కూడా ధిక్కరించి అక్కడ వున్న ఓనర్స్‌తో మిలాకత్ అయి ప్రభుత్వం ఆ కిరాసీన్‌ను ఈ రోజు వీధిలో పడవేసింది. దాని మీద కోర్టు ఆర్డరును మన్నించి మరల వాడు అక్కడ వుండేదానికి ఏర్పాటు చేయాలి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని వాడు వుండడానికి ప్రయత్నం చేయాలి.

2-00 p.m. ఈ అస్తవ్యస్తతను ప్రభుత్వ విధానాలే కొంతవరకు కారణమని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, యీనాడు మునిసిపాలిటీస్‌లో పనిచేస్తున్న బిల్లు కలెక్టర్స్‌ను మూకుమ్మడిగా ట్రాన్స్‌ఫర్ చెయ్యవలసిన అవసరం ఏమొచ్చింది? దీనివలన కార్యక్రమాలు నిలిచిపోయాయి; డబ్బు వసూలు చేసే కార్యక్రమం అస్తవ్యస్తమై రావడి తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. వీరిని మార్చినంతమాత్రంచేత అవినీతి తగ్గిపోదు, స్థానికులను అక్కడే వుంచితే కొన్ని సౌకర్యాలు కలుగుతాయి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను.

ఇంక, చివరిగా, గృహవసతి గురించి ఒక విషయం చెప్పాలి. ఈనాడు యి స్కీమ్స్ చాలా అవసరం. పర్మనెంట్ హౌసింగ్‌స్కీమ్స్ వీకర్‌సెక్షన్స్‌కు చాలాఅవసరం. దీనికి మీరు చాలా ఎక్కువగానే కేటాయించారు. అందుకు నేను ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ ఒక మాట చెప్పవలసివుంది, ఇప్పుడు హడ్కో-హౌసింగ్ బోర్డు-మొన్న కూడా అసెంబ్లీలో చెప్పడం జరిగింది - పట్టణాలలో, సీడ్‌బేస్డ్‌గా అప్లికేషన్స్ తీసి గృహవసతి కల్పించవలసి వుంది. లేకపోతే చాలా యిబ్బంది పడడం జరుగుతుంది. ఇంక, మేము ఎం.ఎల్.ఏస్ - హుడాలో - మెంబర్స్‌గా చేసి, కో ఆపరేటివ్ సొసైటీ పెట్టి హుడా అప్పగిస్తే, యీనాటికి దాదాపు పది పన్నెండు లక్షల రు. లు తిరిగి రావలసి వుంది. నాలుగు సంవత్సరాల నుంచి అడిగినా చెప్పే దిక్కు లేదు. ఈ వెంకటేశ్వరా కోఆపరేటివ్ సొసైటీకి తిరిగి హుడా నుంచి ఇప్పించి సభ్యులను ఆదుకోవాలని కోరుతున్నాను.

కూడా అంచులో వున్నాను. ఈ రోజు యీ మూడు డిమాండ్లు, బడ్జెట్లో ఆంధ్రప్రదేశ సంబంధించిన డిమాండ్లు, చాలా తక్కువ మొత్తాలు కేటాయించారు. మంత్రిగారు ప్రతి మునిసిపాలిటీ పర్యటించి పరిస్థితులు తెలుసుకోవాలి. వారు వారి నియోజకవర్గానికి పరిమితమవుతున్నారు. రామారావుగారు వారికి అట్లా చెప్పలేదు. వారు యువకులు, తిరిగి. క్షుణ్ణంగా విషయాలు తెలుసుకుని, ప్రజలకు చక్కగా సేవ చేస్తే బాగుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :- తిరిగి రేపు ఉదయం 8-30 గం. లకు సమావేశ మవుతాము.

( The House then .adjusted at 2-01 P.M. to meet again at 8-30 a.m on Thursday 13th March, 1986. )